శ్రీకాకుళ మండలం రామాయణ జానపద గేయ సమాలోచనం

(M. Phil. సిద్ధాంత గ్రంథం)



గుత్తి నరసింహులు

శ్రీకాకుళ మండలం రామాయణ జానపద గేయ సమాలోచనం



గుత్తి నరసింహులు

తెలుగు పండితులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అంజాప వెంకటాపురం.




1994

శ్రీకాకుళ మండలం (జిల్లా) రామాయణ జానపద గేయ సమాలోచనం

ప్రథమ ముద్రణ : ఆగష్టు, 1994

ప్రతులు : 1000

మూల్యం : రూ. 15-00



తిరుమల తిరుపతి దేవస్థానం వారి
ఆర్థిక సహాయముతో ఈ గ్రంథం ముద్రింపబడినది

ప్రతులకు :

సాయి - చిన్ని
C/o గుత్తి నరసింహులు
కొండవీధి
రాజాం-532 127

ముద్రణ : వేగుచుక్క పవర్ ప్రింటింగు వర్క్సు, రాజాం.

అంకితం



గుత్తి అంకయ్య

నిర్మల హృదయంబు తోడ నిర్మల
భావంబు నొసగి, బంగరు
మమతలు పొంగించిన పాలవెల్లి
కన్నతల్లి గుత్తి చిన్నమ్మకు

తన కాయము ధనప్రాయము
నా కోసము వెచ్చించి
నాకీ లోకము నాకము చేసిన
కన్నతండ్రి గుత్తి అంకయ్యకు

కన్న-బిడ్డల కన్న
మిన్నగ నన్ను జూచి
భేద బుద్ధి లేక పెంచిన
పెదతల్లి గుత్తి అమ్మన్నకు

జానపద గేయ సాహిత్యము
మహాంధ్ర రాశిని శోధించి
సాధించిన సాఫల్యం
అంకితమిది ధన్యుడనయ్యెద.

ఆచార్య తూమాటి దొణప్ప

M. A., Ph. D.

తెలుగు విశ్వ విద్యాలయ (మాజీ) ఉపాధ్యక్షులు

పరిశోధనాంశం, మూల సామగ్రి సంకలనం,
సామగ్రి విశ్లేషణం, వివిధాంశాల
సమన్వయం, అధ్యాయ విభజనం, శాస్త్రీయ
ప్రదర్శనం - సమస్తమూ ఉదాత్త పద్ధతిలో
రూపొంది పెంపొందిన ఈ పరిశోధన
వ్యాసం అటు పండితులనూ, ఇటు
పాఠకులనూ అలరించగలదని
ఆశిస్తున్నాను; ఆశీర్వదిస్తున్నాను.

"గురు శుశ్రూషయా విద్యా"

అభినందనలతో
మీ మాష్టారు
తూమాటి దొణప్ప

హైదరాబాద్,
తే 2.9-94 ది

కృతజ్ఞతా నివేదనం

ఈ పరిశోధనకు అవకాశం కల్పించిన నాగార్జున విశ్వవిద్యాలయాధికారులు—

పరిశోధన విషయాన్ని సూచించి, పరిశీలనా రీతులను బోధించి, ఈ వ్యాసం ప్రత్యక్షరం పరీక్షించి, తగిన సూచనలిచ్చి తోడ్పడ్డ పర్యవేక్షకులు, శిష్యవత్సలులు, మా పరమగురువులు ఆచార్య తూమాటి దొణప్పగారు—

ఎన్నో సలహాలను, పుస్తకాలను ఇచ్చి నా ఈ కృషికి ప్రోత్సాహాన్నిచ్చిన గురుతుల్యులు డా॥ ఎస్. గంగప్పగారు, డా॥ ఎ. పున్నారావుగారు—

విషయ సంగ్రహణ సమయాలలో అనేక అకర గ్రంథాలను వెదికించి ఇప్పించిన నాగార్జున విశ్వవిద్యాలయ గ్రంథాలయ పాలకులు శ్రీ సుంకర కోటేశ్వరరావుగారు.

అడుగడుగునా నాకు అండగా నిలిచి ఆదుకున్న సతీర్థ్యులు, సహ పరిశోధకులు సర్వశ్రీ షేక్ మస్తాన్, వల్లా సుబ్రహ్మణ్యం, మైనేని శేషగిరిరావుగారు.

సామగ్రి సంకలన కాలంలో ఆయా గేయాలను పాడిన గాయనులు, ఆయా ప్రాంతాలలో ఆతిథ్యమిచ్చి, గేయ సంకలనంలో సహకరించిన సహృదయులు,సుహృదయులు ఎందరో మహానుభావులు-

సర్వశ్రీ

గార అప్పారావు, కొట్టక్కి, పాలూరు తాలూకా

రెడ్డి కన్నారావు, బొనమాలి, బరంత్రి పోస్టు, సోంపేట తాలూకా

దోర చినబాబు, సీది, కొర్నకాడ (వయా) పాతపట్నం తాలూకా

సదాశివుని జోగారావు, రత్తకన్న, ఇచ్ఛాపురం తాలూకా

రొబ్బి పారమ్మ, విక్రమపురం, ఇచ్ఛాపురం తాలూకా

సర్వశ్రీ

కొల్లూరు బంగారాజు, బి. యస్‌సి.,బి.యిడి. దండుగోపాలపురం,
టెక్కలి తాలూకా

అవెం రామలింగస్వామి, దానన్నపేట, ఇచ్ఛాపురం

అధికారి రామారావు, బి.ఎ బిటివాడ, పాలకొండ తాలూకా

బి. వెంకటదొర, భీమవరం, చీపురుపల్లి తాలూకా

శివ్వాల శ్రీరాములునాయుడు, జోగులదుమ్మ, చినమేరంగి (వయా)
కురుపాం తాలూకా

బవిశెట్టి సూర్యనారాయణ, కుమ్మరిగుంట, పాలకొండ తాలూకా

సింగవరపల్లి సూర్యనారాయణ, గున్నతోటవలస, బొబ్బిలి తాలూకా

సూరెల హరనాథరావు, కాపు వీధి, మందస

ఈ గ్రంథ ముద్రణకు సహకరించిన T.T.D. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. వి. యస్. ప్రసాద్, I.A.S. గారికి, సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు, M.A. గారికి, ఇన్-ఛార్జి సంపాదకులు శ్రీ యస్. యస్. రామమూర్తి, M.A గారికి, లిఖిత ప్రతులను సిద్ధపరచడంలో చేదోడుగా వుండిన ఆప్తులు శ్రీ టంకాల అప్పలనాయుడు, శ్రీ అకుల సాంబశివరావు, నా శ్రీమతి గుత్తి జయలక్ష్మి గార్లకు, బ్లాకులను సమకూర్చిన కుమారుడు చి॥ గుత్తి వెంకట మల్లికాబుకు, ముద్రణలో ప్రత్యేకత కలిగిన 'వేగుచుక్క పవర్ ప్రింటింగు వర్క్సు' అధినేతలు శ్రీ గంధవరపు వెంకటరావుగారికి, వారి కుమారులకు, ఈ గ్రంథమును సర్వాంగ సుందరముగా తీర్చి దిద్దిన ప్రెస్ బృందమునకు నా కృతజ్ఞతాభివందనాలు.

విధేయుడు

గుత్తి నరసింహులు



ముందుమాట

'రాజునిచూసిన కళ్ళతో మొగుణ్ణిచూస్తే మొట్టాలనిపిస్తుందన్నట్టు' ప్రౌఢ సాహితీ కన్యామణితో కాలక్షేపం సాగిస్తున్న మన పెద్దలు చాల మందికి జానపద గేయ సాహిత్యమంటే హేళనా, యేవగింపూ ఉన్నట్లు తెలుస్తుంది. పదకవితలపై కొందరు విసిరిన విసుర్లు చూస్తే తెలుస్తుంది వారి ఉపేక్షా బుద్ధీ, నిరసన భావమూ.


సముద్రపు జలాలు సూర్యరశ్మిచే ఆవిరై, మేఘాకారాన్ని పొంది వర్షించి, చిన్న చిన్న వంకలుగా, వాగులుగా, నదులుగా మారి చివరికి చేరేది సముద్రాన్నే. అలాగే అనాగరిక మానవునిలో ఉద్భవించిన జానపద గేయ సాహిత్యం కొన్నాళ్ళకు వ్యాకరణాదులచే సంస్కరించబడి, చక్కని, చిక్కని కావ్యరూపాలను ధరించి, రానురాను ప్రజల అభిరుచులను బట్టి వివిధ ప్రక్రియా భేదాలుగా విశ్లేషణ పొంది, చివరికి మొట్ట మొదటి స్థితినే పొందుతుంది. ఇది సత్యం. అనగా ఏది ఎక్కడనుండి వస్తుందో అది అక్కడకే చేరుకోవడమనేది ప్రకృతిరహస్యం; దాని నైజం. సాహితీలోకంలో "సుందర నవనందనావళుల"ను నిర్మించుకున్న పెద్దలలో కొందరు జానపద సాహిత్యోద్ధరణకు కంకణం కట్టుకొన్నారంటే మన తాతముత్తాతలనాటి సంస్కృతీ సాంప్రదాయాలకూ, ఆచార వ్యవహారాలకూ రూపకల్పన చేయడమే కాదు, వాటి పునరుద్ధరణకు జయపతాకను ఎత్తడమన్నమాట. సద్గురువులు ఆచార్య శ్రీ తూమాటి దొణప్పగారి ఆశీర్బలం వల్ల వారు చూపిన బాటలో పయనించి, శ్రీకాకుళ మండలం (జిల్లా) లోని అనేక రామాయణ గేయాలను సేకరించి, వ్యాకరించడం జరిగింది. గేయాలలో నిక్షిప్తమైన విశేష విషయాలను అంటే రామాయణ విశిష్టత, జానపద రామాయణ గేయాలలోని అవాల్మీక ఘట్టాలు, గేయాల విశిష్టత, భాషా విశేషాలుగా పరిష్కృత సమీక్షలో వివరించడం జరిగింది.

శ్రీకాకుళ మండలంలోని మారుమూల గ్రామంలో పరంపరాగతంగా, అముద్రితంగా జానపదుల నోట ఊటగా, సిరులమూటగా మిగిలి వున్న వెలలేని తులలేని మాణిక్యాలు ఈ రామాయణ గేయాలు. గేయ రామాయణ విశిష్టతను, వాటిలోని అవాల్మీకాలను ఏర్చి, పేర్చడం ప్రాకృత పరిశోధనా వ్యాసంలో ప్రధానాంశంగా ఎన్నిక చేయడం, వాటిమూలాలను లభించినంతమట్టుకు ప్రదర్శించడం జరిగింది గేయాల విశిష్టతను, భాషా విశేషాలను నేర్చిన భంగి విశ్లేషణ చేయడమయింది.

జనపదాలకు పోయి, జానపద గేయాలను పోగు చేయడమంటే గాలిని గంప కెత్తడంలాంటిది. ఇటువంటి పని ఏ ఒక్కరివల్ల సాధ్యపడేది కాదు. అందుకు అనేకులు ముందుకు వచ్చి నడుం బిగించవలసి వుంది. జానపద వాఙ్మయ సముద్ధరణం ద్వారా ప్రాచీనాంధ్ర సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోగలమని మనవి. పరవేష భాషాభిమానం మనలో ఎంత గాఢ ముద్రను వేసినా, దేశీయ వేష భాషాదులను గౌరవించడం మన విధి.

విధేయుడు,

గుత్తి నరసింహులు.



సంకేత పదాల వివరణ పట్టిక

అ . అ	అల్లుని అలుక	అప్ప	అప్పగింతలు
ఉ . పా	ఉంగరం పాట	ఊ . ని	ఊర్మిళాదేవి నిద్ర
కు . పు	కుశుని పుట్టుక	కే . వి	కేళీగృహ వినోదం
కొ	కొట్నాలు	కో . పా	కోయిల పాట
చా . చా	చాకలి చాటన	జో . పా	జోలపాట
పె . వ	పెండ్లి వర్ణన	మ . క	మండోదరి కల
రా . అ	రాముని అలుక	రా . వ	రావణ వధ
శో . పా	శోభనపు పాట	శ్రీ . జ	శ్రీరామ జననం
సీ.	సీతాన్వేషణ	సీ . అ	సీత అలుక
సీ అల	సీత అలంకారం	సీ . జ	సీత జననం
సీ . వి	సీతా విలాపం	సీ . స	సీత సమర్త
అ . ప్ర	అడవి ప్రయాణం		
ఆ . సీ	ఆంజనేయుని సీతాన్వేషణ		
క . మొ	కప్పకు మొక్కడం		
ప . భ	పట్టాభిషేక భంగం		
రా . స	రాముని సంతాపం		
ల . కు . అ	లవకుశుల అయోధ్య రాక		
ల . కు . వి	లవకుశుల విద్యాభ్యాసం		
ల . మూ	లక్ష్మణమూర్ఛ		
వా . సీ . ప్ర	వాల్మీకాశ్రమంలో సీత ప్రవేశించడం		
శా . రా . స	శాంతారాముల సంవాదము		
శూ . భ	శూర్పణఖ భంగపాటు		
శూ . భ రా	శూర్పణఖ తన భంగపాటును రావణునకు చెప్పడం		
సీ . అ . అ	సీతను అత్తరింటికి అంపడం		
సీ . అప	సీతాపహరణం		
సీ.రా.అప్ప	సీతను రామునకు అప్పగించడం		

విషయ సూచిక

1. ప్రవేశిక 1 - 15

2. జానపద రామాయణ కథా విశిష్టత 1 - 9

3. జానపద రామాయణ గాథలలోని అవాల్మీకాలు - వాటి మూలాలు 1 - 27

4. గేయాల విశిష్టత 1 - 10

5. భాషా విశేషాలు 1 - 18

6. ముగింపు 1 - 3

అనుబంధం

రామాయణ జానపద గేయ సంకలనం 1 - 55

ఆధార గ్రంథ సూచి 1 - 4

ప్రవేశిక

శ్రీకాకుళ మండలం నైసర్గిక స్వరూపం. ప్రాచీన చరిత్ర, జనజీవన విధానం, సంస్కృతి సంకలనంలోని గేయాలకు పాదికఖారి నేపథ్యం మున్నగు వాటిని పరామర్శించడం ఈ ప్రవేశికోద్దేశం. ముందు ముందుగా నైసర్గిక స్వరూపం స్థూల రేఖలు పరికిద్దాం.

<u>శ్రీకాకుళ మండలం-నైసర్గిక స్వరూపం</u>: ప్రస్తుత గ్రంథంలో మండలం అనగా జిల్లా అని గ్రహించవలయును. శ్రీకాకుళ మండల భూభాగం ఆంధ్రదేశంలో ఈశాన్యంగా తూర్పు సముద్రతీరాన ఉన్నట్టి ఒకానొక పరిపాలనా విభాగం. ఉత్తర అక్షాంశం 18° - 20' నుంచి 19° - 10' వరకూ, తూర్పు రేఖాంశం 83° - 6' నుంచి 84° - 50' వరకూ విస్తరించి ఉంది మండలం ప్రాంతం. ఉత్తర దిక్కునా పడమటి వైపునా ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్ జిల్లాలు, దక్షిణాన విశాఖ జిల్లా, తూర్పున బంగాళాఖాతం ఈ మండలానికి ఎల్లలు.

1971 జనాభా లెక్కల ప్రకారం శ్రీకాకుళ మండల విస్తీర్ణం 9743 చ॥కి॥మీ॥ ఇందు పట్టణ ప్రాంతం 182.2 చ॥కి॥మీ॥ గ్రామీణ ప్రాంతం 9560.8 చ॥కి॥మీ॥[1] శ్రీకాకుళ మండలాన్ని మైదానం, మన్యం, తీరప్రాంతాలని మూడుగా విభాగించవచ్చును. సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, హిరమండలం, పాతపట్నం తాలూకాలు, సోంపేటలో కొంతభాగం మన్య ప్రాంతంగానూ, ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి, శ్రీకాకుళం, చీపురుపల్లి తాలూకాలను తీర ప్రాంతంగానూ, రాజాం, బొబ్బిలి, పొందూరు, నరసన్నపేట, పలాస తాలూకాలు మైదానపు ప్రాంతంగానూ చెప్పవచ్చు. తీర ప్రాంతాలలో కూడ కొంత మైదానం లేకపోలేదు. ఈ మన్యం, మైదానం, తీరపు భూభాగాలను ఎర్ర నేల, నల్ల నేల, మిశ్రపు నేలలుగా వర్గీకరించవచ్చును. పాతపట్నం, హిరమండలం, పాలకొండ, కురుపాం, పార్వతీపురం తాలూకాలలో తూర్పు కనుమలు వ్యాపించి ఉన్నందున ఆయా ప్రాంతాలలో వర్షపాతం అధికం. తీరేతర భూభాగాలలో పడిన వర్షం గెడ్డలుగా, చిన్న చిన్న వాగులుగా, చివరికి నదులుగా సాగి సాగి

---

1. ఆంధ్రప్రదేశ్ దర్శిని. పు. 1003

సాగర సంగమం చేస్తున్నాయి.

శ్రీకాకుళ మండలంలో వంశధార, నాగావళి, మహేంద్రతనయ బాహుద, సువర్ణముఖి, గోముఖి, ఝంఝావతి, వేగవతి, చంపావతి మొదలైన అనేక నదులు ప్రవహిస్తున్నాయి.

వంశధార : ఒరిస్సాలో తూర్పు కనుమలలో పుట్టి, శ్రీకాకుళ మండలంలో పాతపట్నం తాలూకాలో అడుగుపెట్టి నరసన్నపేట, శ్రీకాకుళ తాలూకాలను తరింపచేస్తూ, కళింగపట్నంవద్ద కడలిలో కలుస్తుంది.

నాగావళి : తూర్పు కనుమలలో పుట్టి, పార్వతీపురం తాలూకాలో ప్రవేశించి పాలకొండ, రాజాం తాలూకాలకు, శ్రీకాకుళం, చీపురుపల్లి తాలూకాలకు సరిహద్దులుగా సహకరించి, కళ్ళేపల్లి వద్ద బంగాళాఖాతములో లీనమవుతుంది. దీని చివరి భాగానికి "లాంగుల్యా నది" అని అంటారు.

సువర్ణముఖి : తూర్పు కనుమలలో పుట్టింది. సాలూరు తాలూకాలో ప్రవేశించి, బొబ్బిలి తాలూకాలో ప్రవహించి, పాలకొండ, రాజాం భూభాగాలను వేరు చేస్తూ సంగాం వద్ద వేగవతిని తనలో కలుపుకొని నాగావళికి ఉపనదిగా మిగిలింది.

వేగవతి : ఇది సాలూరు తాలూకాలో పాచిపెంటకొండలలో ఉదయించి సాలూరు, బొబ్బిలి తాలూకాలలో ప్రవహించి బొబ్బిలి తాలూకాలో గల పటువర్ధనం గ్రామంవద్ద సువర్ణముఖితో కలుస్తుంది.

గోముఖి : సాలూరు కొండలలో జనించి, వేగవతికి ఉపనదై సిర్లాం గ్రామం వద్ద సువర్ణముఖితో చేతులు కలిపింది.

చంపావతి : సాలూరు కొండలలో పుట్టి విశాఖ జిల్లాలో గల గజపతి నగరం తాలూకాలో ప్రవేశించింది.

బాహుద : తూర్పు కనుమలలో పుట్టి ఇచ్ఛాపురం తాలూకాలో ప్రవేశించి ఈదుపురం సమీపంలో సాగర సంగమం చేస్తుంది.

మహేంద్రతనయ : తూర్పు కనుమలలో పుట్టి పాతపట్నం తాలూకాలో ప్రవేశించి కొమనాపల్లివద్ద వంశధారతో ఒక శాఖ, సోంపేట తాలూకాలో బారువ సమీపంలో సముద్రంలో ఒక పాయ కలుస్తుంది.

ఝంఝావతి : తూర్పు కనుమలలో పుట్టి పార్వతీపురం తాలూకాలో ప్రవేశించి నాగావళికి ఉపనదిగా నిలిచింది.

శ్రీకాకుళ మండలంలో సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్‌వరకు ఎండలు మెండుగా వుంటాయి. తీరప్రాంతాలలోనూ, నదీ తీరప్రాంతాలలోనూ సమశీతలంగా వుంటుంది. శీతకాలంలో తీర ప్రాంతాలలో తప్ప ఇతర ప్రాంతాలలో చలిమంటలే చలి సంకటాలను కాపాలి. ఇక్కడి రోజువారి సరాసరి గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 87-3°F, 78-9°F గాను సంవత్సరంలో అత్యధికాత్యల్ప ఉష్ణోగ్రతలు 57° ఎఫ్, 101° ఎఫ్‌గాను ఉంటాయని తెలుస్తుంది.1

శ్రీకాకుళం మండలానికి ఈశాన్య, నైరుతి ఋతుపవనాలవల్ల వర్షం కరువుతీర లభిస్తుంది. జూన్ నుండి అక్టోబరు వరకు వర్షాలు కురుస్తాయి. అధికంగా అడవులు, కొండలుగల పాతపట్నం తాలూకాలో అధిక వర్షం, నరసన్నపేట తాలూకాలో అత్యల్ప వర్షం పడుతుందని తెలుస్తుంది.2 దీనికి కారణం నరసన్నపేట తాలూకాలో కొండలు, అడవులు లేకపోవడం. ఇక్కడ ప్రధానంగా వరి, చోడి, జొన్నలు పండుతాయి వేరుశెనగ, మువ్వులు, గోగు మొదలైన వాణిజ్య పంటలు పండుతాయి ఉలవలు, కొఱ్ఱలు, గంటెలు, చెఱకు పంటలను కూడా పండిస్తారు. నదీతీరాలలో చేపలు పట్టడం పరిగణించతగిన వృత్తి.

ఈ మండలంలో మారుమూల గ్రామాలను కలుపుతూ 8420 కి॥ మీ॥ పొడవుగల రోడ్డులున్నాయి. మద్రాసు, కలకత్తా 'జాతీయ రహదారి' ఇటు విశాఖ జిల్లానుంచి చీపురుపల్లి, శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలగుండా అటు ఒరిస్సాలో ప్రవేశిస్తుంది. ఇప్పుడిప్పుడు అనుకోని గ్రామాలకు కూడా రోడ్లు, బస్సులు పడుతున్నాయి. ఈ మండలంలో ప్రైవేటు బస్సులు ఎక్కువ. పూరి - విశాఖ, శ్రీకాకుళం - హైదరాబాద్, పార్వతీపురం - కాకినాడ, ఇచ్ఛాపురం - విశాఖ బస్సులు రోడ్లు రవాణా శాఖవారి యాజమాన్యంలో నడపబడుతున్నవి.

1. శ్రీకాకుళం జిల్లా చరిత్ర. పు. 11
2. శ్రీకాకుళం జిల్లా చరిత్ర. పు. 11

ఈ మండలంలో ఆగ్నేయ రైల్వేకి చెందిన మద్రాసు - హౌరా రైలు మార్గం 147 కి॥ మీ॥ బ్రాడ్ గేజ్ దీవురుపల్లి, పొందూరు, శ్రీకాకుళం, నరసన్నపేట, తెక్కలి, పలాస, సోంపేట,ఇచ్ఛాపురం కాలూకాలను తాకుతూ వెళ్ళుతుంది. నౌపాడ, గుణుపురం 21 మైళ్ళు నేరో గేజిన్నీ, బొబ్బిలి, సాలూరు 6 మైళ్ళు బ్రాడ్ గేజిన్నీ ఉంది. విజయనగరం _ రాయపూర్ మార్గంలో బొబ్బిలి, పార్వతీపురం తాలూకాలు వున్నాయి.

ఏదేమైనను శ్రీకాకుళం మండలం అడవులకు ఆటపట్టు అయి, కొండజాతులకు పట్టుకొమ్మ అయి దేశపటానికి పై భాగాన వున్నప్పటికీ వెనుకబడ్డ బడుగు ప్రాంతంగా ఆంధ్రదేశంలో అట్టడుగున అణిగి మణిగి వుంది.

శ్రీకాకుళ మండలపు ప్రాచీన చరిత్ర : 1950లో అటు విశాఖ, ఇటు గంజాం జిల్లాలనుంచి వేరుచేయబడ్డ భూభాగాలను కలిపి రూపొందింపబడినది శ్రీకాకుళ మండలం. క్రీ.పూ. నుండి జనావాసమై 'లచ్చలలో ఒక పచ్చగా' ఖ్యాతి వహించినట్లు చరిత్ర చాటుతుంది. నేటి శ్రీకాకుళ మండల భూభాగాన్ని తనలో ఇముడ్చుకున్నట్టి కళింగరాజ్యం "అంగ వంగ కళింగ" అని నాటి ఛప్పన్నారు రాజ్యాలతో సమానంగా వాసి గాంచడం, అశోక చక్రవర్తివంటివారికి కొరకరాని కొరుకులా తయారయిన సీమగా కీర్తిగాంచడం చరిత్రలో చెరగని సత్యం. క్రీ. పూ మహాపద్మనందుడు కళింగను జయించి, కళింగజిన స్వామి విగ్రహాన్ని పట్టుకుపోవడం, దానిని అవమానంగా భావించి ఖారవేల చక్రవర్తి అశోకుని తర్వాత తిరిగి సాధించడం చరిత్ర ప్రసిద్ధం. నాటి జైన, బౌద్ధ మతాలు వ్యాపించాయనడానికి నిదర్శనం శ్రీకాకుళానికి, కళింగపట్నానికి మధ్యగల 'సాలిహుండాం' అనే బౌద్ధ క్షేత్రం క్రీ పూ 262-61లో జరిగిన కళింగయుద్ధం కళింగ ప్రతిభకూ, అనమాన బలపరాక్రమాలకు ప్రత్యక్ష సాక్ష్యం కాగలదు. క్రీ. పూ 183 ప్రాంతంలో కళింగ రాజ్యాన్ని ఖారవేల చక్రవర్తి అనత్తరమయిన రాజ్యంగా తీర్చిదిద్దారు ఖారవేలుని హాథీ గుంఫ శాసనం కళింగ ప్రతిష్ఠనే వేనోళ్ళ చాటుతుందట. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి అయిన గౌతమీబాలశ్రీ వేయించిన

శాసనంలో 'మహేంద్రము' లేక మహేంద్ర పర్వతం, శ్రీస్థానం, [illegible] పర్వతాలకు పతిగా గౌతమీపుత్ర శాతకర్ణి పేర్కొనబడినాడట.1 మహేంద్రగిరి కళింగదేశమందే ఉండడంవలన గౌతమీపుత్ర శాతకర్ణి కళింగాధిపతి అని తప్పక చెప్పవచ్చు. క్రీ. పూ. 152-86 మధ్య గల రెండవ శాతకర్ణి కళింగాన్ని పాలించినట్లు యుగపురాణం ఋజువు చేస్తున్నట్లు తెలుస్తుంది.2 ఏది ఏమైనను క్రీ. శ. 3వ శతాబ్దం వరకూ ఆంధ్రదేశాన్ని పాలించిన శాతవాహనులు కళింగదేశంతో రాకపోకలు ఏర్పరచుకోవడంవల్ల వారి భాష, సంస్కృతి ఇక్కడ నేటికీ శిలాక్షరముగా నిలిచి ఉన్నాయి. కాళిదాసు కవనాన్ని బట్టి నాటికి కళింగం బలమైన దేశంగా వున్నట్లు

"ప్రతిజగ్రాహ కాలింగః తమస్త్రైర్గజ సాధనః
పక్షచ్ఛేదోద్యతం శక్రం శిలావర్షీవ పర్వతః"3

అనుదానిని బట్టి తెలుస్తుంది. సముద్రగుప్తుని దండయాత్ర సముద్రపు పోటులా కళింగరాజ్యమును కలత చెందించింది.

విష్ణుకుండినులలో ఇంద్రవర్మ పూర్వ దేశాధిపతులతో యుద్ధం చేసి దక్షిణ కళింగాన్ని దక్కించుకున్నాడు. క్రీ. శ. 780 ప్రాంతంలో రాష్ట్రకూట రాజయిన ధ్రువుడు వేంగి కళింగాలను పాలిస్తున్న పూర్వ చాళుక్య నాల్గవ విష్ణువర్ధనుని జయించాడు. చోళ భీముడు 27 సంవత్సరములు నిరాటంకముగా వేంగి కళింగాలను పాలించాడు. క్రీ. శ. 1038లో వజ్రహస్తుడు కళింగకు అధిపతియై 'త్రికళింగాధిప' బిరుదు పొందాడు. 1021-22లో విక్రమ చోళియ పరయువ్ వేంగిపై దండెత్తి విజయాదిత్యునికి, అతనికి సహాయం చేసిన కళింగాదులను ఓడించి పూర్వ చాళుక్యరాజరాజును పట్టాభిషిక్తుని చేసినట్లు మల్లంపల్లి సోమశేఖరశర్మ గారి ఉపన్యాసం. జయంగొండార్ రచించిన 'కళింగత్తుప్పరణి'లో కులోత్తుంగ చోళుని కళింగయుద్ధ వృత్తాంతం ఉపశ్లోకింపబడింది. చోళుల

---

1. శాతవాహన సంచిక పు. 33.
2. శాతవాహన సంచిక పు. 78.
3. రఘువంశం 4-40
4. [illegible] సర్వస్వము సం. 3, పు 190

నాటి కళింగ దేశ వైభవం 'గాంగ చోళ ధరణీ ధర కూడైశ్రీ
లోక విశ్రుత యశోధర సాంద్రైశ్రీ
మానితస్ఫుటకళింగ మహేశ
ప్రాక్కళింగ విభవం విధదాయ1

అని కీర్తించబడింది. 1212లో కళింగపై దండెత్తిన కాకతి గణపతిదేవుని గాంగులెదుర్కొనడంవల్ల దక్షిణ కళింగాన్ని జయించాడు. మోటుపల్లి శాసనం అతడు కళింగంపై దాడి చేసినట్లు
"కందూలాఖండ వైరాకణ కటకరణ క్షోభ సంభ్రాంత .... లంకావటు, హారవరురాతంకకామృత్కలింగం"2 అని రుజువు చేస్తుందట. మరల కపిలేశ్వర గజపతి కాలంలో కళింగోత్కళాలకు 'కళ' వచ్చింది. 1414లో కోరుకొండవద్ద కపిలేశ్వర గజపతిని ఎదుర్కొన్న రెడ్డిరాజులు కళింగాన్ని కబళించి, పాలించారు. ప్రోలయ వేమారెడ్డి కళింగంపై దండెత్తి జంతుర్నాటి రాజులను జయించినట్లు 'జంతుర్నాటరాయహల్ల కల్లోల' అను బిరుదు చాటుతుంది 3 చెన్నమనాయనికి జానటగా అనవేమారెడ్డిచే పంపబడ్డ అల్లాడ రెడ్డి కళింగ భూపతుల సామంతుడైన ఒడ్డాది మత్స్యశంకాన్ని జయించాడు. ఆ విషయాన్ని శ్రీనాథమహాకవి

'జయధాటీ సమయంబులన్ విలయ జంఝూమారుతాడంబర
వ్యయ శౌరి విజృంభమాణ ఘన నిస్సాణాగ్ర భేరీ స్వనం
బయి యొడ్డాది భయంకరోడ్డమర శౌర్యంబైన శ్రీ రెడ్డి దొ
డ్డయ యల్లాడ నృపాలు వాలునకు బిట్టల్లాడు దిక్చముల్'4

అని వర్ణించాడు. ఆ తర్వాత చెప్పుకోతగినవాడు రెడ్డిరాజులలో వీరభద్రారెడ్డి. అతడు కళింగాన్ని పాలించినట్లు

ప్రాకట విక్రమ స్ఫురణ రాజమహేంద్రము రాజధానిగా
జేకొనికాత పత్రముగ నేలెను వీరనృపాలుడుత్తమ
శ్లోకుడు వేమభూమి యమునందు సముత్నత వైభవాఢ్యుడై
చీకటియున్ గళింగయున్ జిల్క సముద్రము సింహశైలమున్.5

అని శ్రీనాథ కవిసార్వభౌముని కథనం.

---

1. శ్రీకాకుళం జిల్లా చరిత్ర పు. 28.
2. కాకతీయ సంచిక పు. 181
3. రెడ్డి సంచిక పు. 28
4. కాశీ ఖండము 1.[illegible]
5. కాశీ ఖండము 1.[illegible]

రెడ్డిరాజుల అనంతరం కళింగోత్కల రాజులకు సింహస్వప్న మైనవాడు శ్రీకృష్ణదేవరాయలు. ఆయన కళింగ జైత్రయాత్ర చరిత్ర కెక్కిన సంఘటన. 1518 నుంచి 1518 వరకు జరిగిన జైత్రయాత్రను చరిత్రకారులు ఐదు భాగాలుగా వర్ణిస్తారు. 1516లో పొట్నూరు వద్ద జయస్తంభాన్ని పాతాడు. ఈ విషయాన్ని

"అభిరతి కృష్ణరాయడు జయాంకములన్ లిఖియించి తాళ వ
న్నిభముగ పొట్నూరి కడ నిల్పిన కంబము సింహ భూధర
ప్రభు తిరువాళ్ళకున్ దిగు మర ప్రకరంబు కళింగ మేదినీ
విభునపకీర్తి కజ్జలము నేమతు వెట్టి పఠించు నిత్యమున్"1

అని పెద్దనగారు అభివర్ణించారు. కళింగదేశం 5000 "లి" అనగా 714 మైళ్ళు చుట్టుకొలత కలదని రాజధాని 20 "లి" అనగా 8 మైళ్ళు చుట్టు కొలత కలదని చైనా బౌద్ధ యాత్రికుడగు యువాన్‌చాంగ్ వర్ణించి నట్లు తెలుస్తుంది.2 తల్లికోట యుద్ధానంతరం గోల్కొండ నవాబుల పరిపాలన శ్రీకాకుళ మండలం దాటి ఒరిస్సాలో గంజాం జిల్లా వరకు వ్యాపించింది. సుల్తాన్ కులీ కుతుబ్‌షాచే నియమించబడిన షేర్ మహ మ్మద్ ఖాన్ 1640లో ఒక మసీదును శ్రీకాకుళంలో కట్టించారు. నాటి నవాబుల పాలనను నేటికీ చాటిచెప్పుతున్నాయక్కడి మసీదులు. గోల్కొండ నవాబులనుంచి 1688లో మొగలాయిల వశంలో వుండేది శ్రీకాకుళం. తదనంతరం 1724లో అసఫ్‌జాహి స్వతంత్రుడై శ్రీకాకుళం వరకూ సర్కార్లను పాలించాడు. నైజామ్ సలాబత్ జంగును బలప రచి అతనినుంచి సైనిక వ్యయం కోసం 1753లో ఫ్రెంచివారు ఉత్తర సర్కారుల ప్రతిఫలంగా తీసుకున్నారు. అందులో శ్రీకాకుళం సర్కారు ఒకటి. 1757లో కళింగ విజయనగర రాజులకు బొబ్బిలివారికీ గల వైర కారణంగా యుద్ధం జరగడం, బుస్సీ అండదండలతో గండరగండడైన విజయరామరాజు జయించడం, చివరికి బొబ్బిలి బెబ్బులి తాండ్ర పాపయ్య చేతిలో విజయరామరాజు స్వర్గాన్ని చేగొనడం ఆంధ్రావనిలో నేటికి గాథగా మిగిలిన ఉదంతం. 1859లో ఉత్తర సర్కారును ఆంగ్లే యులు ఫ్రెంచివారినుంచి హస్తగతం చేసుకున్నారు.

---

1. మనుచరిత్ర 1–29.
2. సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశము సం 2 పు. 329

ముస్లింల పాలనలో చికాకోల్ (శ్రీకాకుళం) సర్కారు ఇచ్ఛాపురం, చికాకోల్, కశింకోట అను మూడు భాగాలుగా ఉండేది. అందు చికాకోల్, ఇచ్ఛాపురములు గంజాం జిల్లాలోను, కశింకోట విశాఖ జిల్లాలోను కలుపబడ్డాయి. 1936లో చెన్నరాష్ట్రం నుంచి ఒరిస్సాను విడగొట్టినపుడు గంజాం జిల్లాలోని దక్షిణభాగాన్ని అనగా ఇచ్ఛాపురం చికాకోల్‌లను విశాఖలో కలిపారు. విశాఖ మండలం వైశాల్యంలో పెద్దదవడంవల్ల 1950లో విశాఖనుంచి శ్రీకాకుళ మండలాన్ని వేరు చేశారు.

ఒకనాడు ఖారవేలుని సామ్రాజ్యాధికారం, మరోనాడు కళింగ భూపతుల పరిపాలన, ఇంకోనాడు మహమ్మదీయుల ప్రభుత్వం, ఇట్లా చిరకాలం పరపాలకుల పాదఘట్టనలో నలిగిన శ్రీకాకుళ మండలంలో ఒకప్పుడు ఆండ్ర, సాలూరు, బొబ్బిలి, మేరంగి, కురుపాం, టెక్కలి, మందసా మొదలైన సంస్థానాలుండేవి. "రాళ్ళు నమ్మియున్న రాజాధిరాజులు, కూటికెదరి భువిని కూలి" చనగా నేటికిలా కాలు నిలదొక్కుకుంది శ్రీకాకుళ మండలం.

<u>శ్రీకాకుళ మండలం - జన జీవన విధానం</u> :- 1968 నాటికి ఆంధ్రరాష్ట్ర జనాభాలో మూడో స్థానాన్ని ఆక్రమించిన శ్రీకాకుళ మండలం, 1971 నాటికి అయిదో స్థానానికి వచ్చింది. 1971 జనాభా లెక్కల ప్రకారం శ్రీకాకుళ మండలం మొత్తం జనాభా 25,89,991 అనిన్ని, అందు గ్రామాలలో నివసించేవారి సంఖ్య 23,14,271 అనిన్ని, పట్టణాలలో నివసించేవారి మొత్తం సంఖ్య 2,75,720 అనిన్ని 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' తెలియజేస్తుంది.[1] ఈ ప్రజలందరూ మండలంలో 3,545 గ్రామాలలోను, 13 పట్టణాలలోను నివసిస్తున్నట్లూ, 1968 నాటికి మొత్తం గ్రామాలలో 300 బేచిరాకు గ్రామాలున్నట్లూ 'శ్రీకాకుళం జిల్లా సమాచారమ్' సాక్ష్యమిస్తుంది.[2]

శ్రీకాకుళ మండలంలో ముఖ్యంగా మొత్తం జనాభాలో వ్యవసాయంపై ఆధారపడేవారే హెచ్చు. 1961 జనాభా లెక్కల మేరకు వ్యవసాయ రంగంలో పనిచేసేవారి సంఖ్య 10,10,529. 1971 లెక్కల

---

1. ఆంధ్రప్రదేశ్ దర్శిని పు. 1005
2. శ్రీకాకుళం జిల్లా సమాచారమ్ పు. 7

ప్రకారం ఏకరపు పంట భూమయిన 4,48,866 హెక్టార్లలో ఆహారపు పంటలగు వరి, చోళ్ళు (రాగులు) జొన్నలు, కొర్రలు, గంటెలు పెదలు పండిస్తారు. పెసలు, మినుములు, కందులు, ఉలవలు, మినప అను కూడా పండిస్తారు. వాణిజ్యపు పంటఅయిన వేరుసెనగ, నువ్వులు అనుపజార, చెరకు, అరుకుగా పొగాకు మొదలయిన వాటిని కూడా పండిస్తారు. సాగయ్యే భూమిలో ఆహారపు పంటల శాతం 72.2% తక్కిన పంటల శాతం 27.8% తర్వాత ముఖ్యంగా పేర్కొనతగినవి మామిడి, జీడి మామిడి, అరటి, కర్రపెండ్లం, దుంపలు ఇత్యాదులు.

శ్రీకాకుళం జిల్లా తీర రేఖ పొడవు 120 మైళ్ళు. అయా తీర ప్రాంతాలలో ముఖ్యవృత్తి చేపలు పట్టడం. ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి, శ్రీకాకుళం, చీపురుపల్లి తాలూకాలలో గల తీర ప్రాంతాలలో బతుకుతున్న కండ్ర, జాలారి, ఒడ, పల్లి, అగ్నికుల క్షత్రియాది జాతులు మత్స్యపరిశ్రమలపై ఆధారపడి ఉన్నారు. ఇతర ప్రాంతాలలో చేపలు పట్టడం, అమ్మడం వంటివి చేసి బతికేవారూ ఉన్నారు. తీర ప్రాంతాలైన నౌపాడ, కళింగపట్నం వంటి కేంద్రాలలో ఉప్పును తయారుచేయడం కూడా వుంది. సోంపేట తాలూకాలోగల బారువ గ్రామంలో కొబ్బరి పీచుతో తాళ్ళు నేస్తారు. సోంపేటకు నాలుగు మైళ్ళ దూరం నుంచి ఇచ్ఛాపురం తాలూకాలోని కవిటి వరకు కొబ్బరి, మామిడి, జీడి మామిడి తోటలున్నాయి. ఈ ప్రాంతాన్నే ఉద్దానం (ఉద్యానవనం) అంటారు.

తరువాత గణించదగిన జనజీవనాధారమైన వృత్తి చేనేత. ఈ వృత్తిగలవారిలో దేవాంగి, పద్మసాలి, సాలి అనే తెగలు ఉన్నాయి. చేనేతకు బొబ్బిలి, పొందూరు, రాజాం, నరసన్నపేట, పాతపట్నం తాలూకాలు ప్రసిద్ధి. అందున ఖద్దరు వస్త్రాలకు పొందూరు ప్రసిద్ధి చెందినది అని చెప్పడం జగమెరిగిన సత్యం. బొబ్బిలి తాలూకాలో సాలీలు హెచ్చు. వాడాడ, గంగన్నపాడు, అరసాడ గ్రామాలు సాలీలకు ఉనికిపట్టు. దేవాంగులు ఇంచుమించు అన్ని తాలూకాలలోనూ ఉన్నారు.

ఈ మండలంలో పశుపోషణ మూడో స్థానం ఆక్రమించిందని చెప్పవచ్చు. పాల అమ్మకం ప్రధాన వృత్తిగా గలవారిని 'గౌడీలు' అంటారు. వీరు పశువులను పెంచడం, పాలను అమ్మడం చేస్తారు. యాదవులు కూడా పాలను అమ్ముతారు. వీరు గొర్రెలను, మేకలనే గాక ఆవులను కూడా పెంచుతారు. నేడు గ్రామాలలో జాతి భేదం లేకుండా అందరూ పశుపోషణ చేయడం పాలను పట్టణాలకు తీసుకుపోయి అమ్మడం చేస్తున్నారు. 1972 లెక్కల ప్రకారం శ్రీకాకుళం జిల్లా మొత్తం మీద 14, 50, 035 పశుసంపద కలదని తెలుస్తుంది.[1]

కూరగాయలు పండించడం వంటివి జీవనోపాధిగా గలవారిని కూరాకుల వాళ్ళనీ, తోటబత్తులవారని పిలుస్తారు వీరు ముఖ్యంగా ఆకుకూరలు, కాయగూరలు, మొక్కజొన్న, కేబేజి వంటివి పండిస్తారు కాని ప్రస్తుతం కులభేదం పాటించకుండా, వీరు వారనే నియమం లేకుండా గ్రామాలలో సేద్యము చేసే వారందరూ సాధారణంగా అన్ని రకాల కూరగాయలను, ఆకుకూరలను పండిస్తున్నారు.

మరికొందరు బుట్టలు, తట్టలు, గాదెలు, అల్లడం, అమ్మడం చేస్తూ జీవిస్తున్నారు. వీరిలో ఎరుకలి, మేదరి, గొడగరి అనేవాళ్ళు ఉన్నారు. ఎరుకలి ఎరుక చెప్పడం, మేదర గొడగరివాళ్ళు పందులను పెంచడం ఉప వృత్తిగా కాలక్షేపం చేస్తున్నారు. చాకలివాళ్ళు కూడా పందులను పెంచుతారు కాని ప్రధాన వృత్తి బట్టలు ఉతకడం.

ఇంకా తెలుసుకోదగ్గ జీవన విధానం కలిగిన జాతులు కంచరి, కుమ్మరి, కమ్మరి, దూదేకుల. కంచు, రాగి, ఇత్తడి మున్నగు లోహాలతో గృహ అవసర వస్తువులను తయారుచేస్తారు కంచరి వాళ్ళు. వీరికి బొబ్బిలి, రాజాం తాలూకాలు ఉనికి పట్లు. కుమ్మర్లు మట్టి పాత్రలుచేసి జీవిస్తారు. వీరు మండలంలో మొత్తం అన్ని ప్రాంతాలలోనూ కనిపిస్తుంటారు. కమ్మరం, బంగారపు పని చేసేవారిని 'విశ్వబ్రాహ్మణులు' అంటారు. వీరినే షరాబులని, కంసాలులని పిలుస్తారు. దూదేకడం, పరుపులు కుట్టడం వంటివి చేసేవారిని దూదేకులవాళ్లని అంటారు. వీరు మహమ్మదీయులలో ఒకానొక శాఖవారు మాత్రమే. బొంతలు కుట్టడం

---

1. ఆంధ్రప్రదేశ్ దర్శిని. పు. 1006

చేస్తూ జీవించేవారిని జంగాలు అందురు. వీరు శైవులకు గురువులుగా ప్రసిద్ధి

శ్రీకాకుళం మండలంలో 'నిద్దిలో మెల్ల నడుస్తున్నట్లు'గా కొన్ని పరిశ్రమలున్నాయి శ్రీరామ్ నగర్ లో ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ, బొబ్బిలిలో శ్రీరాజాజారి పంచదార ఫ్యాక్టరీ, పవర్ ఆల్కహాల్ యూనిట్, సీతానగరంలో పంచదార ఫ్యాక్టరీ, ఆమదాలవలసలో సహకార రంగంలో పంచదార ఫ్యాక్టరీ, జనపనార విత్తనపరిశోధనా కేంద్రం ముఖ్యమైనవి ఉన్నాయి. రాజాం, పొందూరులలో నూనెమిల్లులున్నాయి అంతే కాదు గోగునార మిల్లులు కూడా జాస్తి. ఇప్పుడిప్పుడే రాజాంలో ప్రభుత్వంవారి సహాయంతో గ్రంధివారు గోగునార మిల్లు (జనపనార జ్యూట్ మిల్లు) నిర్మిస్తున్నారు. నౌపాడలో "కాస్టిక్ సోడా" ఫేక్టరీ ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయబడుతుంది. రాజాంలో ఒకటి బొబ్బిలి ప్రాంతంలో రెండు, పాలూరు విభాగంలో ఒకటి. మొత్తం మండలంలో పదహారు ఖాండసారి పంచదార మిల్లులు ఉన్నాయి. పలాసలో జీడిపప్పు మిల్లులు పదమూడు వున్నాయి. వ్యవసాయేతర రంగంలో పనిచేసేవారి సంఖ్య రమారమి మూడు లక్షల ఇరవైఐదు వేలు[1]

మన్య ప్రాంతంలో అటవికుల జీవనాధారం మన్యమే. ఆయా అడవులలో పండే చింతపండు, కుంకుడుకాయలు, కొండ అరటిపళ్లు లభించే తేనె, కలప, చేసే "పోడు" వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారు. శ్రీకాకుళం మండలంలో మొత్తం అడవుల వైశాల్యం 1,50,941 హెక్టార్లు.[2]

ఇంకా ఎందరో కూటికోసం కోటివిద్యలు నేర్చి వెలుగు లేక సరైన బ్రతుకు తెరువు లేక జానెడు పొట్టతో బారెడు బ్రతుకును సాగిస్తున్నారు.

గాయకుల నేపథ్యం :- ఆంధ్రప్రదేశ్‌లో చిట్టచివర కనిపిస్తున్న శ్రీకాకుళం మండలం అద్భుతమైన తెలుగుదేశపు జానపద కళా వైభవానికి మొట్టమొదటి మెట్టుగా చెప్పవచ్చు. తెలుగుదేశపు కొసలో సుదూరంగా

---

1. శ్రీకాకుళం జిల్లా సమాచారం పు. 10
2. ఆంధ్రప్రదేశ్ దర్శిని పు. 1004

ఉన్నప్పటికీ, ఆర్థికంగా అట్టడుగున పడి వున్నప్పటికీ, ఒడియా భాషా ప్రభావం మిక్కుటంగా ఉన్నప్పటికీ ఈ మండలపు సంస్కృతిలో తెలుగుదనం, తెగువదనం తరిగిపోలేదు. పై అంతస్తుకు చెందినవారి కంటె క్రింది తరగతి సామాన్య జనులలో స్వచ్ఛమైన జానపద కళా సంపద ఇంకా కావలసినంత నేటికి చెక్కు చెదరకుండా నిలచి ఉంది.

రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య జనులు రోజువారి పని పాటులలో అలసట చెందకుండా, ఆయాసం పొందకుండా, ఆనందం పంచుకోవడం కోసం తమ సొంత శైలిలో గేయాలను పాడుకుంటారు. ప్రకృత ప్రకరణోద్దేశం రామాయణ గేయాల గాయనుల నేపథ్య వివరణలు (బేక్‌గ్రౌండ్ డిటెయిల్స్) నిరూపించడం పూర్తిగా కాకపోయినా కొంతలో కొంతయినా గాయనులను గురించి తెలుసుకోవడం సమంజసం కదా!

సేకరించిన రామాయణ గేయాలు ఎన్ని అయినప్పటికీ కథా మాత్రానికి అనుగుణమైనవి ముప్పయ్యేడు మాత్రమే. అందు ముప్పావు వంతు దీర్ఘమైన కథా ఘట్టాలే. జోలపాటలలాంటివి తప్ప తక్కిన గేయాలు దీర్ఘ పరిమాణం కలవే. ఆయా గేయాలను పాడినవారు మూడొంతై పాళ్లు సమాజంలో క్రింది అంతస్తుకు చెందినవారు. అందు "కుమ్మరి చక్రం, సాలెల మగ్గం, జాలరి పగ్గం, కొడవలి, రంపం" ఒకటేమిటి ఆయా వృత్తుల గుర్తులు గోచరిస్తుంటాయి. కొంత వరకు ఆయా గేయాలు పట్టణాలకు సుదూరంలోగల పల్లె జనులచే సేకరించడం జరిగింది. చెప్పాలంటే గాయనులందరూ విద్యాగంధం లేని వారే. అయినను మకిల లేని మనస్సూ, మానవతపై మమకారం ఉన్న నిజమైన, నికరమైన మనిషులు. వీరందరూ శ్రీకాకుళ మండలంలో పలు మూలలకు చెందినవారు. ఇతర మాండలికాలతోగాని, ప్రధాన ప్రామాణిక, వ్యావహారిక భాషతోగాని సంసర్గం, సంపర్కం అంతగా లేని జానపదులే గాయనులలో అధిక సంఖ్యాకులు. వీరు తరతరాలుగా అక్షర జ్ఞానం లేని కులాలకూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకూ చెందినవారు. పై మెరుగులు లోపించినా, లోమెరుగులు నిలువెల్లా నిండుకున్న వారు. పాడినవారిలో పురుషులు ఏడుగురు స్త్రీలు పందొమ్మిది మంది.

కులందరూ చదువురాని నిశానిదారులే. స్త్రీలలో చదువు రానివారే ఎక్కువ. చదువు రాకపోయినా సంస్కారబలం గల పై తెగల స్త్రీల పాటలలో సంస్కార భావన తొంగి చూస్తుంది. వీరిలో చాలమంది చిన్ననాటినుంచి ఆ నోటా యీ నోటా విని, మననం చేసి, శ్రుతి స్మృతులుగా ఈ గేయాలను పరంపరీణంగా కొని తెస్తున్నారు.

ఒక తరం నుంచి మరొక తరానికి, ఒక వ్యక్తినుంచి ఇంకొక వ్యక్తికి "వారసత్వం"గా వాగ్రూపంలో సంక్రమించడంవల్ల వీటిలో ఎన్నెన్నో మార్పులూ, కూర్పులూ కనిపించడం సహజం. ఎక్కడో ఒకరిద్దరు తప్ప గాయనులందరూ 30 - 90 మధ్య వయః పరిమితి కలవారే. ఒకటి రెండు చోట్ల తప్ప మిగిలిన స్థలాలలో పాడినవారం దరూ సొంత వృత్తి ఏదయినను వ్యవసాయం ఉపవృత్తిగా గలవారు. అనగా వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నవారు. గేయాలను హుషారుగా వున్నప్పుడూ, వెన్నెల రాత్రులందూ, పండగ పబ్బాల లోనూ, పెళ్ళిళ్ళలోనూ పాడతారు కొందరు. మరికొందరు పొలం పను లలో ఊడ్పులనుంచి నూర్పులవరకూగల వివిధ సమయాలలో శ్రమా పనోదనం నిమిత్తం పాడతారు. పై తెగలవారు సాధారణంగా పిల్లలను జోల ఊపుతూనో, పెళ్ళి పేరంటకాలలోనో పాడతారు. మరి కొందరు కులవృత్తిచేస్తూ ఊనుకోసం, పనిలోని కష్టాన్ని మరచిపోయి ఆనందంకోసం పాడతారు. ఇంక కొందరు నిషాలో హుషారుగా పాడ తారు. గాయనులలో హరిజనులు నలుగురు, ఉప్పర్లు ఒకరు, యాదవులు ఒకరు, కుమ్మర్లు ఇద్దరు, దేవాంగులు ఆరుగురు, జంగాలు ఒకరు, కాపులు నలుగురు, విశ్వబ్రాహ్మణులు ముగ్గురు, యానాటి వెలమలు ఒకరు, రెడ్డి కులస్థులు ఒకరు, వైశ్యులు ఒకరు వున్నారు. వీరే గాక సెగిడీలు కూడా ఆయా గేయాల గాయకులలో వున్నారు.

గాయకుల జీవిత వివరణ పట్టిక

సంఖ్య	గాయకుల పేరు	ఇంటి పేరు	వయస్సు	కులం	చదువు	గ్రామం	తాలూకా
1	అంతమ్మ	తొంపల	58	హరిజనులు	లేదు	భీమవరం	చీపురుపల్లి
2	అన్నపూర్ణమ్మ	గులువింద	41	కాపు	లేదు	జోగులదుమ్మ	కురుపాం
3	అప్పలవరదమ్మ	బంగారు	91	విశ్వబ్రాహ్మణులు	4వతరగతి	పెనుబాక	రాజాం
4	అప్పలవరదమ్మ	బోడ	80	దేవాంగి	4వతరగతి	తామర	పాతపట్నం
5	అప్పలమ్మ	ఉట్ల	56	దేవాంగి	లేదు	తామర	పాతపట్నం
6	అమ్మన్న	మక్క	85	రెడ్డి	లేదు	కోటపాడు	టెక్కలి
7	కామమ్మ	అర్తి	76	కాపు	లేదు	విక్రమపురం	పార్వతీపురం
8	చిన్నమ్మడు	గుత్తి	45	దేవాంగి	లేదు	రాజాం	రాజాం
9	నాగేశ్వరరావు	గుండాల	22	యేనాటి వెలమ	లేదు	బైరిసింగుపురం	నరసన్నపేట
10	పారమ్మ	అల్లాడు	35	సెగిడి	లేదు	మందస	మందస సబ్ Tq.
11	పారమ్మ	కరగాని	82	హరిజనులు	లేదు	చినబాడాం	పలాస
12	పారమ్మ	రొళ్ళ	55	దేవాంగి	5వతరగతి	విక్రమపురం	పార్వతీపురం

సంఖ్య	గాయకుల పేరు	ఇంటి పేరు	వయస్సు	కులం	చదువు	గ్రామం	తాలూకా
13	పోలమ్మ	చిలకలపల్లి	58	హరిజనులు	లేదు	సీలానగరం	పాలకొండ
14	బైరాగి	కొరకాని	36	యాదవులు	లేదు	లొద్దపుట్టి	ఇచ్ఛాపురం
15	ముఖలింగం	కనకం	58	దేవాంగి	లేదు	కుంకాం	పొందూరు
16	రాముడమ్మ	నాగులకొండ	63	విశ్వబ్రాహ్మణులు	లేదు	తారాపురం	సాలూరు
17	లక్ష్మి	పానమాల	38	కాపు	లేదు	మందస	మందస వట్ Tq.
18	లక్ష్మీనారాయణ	కామాడ	30	కుమ్మరి	లేదు	జింకిభద్ర	సోంపేట
19	వీరాస్వామి	ఉమ్మిడాల్పు	23	కుమ్మరి	లేదు	జింకిభద్ర	సోంపేట
20	వేణమ్మ	అంధవరపు	39	వైశ్యులు	4వతరగతి	వడ్డితాండ్ర	టెక్కలి
21	సత్యం	పల్లి	41	కాపు	లేదు	చీడిపూడి	శ్రీకాకుళం
22	సత్యవతమ్మ	వక్కొడి	47	విశ్వబ్రాహ్మణులు	లేదు	తారాపురం	సాలూరు
23	సన్యాసమ్మ	కూనిక	59	దేవాంగి	5వతరగతి	కాగాం	బొబ్బిలి
24	సూరమ్మ	గునిపూరి	44	హరిజనులు	లేదు	కుమ్మరిగుంట	పాలకొండ
25	సోమయ్య	తల్లిబోయిన	62	ఉప్పర్లు	లేదు	బావమారి	సోంపేట
26	హైమావతి	శంఖుల	45	జంగం	5వతరగతి	పారాపురం	హిరమండలం

జానపద రామాయణ కథా విశిష్టత

"సహితస్య భావః సాహిత్యమ్" అను సాహిత్య నిర్వచనాన్ని పరిశీలిస్తే హితాన్ని చేకూర్చడమే సాహిత్యపు పరమప్రయోజనంగా పేర్కొన్నారు పెద్దలు. అనగా సంఘాన్ని సక్రమంగా నడిపించడానికి సాహిత్యం ప్రధాన సాధనమన్నమాట. మానవుడు ఉత్తమ సంస్కారవంతుడూ, సాత్విక ప్రవృత్తి కలవాడూ కావాలంటే కాంతా సమ్మితమైన కావ్యసేవనం అవసరం. ఈవిషయంలో చెప్పాలంటే సాహిత్యలోకంలో భారత భాగవతాదులకన్న రామాయణం మిన్న అని చెప్పక తప్పదు. భారతీయ కుటుంబ జీవనం సర్వసమగ్రంగానూ, సహజసుందరంగాను రామాయణంలోలా మరెక్కడా చిత్రించబడలేదంటారు సంప్రదాయజ్ఞులు. భక్తి ప్రపత్తికి ప్రేమ అనురక్తికి, నిగ్రహ శక్తికి రామాయణం దర్పణం వంటిది. ఈ రామకథ యుగయుగాంతాలనుంచీ వేలాది పురుషులకూ, స్త్రీలకూ, బాలురకూ దుఃఖసమయాలలో ఉపశాంతినీ, దౌర్బల్యంలో స్థిర చిత్తాన్నీ, నిస్పృహలో ఉత్సాహాన్నీ, సందిగ్ధ స్థితిలో మార్గ నిర్దేశాన్నీ ప్రసాదిస్తుంది. అందువల్లనే రామాయణం భారత జాతీయ కావ్యంగా అనిర్వచనీయమైన ఖ్యాతి వహించింది. నిజానికి లౌకిక జీవనానికి రామాయణం అందివచ్చినట్టుగా సాహిత్యంలో ఇంకే ఒక్కటి అంది రాలేదంటే అత్యుక్తి కాదు. నరులూ, వానరులూ, రాక్షసులూ, పవిత్రులూ, అపవిత్రులూ రామాయణంలో భూమికలు ధరించారు. తన సందేశం ద్వారా, ఆచరణద్వారా ఆ దివ్య కథలో ఆ మహాపురుషుడైన రాముడు మనకు ఉత్తమ వివేకం ప్రసాదించుతున్నాడు. కాబట్టి "పురాణ ప్రసిద్ధ కథలలో రామాయణానికి అధిక ప్రచారముంది. పామర ప్రజలలో సీతారాముల కష్టాలూ, వియోగమూ, సీతాదేవి బాధా సహిష్ణుతా సహనమూ, త్యాగమూ మొదలగునవి పల్లెజనం మనస్సులను ఆకర్షించాయి. రామాయణ కథ ప్రజలలో జీర్ణించుకుపోయింది".[1] రామాయణాంతర్గత కథ అందరకూ అందుబాటులో ఉండే సంసార సమరం. అందుకే ప్రజలలో అంతగా అల్లుకుపోయింది.

---

1. తెలుగుదేశపు జానపదగీతాలు పు. 20

రామాయణ కథ మానవ హృదయ పీఠాంతర్గతమైనను మీలోని కరుణం, విషాదం, ఆనందం, ఆరాధన, వీరవశ్యం, శరణాగతి వంటి రసావేశాలు కల్గించి జంతుతత్వంలోనూ, మానవత్వంలోనూ నిగూఢంగా ఉన్న దివ్యత్వాన్ని వికసింపజేయగలదు. ఇందన్నిట మనస్సును ఇట్టే ఆకట్టుకొని మనిషిని మహర్షిగా చేసే శక్తి కరుణ రసానికున్నంతగా తదితర రసాలకు లేదు. కాబట్టే భవభూతి "ఏకో రసః కరుణ ఏవ" అన్నాడు. రజస్తమో గుణావృతమైన మనస్సు క్షాళితమై సత్వ గుణ భూషితం కావాలంటే కరుణమే శరణ్యం అంటారు ఆభియుక్తులు. భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారు "చెరకు ఎన్ని వంకరులు తిరిగినను రసమునందలి తీపికి ఎట్టి మార్పునూ లేనటుల" 'రామకథా రస వాహిని' అనేక వంకరలు తిరిగి ప్రవహించినను అందులోని కరుణారసమునకెట్టి మార్పును లేదు. రామకథా ప్రవాహము విచార, విషాద, చింత, హాస్య, అద్భుత, రౌద్ర, శృంగార ఇత్యాది వంకరులతో ప్రవహించినది. దీని అంతర్ మర్మము ధర్మ ప్రధానమై యున్నది[1] అంటారు. అట్టి రసపుష్టికి తత్వదృష్టికి అవలంబనమైనది రామాయణమే కాబట్టి అది ఆబాల వృద్ధుల హృదయాలకు హత్తుకుంది. కావ్యము రస మయమైనప్పుడు రాణించగలదు. కనుకనే "వాక్యము రసాత్మకం కావ్యమ్" అను నిర్వచనం ఆవిర్భవించింది. రామాయణం మహాకావ్యమే కాక జానపద గేయాలలో ప్రతిఒక్క రామాయణ ఘట్టంపై నిర్వచనానికి లక్ష్యాలుగా నిలుస్తాయి. అందుకే రామకథ 'లాలిపాటలుగా, జోల పాటలుగా, కథలుగా, గాథలుగా, నృత్యంగా, నాటకంగా, శిల్పంగా, చిత్రాలుగా, సంగీతంగా, కవిత్వంగా, ఉత్సవంగా, సంకేతంగా వివిధ రూపాలలో ప్రవహించింది. అసంఖ్యాకులైన సాధకులకు, శోధకులకు, ప్రాణ సమానంగా, ఆనంద నిధానంగా అలరారుతుంది'[2] అంటారు శ్రీకస్తూరిగారు, ఇకపోతే కథాకథనంలో రామాయణ కథ వస్త్వైక్య నిబంధితం, కరుణ రస పారమ్యం, కథానూత్రంకూడా తుంటుపడలేదు అందువల్లనే పతిత ఆసక్తి కేంద్రీకృతమై రసానందదాయి అవుతుంది

---

1. రామ కథా రస వాహిని పు. 1
2. రామ కథా రస వాహిని రామాయణ విశిష్టత పు 1

ఇట్టి గుణములచే సామాన్యులకు, కావ్య నిర్మాణోత్సుకులగు కవులకు రామాయణం ప్రాణప్రదమైనది. ప్రధానముగా అందలి ఆదర్శ దాంపత్య భావము సర్వులకు శిరోధార్యమై ఉపాస్యమైనది కదా![1] పితృభక్తి, భ్రాతృభక్తి, సత్యవాక్పాలనానురక్తి, మైత్రికున్న శక్తి, దంపతులరాగ భావాల రసమయజీవనం రామాయణానికి, రామాయణ జానపదగేయాలకు మరో వింత శోభను తెచ్చాయి.

భారతాదులలా కాక రామాయణం ఆనాడే కుశలవులచే గానం చేయబడిందని వాల్మీకీయం సాక్ష్యమిస్తుంది గానం ధ్యానాన్ని కలుగ చేస్తుంది. కాబట్టి అది ఫణి పశు శిశ్వాది సంసేవ్యం "పశుర్వేత్తి శిశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః" అయిన రామాయణమూ, రామాయణ గేయాలూ మానవుని హృదయాన్ని మారగొనడంలో చెప్పరానంత సన్నిహితమయినాయి.

సాహిత్య ప్రపంచాన రామాయణ కథకు గల విశిష్టతకు నాయకుడైన రాముని గుణగణాలు కూడా కారణం. రాముఁడు ఉదాత్త గుణ ధాముడు కాబట్టి

"యదిక్షుణ్ణం పూర్వైరితి జహతి రామస్య చరితం
గుణైరేతావద్భిః జగతి రన్యో జయతికః"2

[రాముని చరితమింతవరకే పలువురిచే రాయబడ్డదని విడిచితే అలాంటి గుణగణాలతో శోభిల్లువారు లోకాన ఇంకెవ్వరున్నారు] అని మురారిన్నీ

"స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం
కవీనాం కో దోషః సతు గుణ గణానా మవగుణః"3

[శ్రీరామునొక్కన్నే తమ కావ్య సూక్తులకు పాత్రునిగా చేయడం కవులందెట్టి దోషం లేదు. అది రాముని గుణగణాల దోషం] అని జయదేవుడున్నూ గుణాభిరాముని సుగుణాలే రామాయణ కథావిశిష్టతకు, తత్ప్రశస్తికి కారణాలని చాటొన్నారు

ఆంధ్ర భాషలో రామాయణాన్ని వ్రాయడానికి రాముడే కారణము కొనియాడిన వారిలో తిక్కన, కంకంటి పాపరాజు, కవయిత్రి

1 తెలుగు విజ్ఞాన సర్వస్వం [illegible]
2. అనర్ఘ రాఘవమ్ 1-9
3. ప్రసన్న రాఘవమ్ 1-12

మొల్ల ఎన్నదగిన తాను కవిత్రయంలో మేటియైన తిక్కన తన కావ్యంలో "ఎత్తరి నైనను ధీరోదాత్త నృపోత్తముడు రామ ధరణీపతి స ద్వృత్తము సంభావ్యమగుట నుత్తర రామాయణోక్తి యుక్తుడ నైతిన్"[1] అని ధీరోదాత్త రాముని తన కావ్యనేతగా సంభావించాడు. అంతే కాదు రాముని చరితం సర్వదా సర్వథా సత్కవులకు సంభావ్యమన్నాడు, కంకంటి పాపరాజు. "రఘువేశ్వరు చారిత్రము లెందరెన్ని గతులన్ వర్ణించినన్ గ్రాలదే"[2] అని ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించింది

"....చారుకవిత్వము నేర్చి జానకీ

జానికథల్ వచింపక యసత్కథలెన్ని రచించినేనియున్

వాని వివేకమేమిటికి. వాని కవిత్వ మహత్వమేమిటికిన్"[3]

అని తన రామాయణ రచనకు హేతువును గొంతెత్తి చాటినాడు మొల్ల కూడా తాను రామాయణం రచించడానికి కారణాన్ని -

అది రఘురాము చరితము - నాదరముగ విన్న గొప్ప తత్త్వము లొసంగి సం పాదమ్మై పుణ్యస్థితి - వేడమ్మై తోచకున్న వెల్లిని దెవ్వన్"[4]

అని నుడివింది. ఉత్తమ నాయకుడూ, ఆదర్శ పురుషుడూ, సకల సద్గుణ సంపన్నుడూ అయిన రాముడూను, ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా భావించే అతని చరిత్రమూను రామాయణ విశిష్టతకు ముఖ్యకారణం. ఇక పోతే సీతమ్మ గారి పాతివ్రత్యమూ, సహనగుణమూ, నిర్మలశీలమూ గురువులయెడ పూజ్యభావమూ, భర్తమీదభక్తి భావమూ, పిన్నలపట్ల వాత్సల్య భావమూ రామాయణ కథా విశిష్టతకు మరో ప్రక్క ఎత్తిన ధ్వజాలు.

మత గ్రంథాలలో మకుటాయమానమూ, అ ర్య న ం స్కృ తి సంస్కారాల కద్దమూ, కవులపాలిటి కల్పతరువూ అయిన రామాయణం కేవలం కావ్య కళా కౌశలంతో కూడిందే కాదు, విజ్ఞానాన్ని, ఆర్యనీతిని, వేదోక్త ధర్మసంపత్తిని గీతి రీతిలో అందించిందవడంవల్ల మానవుణ్ని నైతిక పథానుగామిగా మలుస్తుంది. సాంఘిక శక్తులకు, వ్యక్తులకు ధర్మాదరణాన్ని తీర్చిదిద్దడమే కాదు.. ప్రాచీనసంప్రదాయాలకు ప్రతి

1. నిర్వచనోత్తర రామాయణమ్ 1-11
2. ఉత్తరరామాయణము, పీఠిక 1-14 3. ఉ॥రామాయణముపీఠిక 1-15
4. మొల్ల రామాయణము అవతారిక 1-20

చిఱుబుంల్లాంటి జానపద సాహిత్యానికి ప్రాణ ప్రతిష్ఠ చేసింది. సామాన్య మానవులకు అందుబాటులో లేని వేదపాఠాన్ని కరతలామలకంగా అందించి "భవతి భవార్ణవ తరణే నౌకా" లా నాటినుంచి నేటికి ఇంకే నాటికైనా తోడ్పడుతుందనడంలో విప్రతిపత్తి లేదు. రామాయణం వేదాంతులకు వేదాంతాన్ని, ధార్మికులకు ధర్మ ప్రబోధాన్ని, నైతికలకు నీతిని, సౌందర్య పిపాసువులకు ప్రాకృతిక సౌందర్యాన్ని, కళాకారులకు కమనీయ కల్పనా శక్తిని ఒకటేమిటి ఎవరేచూపుతో చూస్తే వారికి ఆ విధంగా భాసిస్తుందనడం ఎంతమాత్రం సత్యదూరం కాదనుకుంటాను. ఈ సందర్భంలో శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అభిమతాన్ని ఉద్ధరించడం ఎంతో సమంజసం. 'వేదాంతం, ధర్మం, నీతి, రీతి, జీవుల మనస్తత్వము, ప్రాకృతిక సౌందర్యతత్వము సమ్మిళితములై రసాయనముల వలె నానందమిచ్చునది రామాయణము .... ఈ రత్నాకరము మూలముననే భారతదేశమున మహావీరులు, స్వధర్మ పరాయణులు, సతీరత్నములు, పెక్కురుదయించినారు. ఈ నిధినుండియే భారతదేశము నందలి రాజులు, రాజ్యాంగవేత్తలు, మంత్రులు, భృత్యులు, గృహస్థులు సన్న్యాసులు, వీరమాతలు, సహధర్మచారిణులు, పౌరులు, సర్వ జనులు తమ తమ నిత్య జీవిత ధర్మ నిర్వహణార్థమునకగు సాధన సామగ్రిని సంగ్రహించుకొనుచుందురు. ఇట్టి యుత్కృష్టమగు మానవత్వమును, సంస్కృతిని సర్వదా ప్రవహింపజేయుచు పంచిపెట్టునొండు జీవనదియే యీ రామాయణము'[1] నిత్య జీవన నిర్వహణ రీతుల్ని, ప్రేమానురాగాలనూ, నైతికాదర్శములతో ఉత్తమ శిక్షణ నిచ్చి జనులను పవిత్రీకృత వర్తనులుగా చేయడంలో రామాయణ పాత్ర నిస్తులమయింది. మానవ మనః ఫలకాలమీద అనిర్వచనీయమైన ముద్ర వేసే విషయాలకు ప్రాణ ప్రతిష్ఠ చేసి, పాత్రలకు చైతన్యాన్ని కల్పించి, కథనం గావించిన క్రాంతదర్శి ఆదికవి కూడా రామాయణ విఖ్యాతికి కొంత కారకుడు. క్రాంతదర్శి అయినవాడే చిరస్మరణీయమైన కావ్యాన్ని రచించగలడు. కాబట్టే 'కవిః క్రాంతదర్శీ' అను మాట పుట్టింది. పెద్ద పెద్ద ఛందస్సులలోకంటే గానానుకూలమైన ఒకేఒక అనుష్టుప్ ఛందంలో

1. రామాయణ మధూలహరి, పుటలు 4 - 6.

రాయాలంటే సంయమ గుణం కావాలి. అందుకు నిగ్రహశక్తి అవసరం. నిగ్రహ శక్తి కావాలంటే ఋషి కావాలి. ఋషి అయినవాడే అందుకు సమర్థుడు. కనుకనే "నానృషిః కురుతే కావ్యమ్" అని ఆభాణకం. వాల్మీకి సంయమగుణాలవాలమైన ఋషి కావడంవల్ల రామాయణాన్ని జనానాకర్షించే రీతిలో రాశాడు. తెలుగులో కూడా రంగనాథ రామాయణ కావ్యం గేయానికి అతి సన్నిహితమైన ద్విపదలో ఉండడంచేత అది అందరి నోట అల్లుకుపోయింది. కడసారిగా చెప్పాలంటే "రామాయణమునకు లోకమున ప్రశస్తికల్గుటకది యతకార పురుషుడగు శ్రీరాముని చరిత్రమగుటయు, దానిని నాదికవి రస భావ మనోహరముగా రచించుటయు మాత్రమే కాక మరికొన్ని ఇతర కారణములు గూడ నున్నవి పూర్వలాక్షణికులు కావ్యము యశోధనములు సమకూర్చునవియు, నమంగళమును పరిహరించునవియు కాంతా సమ్మితత్త్వముచే సదుపదేశము నొసంగునవియు తత్ ప్రయోజనముల నుగ్గడించి యున్నారు ఇతర కావ్యములు వీనిలో కొన్ని ప్రయోజనములను మాత్రమే సమకూర్చ జాలును ఈ ప్రయోజన సామగ్ర్యమును సమకూర్చ జాలునది శ్రీమద్రామాయణమొక్కటే"[1]. అందువల్లనే రామాయణం అటు పాఠక జనులకు, ఇటు కవులకు ఆనందదాయకమగుచున్నది భాస,కాళిదాస, భవభూతి ప్రభృతులకు అనుకరణపాత్రమూ అనుసరణపాత్రమూ అయిందంటే సాహిత్యంలో రామాయణానికిఉన్న వైశిష్ట్యం తెలియగలదు. భారతదేశాన రామాయణం అన్ని జాతులలోనూ అన్ని భాషలలోనూ చోటు చేసుకున్నదంటే దాని దీప్తి, వ్యాప్తి, కీర్తి విశదం అవుతుంది. పాశ్చాత్య పండితులగు జోన్స్, స్కాట్ మొదలైన వారిచే కొనియాడబడడం వేత్తలకు విదితమైనదే కదా!

ఈ విధంగా సాహితీ లోకాన శిరోధార్యమవడం చేతనూ, యావత్ప్రపంచ విపంచిపై మేళవించబడడం చేతనూ రామాయణ కథ నదీ నగాలున్నంత కాలం ఉంటుందనడంలో వింత లేదు.

అనాగరిక జనులగు జానపదులు తమ సొంత భాషలో, శైలిలో తీరిక సమయాలలోనూ, పనిపాటులలోనూ ఆనందం కోసం రాగాను

---

1. రామాయణ సుధాలహరి, యువభారతి ప్రచురణ, పు.2

కూలంకషమైన గేయంలో రామాయణ కథా ఘట్టాలను గానం చేస్తారు. జాన
పదులలో రామాయణానికి గల ప్రచార ప్రశస్తులు, చారణాదులకు
లేదంటే అత్యుక్తి కాదు. అందుకు ఆది కారణం అది 'పాఠ్యే గేయేచ
మధురమ్' అవడమే. గేయం గానానికి అనువైనదవడంచేత అది మధురం
తత్కారణం వల్ల జనామనోరంజకంగా ఉంటుంది కదా! సామాన్య ప్రజ
లలో రామాయణ గేయాలకు ప్రచారం, ప్రాధాన్యం ఎక్కువ. రంగ
నాథ రామాయణం ఇంచుమించుగా గేయానికి అతిసన్నిహితమైన ఛందో
రీతిలో ఉండడం చేతనూ తద్వారా శ్రవణ పేయమవడం చేతనూ లోకుల
రసనలలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. జానపదుల రామా
యణ కథా గేయ ఘట్టాలు కూడా శ్రుతి సుభగత్వం కలవవడంవల్ల
ఆబాలగోపాలం నోట నాటుకుపోయాయి. రామాయణమందలి సీతా
రాములు జానపదుల తల్లిదండ్రులు, ఆప్తబంధువులు 'సీత ఆదిలక్ష్మి
అవతారము: ఆమె బ్రతుకు కన్నీటి కాలువ. ఆమె భర్త ఏకపత్నీ
వ్రతుడు: మహాపురుష లక్షణముల కాయత్త స్థానము. ఆమె జనకుడు
వేదములు నోసిన గాదె: యాజ్ఞవల్క్యాది మహర్షి సత్తముల కాయన
ఆచార్య పీఠము. హనుమంతుడు నమ్మిన బంటు: రామాయణ మహా
మాలా రత్నము. ఊర్మిల, కైకమ్మ, సుప్పనాతి, తార, మండోదరి,
మంథర, శబరి, సులోచన వీరు ఒక్కొక్కరూ స్త్రీ సామాన్యము గు
ఒక్కొక్క విశిష్ట గుణమునకు ప్రతినిధులు. ఇవన్నియు నొక యెత్తు:
మతము వేర్పడ సాలోక యెత్తు'1 సీతారాముల కష్టనష్టాలూ, నమ్మిన
బంటు గుహరాయుని భక్తితత్వమూ, లక్ష్మణ సోదర భక్తి, రాముని పితృ
వాక్పాలన, సీతమ్మ శీల నైర్మల్యమూ, పాతివ్రత్యమూ పామర ప్రజల
గుండెలలో గూడు కట్టుకొని ఉర్రూతలూగించాయి. జానపదుల హృద
యాలను హత్తుకోవడంలో భారత భాగవతాదులలోని ఏ ఒక్క పాత్ర
కూడా సీతారాములకు సరికాదు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారన్నట్లు
'చదువు రానివారికిని, స్త్రీలకును, అస్పృశ్యపుత్రులకును, తక్కువ
కులాలవారికిని, బోధ చేయు దిక్కే లేని సంప్రదాయములో సీత
వర్తనము నట్టుకొని వచ్చినదంటే అది శ్రీమద్రామాయణమహాత్మ్యమే'2

---

1. జానపద కళాసంపద పుటలు 64, 65
2 రామాయణ విశేషములు. పు. 15

ఆదికవి వాల్మీకి కృతమగు రామాయణము తర్వాత వచ్చిన సంస్కృతాంధ్ర రామాయణాలూ కేవలం ప్రౌఢ సమాస సంకలితాలు. అర్థంకోసం, శబ్దంకోసం గాలించిన ప్రాకృతులాటలు. అందువల్ల పండిత లోకానికే పరిమితాలవి. ప్రౌఢ సాహిత్యంలా సుదీర్ఘ జటిల సమాస రచనా వైవిధ్యం గానీ, ఛందస్సు ప్రక్రితిలో సుంత వింతగానీ, జానపద రామాయణ గేయాలలో ఉండదు. అందువల్లనే జానపద రామాయణ గేయాలు పండితులనుండి పామరులదాకా, పురుషులనుంచి స్త్రీలవరకూ సుబోధకం. వ్యావహారిక భాషలో విస్పష్టంగానూ, సరళంగానూ, మనోజ్ఞంగానూ, సరసంగానూ, సులభగ్రాహ్యంగానూ, భావరామణీయకంతోనూ, రసపుష్టితోనూ తత్త్వ దృష్టితోనూ, జానపదుల రామాయణ గేయాలు నిత్యనూతనంగా భాసిస్తున్నవి. అందుచేతనేకదా సహృదయులెందరో తత్సంపాదనార్థం నిరంతరం నిర్విరామ సాహితీ కర్షకులై కృషి సల్పుతున్నారు.

ఆంధ్రులకు సీతారాములతి సన్నిహితులు. జానపదుల తలలోని నాల్కలాదంపతులు. కాబట్టి జానపద గేయాలలోని పాదాంతాలు అనేకాలు సీతారామ నామ చిహ్నితాలూ, చిత్రితాలు కూడా. జానపదులు సులవుగా గేయంలో పాడుకొనడానికి రామాయణం అందుబాటులో ఉన్నంతగా మిగతాపురాణాలు ఉండవు కాబట్టి జానపదులనోట రామాయణానికంత ప్రసిద్ధి కలిగింది. రామాయణంలో హృదయ స్పందన హెచ్చు. పైపెచ్చు భక్తితత్వం కొట్టవచ్చినట్లు కనబడుతుంది. ఆయా ప్రాంతాలలో జరిగిన మా[illegible]పాలవల్ల, బొమ్మలాటలవల్ల నిత్యనవీనత్వాన్ని కో[illegible]వల్ల రామాయణగేయాలలో అనేక అవాల్మీకాలు [illegible] ఇలాంటి మార్పు, చేర్పులవల్ల జానపదుల రామాయణగేయా[illegible] ఒక వింతకో[illegible] పొందాయంటే తప్పు లేదనుకుంటాను. గీతి ప్రాధాన్యం[illegible] జానపదుల రామాయణ గేయాలు బహుశః ప్రౌఢ కవుల కృతమగు రామాయణాలకన్న మిక్కిలి శ్రుతి, సుభగత్వం కలవవడంవల్ల రసానందదాయకాలు అవుతున్నాయి శిష్ట సాహిత్యమందలి మర్మకర్మాలను తెలుసుకోవడం పండితులకే కష్టతరం [illegible]

ఆవిర్భవించింది. కాని జనపదాలలోని రామాయణ విషయంలో ఆ మాట వర్తించని సంగతి అంటే అతిశయం కాదనుకుంటాము. దీనిని బట్టి నేటి సాహితీ లోకాన జానపద రామాయణ గేయాలకు గల ప్రాధాన్యం, దీప్తి, వ్యాప్తి, విశిష్టత స్పష్టపడతాయి.

'రామనామం వేదసారం. రామచరితం పాలసంద్రం. వాటినుండి నేటివరకు ఏయితర దేశాలందుకాని, ఏయితర భాషలందుకాని ఇంతటి మహాకావ్యం పుట్టలేదనే చెప్పవచ్చు. అన్ని దేశాలకూ, అన్ని భాషలకు అంతర్వాహినిగా ఆధారంగా నిలచిన ఈ కావ్యరాజం భారతీయుల భాగ్యమా అన్నట్లు హిందువుల ఇలవేల్పయి ఇంటి పేరనో, ఒంటి పేరనో, ఊరుపేరనో రామరసపానం చేయని భారతీయుడు లేడన్నచో అతిశయోక్తి కాజాలదు'1 అంటారు భగవాన్ బాబాగారు.

లోకులకు ఆదర్శం అందించి, అనుభూతులు కలిగించి, ఎదలు పరిశుద్ధపరచి, మనసులు మురిపించి, మాయను వదిలించి, మాధుర్యం అందించి, బాధలు తొలగించి, బోధలు జరిపించి, జానపదుల మాటలో మాటయి, ఆటలో ఆటయి, పాటలో పాటయి నుతులను, వినతులను అందుకొంటున్న జానపద రామాయణ కథా వైశిష్ట్యమే వైశిష్ట్యం.



1 రామకథా రసవాహిని. పు. 1

2

జానపద రామాయణ గాథలలోని అవాల్మీకాలు వాటి మూలాలు

రామకథ ఒక్క భారత దేశానికే పరిమితమైనట్లు కనిపించదు. ఈజిప్టు మున్నగు మధ్య ప్రాచ్యదేశాలలోనూ, ఇండోనేషియా మొదలైన దూర ప్రాచ్య దేశాలలోనూ రామకథ ప్రాచీనకాలంనుంచి పరంపరగా వ్యాపించి ఉన్నట్లు తెలుస్తుంది. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కథకంటె భిన్నమైన అనేక సన్నివేశాలు పూర్వోక్త దేశాలలోని రామాయణ కథాగతులలో మనకు అడుగడుగునా ఎదురు పడతాయి. ఎవరికివారు తమ సీమలోనే ఈ కథ జరిగిందని నమ్ముతున్నారు. ఫలానా చోటులో వాలివధ జరిగిందని ఏవేవో గుర్తులుకూడా చూపిస్తున్నారు. ఇదిగో యిక్కడ జటాయు మరణం జరిగిందని, అదిగో అక్కడ శబరి ఆశ్రమం ఉందనీ యాత్రికులకు చూపిస్తారు.

అంతదూరం ఎందుకు పోవాలి? మన భారతీయ భాషామయ కావ్యాలలోను మన తెలుగుదేశపు రామకథా కావ్యాలలోనూ వాల్మీకి రామాయణంకంటే భిన్నమైన ఘట్టాలు, విపరీతమైన సన్నివేశాలు, విలక్షణమైన పాత్రలూ, ఎన్నెన్నో వింతైనపోకడలు తారసపడుతున్నాయి వీటిలో ఏదికథ, ఏది కల్పన? నిర్దేశించడానికి, నిర్ధారించడానికి నిదర్శనాలు లభ్యం కావు.

అసలు రామాయణకథ వాస్తవంగా జరిగిందా? లేక కవుల కల్పనా? అన్న సమస్య కూడా లేకపోలేదు. అంతేకాకుండా భారత కథాకాలం ముందా? రామాయణ కథాకాలం ముందా? అన్న వివాదంతో పాటు భారత రచన ముందా? రామాయణ రచన ముందా? అన్న రాద్ధాంతం కూడా మన విమర్శక లోకంలో నాటికీ నేటికీ చిలవలు పలవలుగా కొనసాగుతూనే ఉంది. రెండు వాదాలవారూ ఆధారాలు చూపుతున్నారు. అయితే ఒకరి ఆధారం మరొకరికి దుర్బలంగా కనిపిస్తుంది. ప్రకృత చర్చకు కథాకాలం, కథా రచన మొదలైన రగడలతో ప్రమేయం లేదు.

వాల్మీకి రామాయణం ఆర్షమతానుయాయులకు పవిత్రం. పరమప్రామాణికం. సంస్కృతంలోని ఆధ్యాత్మ రామాయణంలో సైతం

అవాల్మీకాలు లేకపోలేదు. వాల్మీకానికి భిన్నమైన రామాయణాలు జైనమతానుయాయులు అపభ్రంశ ప్రాకృతాది భాషలలో నిర్మించినట్లు రామకథా ప్రధానాలైన కావ్యాలు ఎన్నో కనిపిస్తున్నాయి. దేశీయ భాషలైన కన్నడం, మలయాళం, గుజరాతీ, ఒడియా, బెంగాలీ మున్నగు భాషలలోని రామాయణాలలో కూడా అవాల్మీకాలైన భాగాలు లెక్కకు మించి కనిపిస్తాయి. తెలుగులోని రంగనాథ రామాయణం అవాల్మీకాలైన భాగాలకు ప్రసిద్ధిపొందింది శిష్ట సాహిత్యములోని ఇన్నిన్ని మార్పులూ చేర్పులూ గోచరిస్తూఉంటే ప్రాకృతులైన జనుల పలుకుబడిలోని రామాయణ కథ వినూత్న వన్నెచేశాలతో విస్తరించడం అసహజం కాదు. ఈ అంశాన్నే విమర్శకులిలా వివరించారు. "లోకంలో ఏదైనా ఒక సంఘటన జరుగుతుందనుకుందాం. దాన్ని ప్రత్యక్షంగా పరికించినవారు తమ అభిరుచినిబట్టీ, అధికారాన్ని బట్టీ దాన్ని అన్వయిస్తారు, పరోక్షంగా భావించినవారు తమ అంతస్తునుబట్టి, అభ్యాసాన్ని బట్టి అర్థం చేసుకుంటారు జరిగిన సంఘటనకి సొంతం కొంతచేర్చి వున్నది. కొంతమార్చి సరికొత్త మూర్తిగా సంతరించడం మానవుల సహజ లక్షణం. సమాజంలో ఏది అత్యధిక ప్రచారంలో వుంటుందో అది యెక్కువ మార్పులకి, చేర్పులకి లోనవుతుండడం నిత్యము మనం గమనిస్తూవున్న సత్యం. ఇట్టిది భాషా సాహిత్యరంగాల్లో మరింత సత్యం. ఇట్లెన్నో చిలవలు పలవలుగా చిగిర్చి అల్లిబిల్లిగా అల్లుకుపోయిన తీగని కదిలిస్తే యెన్నెన్ని డొంకలు కదులుతాయో మనం వూహించుకోవచ్చు.

"రామకథ అన్నది ఒక్క తెలుగునాటనే కాదుకదా వ్యాపించింది! అది యీ దేశంలోనేగాక విశాల విశ్వంలో భిన్న భిన్న దేశాలలో భిన్న భిన్న విధానాలలో వ్యాపించింది. ఈజిప్టు దేశంలో రామకథ కొన్ని మార్పులతో వాడుకలో వున్నట్లు చెబుతున్నారు. తూర్పిండియా దీవుల్లోని జనులు రామకథ తమ సీమలోనే జరిగినట్లు గట్టిగా నమ్ముతున్నారు. పాలీప్రాకృత భాషలలో ముఖ్యంగా జైన సంప్రదాయ సాహితిలో రామాయణ కథ పొందిన మార్పులకూ కూర్పులకూ లెక్కలేదు.

భారతదేశీయ రామాయణాల్లో ఒడియా, తమిళ, కన్నడభాష వెలసిన రామాయణాలూ, ఇలాంటి మార్పులకీ, కూర్పులకీ మార్గ ప్రభావ కథానూత్నాల వినా, ప్రతిఘట్టమూ, ప్రతిసన్నివేశమూ పాత్రయూ కన్నడరామాయణంలో సరికొత్తవిగా మూలాతిరిక్తంగా ప్తాయి. కన్నడ రామాయణంలో ముఖ్యపాత్ర లక్ష్మణుడు. ర్మీకిలో వలె రాముడు కాదు.

లక్ష్మణుని రంగు నలుపు, రామునిరంగు తెలుపు, వాల్మీకి ర్కొన్నట్టుగా శ్రీరామచంద్రుడు ఇందులో ఏకపత్నీ వ్రతుడు కాదు. రణ్యవాసకాలములో రాజకీయ ప్రయోజనాల దృష్టిలో పెళ్ళాడతాడు ముడు. రావణుని సోదరి పేరు శూర్పణఖ కాదు అమె అసలు పేరు ంద్రనఖ అట. హనుమంతుడు ఎవరో కాదు, రావణునికి కూర్పుచెలి డు. అంతేకాదు చంద్రనఖ కూతురైన అనంగపుష్ప హనుమంతుని ర్ధాంగిఅట. ఈ చుట్టరికాన్ని పురస్కరించుకొని రావణుడు హనుమను ర్ణమండల రాపురానికి అధిపతిగా చేశాడట. సీతాపహరణం అకార్య రణం అని హనుమ చెవినిల్లు కట్టుకుని చెప్పినా రావణుడు ససేమిరా వినడు. రావణుని యీ ప్రవర్తన సరిపడక, హనుమ శ్రీరామ పక్షం చేర్తాడు. చివరికి రావణున్ని చంపింది లక్ష్మణుడు. ఇలాగ ఎన్నెన్నో సరికొత్త దృశ్యాలు కన్నడ రామాయణంలో మనకు ప్రత్యక్షమౌతాయి ఇలాగే ఒడియా రామాయణం కూడా ఇక తమిళుల కంబరామాయణం గూర్చి చెప్పనక్కర్లేదు[1]. భాసదిఙ్నాగ రాజశేఖరాది గీర్వాణరూపక కర్తల రచనలలో రామాయణ కథ పొందిన మార్పులు కోకొల్లలు.

ఇకపోతే జానపద రామాయణ కథా గేయాలలో ఇన్నిన్ని మార్పులూ కూర్పులూ కనబడుతున్నాయి అయితే వాటి పుట్టుక ఎలా జరుగుతుంది. తలెత్తిన వివిధాభిప్రాయాలను ఉట్టంకించడం సముచితం ప్రాచీనేతి వృత్తాల నిర్వహణ పట్ల హరికథా రచనలలో చాలా తావుల పెక్కు మార్పులు కనిపిస్తున్నవి. పాత చింతకాయ పచ్చడికి పోపు

1. తెలుగులో కొత్త వెలుగులు, పుటలు 23, 24, 25

పెట్టినట్లు పాతపద్ధ కథలకే యెన్నెన్ని మార్పులు చేర్పులు సంతరిం
బడ్డవి. నిత్య నూతన ప్రియులగు కథా శ్రోతల తత్పరులను దృష్టిలో
పెట్టుకొని రచయితలే మార్పులూ కూర్పులూ చేసినట్లు ఊహించవచ్చు.
జానపదస్వభావులయిన జనులలో శిశుమనస్తత్వం ప్రసిద్ధ గుణమే కా
ప్రవృత్తికి నిలకడఉండదు. ఆకస్మిక పరిణామాలు, హఠాత్సంఘటనల
వారికమిత ప్రీతి. సాధ్యాసాధ్యాలతో వారికి పనిలేదు. సంభవా
సంభవాలతో నిమిత్తం లేదు. అది కల్పితమో, జల్పితమో వారికిపట్టదు.
వారు చూచేది గాని, చేసేది గాని అద్భుతముగా ఉండాలి, అతివేలంగా
ఉండాలి. అతే! అప్పుడే వారికి సంతోషం; అప్పుడే వారికితృప్తి; అత్యుక్తులు,
అతిశయోక్తులు వారి వలరించునట్లుగా, సహజోక్తులు, స్వభావోక్తులు,
సంతోష పరచలేవు. భావన తప్ప చింతన వారికి సరిపడని సంగతి.
ఈ రకం పామరులతో ప్రత్యక్ష సంబంధాలు కల కథాకథకులు
ఎప్పటికప్పుడు కొత్తకొత్త గమ్మత్తులు కసరత్తులు ప్రదర్శించక పోతే
చిరకాలం చెల్లుబడి కాలేరు. అందుకే యీ విశ్వామిత్ర సృష్టి. ఈ కథక
సందర్భాలను కన్నడం, తమిళం, బెంగాలీ, మరాఠీ, హిందీ మొదలైన
దేశీయ భాషల సాహిత్యాల నుంచి కూడా తెలుగు కథకులు ఎరువు
తెచ్చినట్లు తెలుస్తుంది1. ఈ తీర్పునకనుగుణంగా అవాల్మీకాలైన
రామాయణ కథా ఘట్టాలు పన్నెండింటికి పైగా నిరూపించబడ్డవి.
రామాయణంలో భిన్నభిన్న నూతనాంశాలు ప్రవేశించడానికి కొంత
వరకు మతప్రభావం కూడా కారణమని చెప్పవచ్చు. ఇంత మట్టు
కెందుకు పోవాలి? వాల్మీకికి పూర్వమే రామాయణం ఉందనీఅది శాఖోప
శాఖలుగా విస్తరించిందని విజ్ఞులు విడమరచి చెప్తున్నారు.
అట్టివారిలో ఒకరైన ఆరుద్రగారు "అధునిక కాలంలో వాల్మీకి
రామాయణమే ప్రచారం పొందడంవల్ల వాల్మీకికి పూర్వమే ప్రచారంలో
ఉన్న వివిధ రామకథలు మనకు తెలియవు. వైదిక మతానుయాయులతో
పాటు బౌద్ధులూ జైనులూ కూడా ఒకే ప్రాచీన సంస్కృతికి వారసులు
వాళ్ళు తమ వాఙ్మయంలో అవాల్మీకాలైన గాధలను భక్తితో భద్ర

---

1. తెలుగు జానపదకథా సర్వస్వం పుటలు 249, 250

వరత్వాకొల్పుకు. చిత్ర, శిల్ప కళలు వ్యాపించిన ప్రదేశాల్లో అహల్యా శాపైక, రామ కథలు కూడా వ్యాపించాయి1". ఇవి అనేక [illegible] కథలు, సుదూర దేశాలకూ, దేశాంతర్యాగాలకూ సముద్రప్రయాణాలవల్లనూ కథా కాలక్షేపాది వినోదాలవల్లనూ వ్యాపించాయనడం [illegible] అంటారు. కె. ఎస్. ఇజూరావ్ గారన్నట్లు 2 భారత, భాగవత, రామాయణాది ప్రాచీన గాథలు హిందూ జాతివల్లనూ, విజ్ఞానుల వల్లనూ, విజయోత్సుకులవల్లనూ, దూర ప్రాంతాలకూ దేశాలకూ విస్తరించాయి. "పతన పాతకములవలననూ, హరికథాది కాలక్షేపముల వలననూ బయలాటలు, తోలుబొమ్మలాటలు యక్షగానం మొదలగు దృశ్యవిశేషముల ప్రయోగముల మూలమ్మునను రామాయణకథ యెత్తిన అవతారములకు అంతుపంతులేదు3 అన్న నిర్ణయం సత్య సమ్మతం. జానపద రామాయణ గేయాలు పరంపరగా ఒక తరం నుంచి మరొక తరానికి, ఒక వ్యక్తినుంచి మరొక వ్యక్తికి ఇలా వారసత్వంగా వస్తూ ఉండడంవల్ల ఎన్నెన్నో మార్పులూ, చేర్పులూ చెందుతాయి. జానపదులు వర్ణించిన ఈ విశిష్ట వాఙ్మయంలో రామాయణ కథకు సంబంధించినంత వరకు ఏయే మార్పులు, చేర్పులు గోచరిస్తాయో పేర్కొని, వాటి స్వరూప స్వభావాలను తర్కించడమే ఈ ప్రకరణం ఉద్దేశం. ప్రకృత సంకలనం శ్రీకాకుళం మండలానికి పరిమితం. ఇందులో రామాయణ గేయాలు ముప్ఫయ్యేడున్నాయి. వీటిలో మూడింట రెండు వంతుల గేయాలలో అహల్యా శాపైక సన్నివేశాలు వర్ణించబడ్డాయి.

ఒక్కొక్క కథాగేయంలోని మార్పులు క్రమంగా వివరించబడతాయి. ముందుగా "రామ[illegible]న్న గేయంలోని రాతి రూపంలో

---

1. రాముడికి సీత పెళ్ళౌతుంది, పుటలు 41, 42

2. It is well known that the Ramayana and the Maha Bharata have supplied the intellectual and emotional Pabulum of the Hindu race from time immemorial. These epics have travelled to far off places with Scholars and Conquerors and wherever they have gone they influenced the arts and thoughts of the people. Ramayana Samiksha Page 62

3. జానపద కళా సంపద పుట 66

ఉన్న అహల్య నాతిగా మారడం పరిశీలిద్దాం. వాల్మీకంలో "వాయు భక్షా నిరాహారా తప్యంతీ భస్మశాయినీ1. అని అదృశ్యరూపంలో ఉన్న అహల్యను మన జానపదులు రాయిగా చేసేరు. అలాంటి అహల్యను రాముడు "పాదధూళిని రాయిని నాతిగాజేసె" దీనికి మూలం అధ్యాత్మ రామాయణంలో "దుష్టేత్వం తిష్ఠదుర్వృత్తే శిలాయా మాశ్రమేశుభే2 అనిన్నీ రంగనాథ రామాయణంలో "పడతి పాషాణమై పడియుండు నీవు3 అనిన్నీ".... వాయు భక్షణవు నిరాహారవు, భస్మశాయినివి యునై యెవ్వరికిని గానరాక పాషాణంబవై యుండుమని4 భాస్కర రామాయణంలోనూ ఉంది. ఇదే లోకాన వాల్మీకీయమూ అన్నంతగా అల్లుకుపోయింది. కొన్ని ఆధునిక రామాయణాలలో కొంత మార్పు ఈ విషయంలో కనబడుతుంది.

ఏ రూపంబును జూచి నిన్ను సురలోకేశుండు కామించెనో
యా రూపంబు దొలంగుగాక యికనే యాహారముం గొంట నీ
వా రీతిన్ జెడినావొ కామమున నయ్యాహార శూన్యంబుగా
ఏ రాయిన్ పరిపోరి రేణువలు నట్లే యుండుమా దుర్మతీ5

ఇందు రాయిగా మారమని లేదు. గాని రాయిని పరిపోరి ఉండుమన్నట్లుంది. ఆంజనేయ రామాయణంలో "నీవు ఇట్టి అకృత్యమునకు పాల్పడుదువని కలనైన తలంపలేదు. నీ పాపమునకు నిష్కృతి లేదు నీవు వెంటనే యూడిదపోసినగుదువుగాక! ఇతరులకు కనబడకుందువుగాక గాలి తప్ప మరో ఆహారము నీకు లభించకుందుగాక"6 అని గౌతమ మహర్షి శపించినట్లుంది. ఇదొక మార్పు.

సీత జననం : దేశ భాషలలో సీత జననం గురించిన కట్టు కథలు కోకొల్లలు. అవన్నీ జానపదుల సీత జనన ఘట్టానికి సరిరావు. ఇందు

---

1. వాల్మీకి రామాయణము బాల 48-28
2. అధ్యాత్మ రామాయణము బాల 5-27
3. రంగనాథరామాయణము బాల పు. 44
4. భాస్కర రామాయణము బాల పు. 327
5. గోవింద రామాయణము బాల పు. 285
6. ఆంజనేయ రామాయణము బాల. అయో. పు. 72

రావణుడు సోదర సమేతుడై వేటకు పోయి కొండవు కండను తెచ్చి మండోదరికిచ్చి వండమంటాడు. మండోదరి ఆ కండను కుండలో పెట్టి మూతపెట్టి మూడు రోజుల తర్వాత రావణుడడిగేతే చూస్తుంది. అంతే ముందు కండ అందాల చిన్నదిగా మారింది ఆ తర్వాతవిమయిందో చూద్దాం

"మూడు రోజులాయ్నాడు - బాల సినదాయె
బాలాలాగ మారి - మెరుసు తున్నాది
దీన్ని సూసి రావణుడు - నన్నే సూడడుగా" అని మండోదరి

"కంసాలోడువద్ద - పెట్టే చేయించి
సిలకలేలూ లాటి - పిలా లేసేనా
యేలాగ మండోద్రి - బురాకెత్తేనా
వట్టేటి సంద్రంలో - పెట్టె యిసరేనా"1

అదే సమయానికి వేటకు వచ్చి అలసి సొలసిన జనకుడు "వట్టేటి సంద్రంలో ఆటాలాడేరా"2 అలా సంద్రంలో ఆటాడుతున్న సమయానికి పెట్టె దొరికింది. పిల్లా పాపా లేని జనకుడు ఆమెను పెంచుతాడు. సీత అని పేరు పెడతాడు. అద్భుత రామాయణంలో సీత మండోదరి సొంత బిడ్డగా చెప్పబడింది. బిడ్డ పుట్టిన వేళ అ శు భ సూ చ క మ ని భావించడంవల్ల పెట్టెలో పెట్టి కురుక్షేత్రపు భూమిలో పాతి పెట్టగా కొన్నాళ్ళకు జనకుడు య జ్ఞ శా ల కో సం దున్నింతగా అక్కడ పెట్టె దొరికింది.

"బంగరు పెట్టె యందపుడ భంగురమై కనుపట్టుచుండి యా
బంగరు బొమ్మయై మెలగు బాలిక గాంచి రాజయోగి .3
నాగేటిచాలులో దొరకడంవల్ల ఆ బిడ్డకు 'సీత' అని పేరు పెట్టించాడు. ఈ కథ కొంత అటుఇటుగా జైనబౌద్ధ రామాయణాలలో కనబడుతుందని

---

1. విసరేనా
2. ఆట
3. అద్భుత రామాయణము - సీత జననం పు 32

తెలుస్తుంది. జైన రామాయణంకన్న ఖోటాన్ రామాయణ కథనం ప్రక్రృత 'సీత జననం' అన్నదానికి చాల సన్నిహితంగా ఉంది. "దశగ్రీవుడనే రాక్షసుడున్నాడు. అతనికి తన కూతురువల్ల మరణం రాసిపెట్టి ఉంది. అతని రాణి ఒక పుత్రికను కన్నది. జ్యోతిష్కుల సలహావల్ల దశగ్రీవుడు ఆ బిడ్డను ఒక పెట్టెలో పెట్టి నదిలో పారవేశాడు. ఒక ఋషికి ఆ పెట్టె దొరికింది. ఆ బిడ్డను పెంచాడు.... ఆమె పేరు సీత1 వీటిలో దేనికి ఏది మూలమో తేల్చడం అంత తేలికైన పనికాదు.కాని గేయానికి ప్రస్తుత ఉదాహృత భాగానికి భావైక్యం కనిపిస్తుంది.

సీత సమర్త : ఈ ఘట్టం ఏ ఒక్క రామాయణంలోనూ లేదని చెప్పవచ్చు ఎందుకంటే రామాయణం మీద దృష్టిని పోనిచ్చిన పెద్దలు ఈ ఘట్టాన్ని ముచ్చటించక పోవడమే. కాబట్టి జానపదులే సదుం కట్టి సీతమ్మ వారి సమర్తను వెలుగులోకి తెచ్చారని చెప్పుకోవచ్చు. ఇందు సీత ఇరుగు పొరుగు పేద బ్రాహ్మణులింట ఆడుతూ, పాడుతూ పెరగడం, పాలరోకళ్ళతో దంచడం, వెండి చేటలతో చెరగడం, లక్క సిద్దలతో కొలత నేర్పడం, కల్లాపువేయడం ముత్యాల ముగ్గులు పెట్టడం వంటి యింటి పనులు నేర్చింది. ఇంకా చెప్పాలంటే

"వంటింటా సీతమ్మ - వంట నేర్చింది
వండుతుంది సీతమ్మ - వన్నె రైకె'చ్చె
సిన్నపుడు సీతమ్మ - సిరి సమర్తలాడె
తండ్రి ముఖము జూచి - కల్ల నీళ్లె గార్చె
తల్లి ముఖము జూచి - కల్ల నీళ్లే గార్చె"

బ్రాహ్మణుని పిలిపించి మంచి చెడ్డలడుగుతారు బ్రాహ్మణుడు వచ్చి

"పసుపు ఉతకంలోన - పొన్తకాలే కదిగి
పద్నాల్గు మీా సీత - వనవాసామమ్మా
కదరేటు పట్టేడు - కొడిదాకా చదివి
అర్నెల్లూ మీా సీత - అరండవాసమమ్మా"2

1. రాముడికి సీత ఏమౌతుంది పు. 24
2 అరణ్యవాసమమ్మా

ఆడపిల్లకు రజస్వలానంతర వివాహం జరిపె. రజస్వల (పుష్పవతి) అయిన నక్షత్రాన్ని బట్టి ఉంటుందని జ్యోతిష్కులు చెప్పుతుంటారు. అందుకు అనుగుణంగా ఉంది ఈ గేయం. ఇది జానపదుల జాను తెనుగు సృష్టి.

పిల్లుని అలుక : ఆరుద్రగారన్నట్లు "తెలుగు జీవితంలోని కష్టసుఖాలు, ఆచారవ్యవహారాలు, ఆటుపోటులు, వావి వరుసలు, నోములు, వ్రతాలు పండుగలు, పట్టింపులు అన్నీ సీతారాములకు నేర్పారు. ఆదిమ జైన రామాయణాలలోని మూల బీజాలను చెడనివ్వకుండా నన్నివేశాలను తెలుగు మర్యాదకు తగ్గట్టు మలచుకొన్నారు. అందుకే ఆడవాళ్ళ రామాయణ పాటలలోనే 'ఆహా' అనిపించే ఘట్టాలు అడుగడుగునా కనబడతాయి[1] ఇందు రాముడు ఆచార ప్రకారం గంధపు చెక్క సాన అత్తమామలివ్వలేదని అలుగుతాడు అది తెలుసుకున్న జనకుడు భూదేవి వరగ పల్లాపాలతోను సానిమేళాలతోనూ వెళతారు. పసిడి పావకోళ్ళు, పట్టు దాపులు, వెండి గొడుగులు రామునకిస్తారు. తర్వాత

"పల్లాకి లేదని - యేలలిగినారు
పడత సిటికినేలు - పట్టి రారండి.
యేనుగులు లేవాని - యేలలిగినారు
అతికి దనవంతుడే - మామ జనకుండు
యిస్తారు రావయ్యా - రామచంద్రుండా!

అని రమణులు అంటారు. అంత రాముడు

యెన్నెన్ని కట్నములు – యిచ్చినగానీ
మంచి గందపు చెక్క – నుక్కలదీసాన[2]
అదియు నా కట్నంబు – యివ్వంది రాను"

అంటాడు శిష్ట సాహితీ కర్తల రాముడు ఇలాంటివాడు కాడు. జానపదుల రాముడే కట్నం కోసం అలుగుతాడు. కనుగా ఇది జానపదుల కల్పన మాత్రమే

---

1 రామునికి సీత ఏమౌతుంది. పు. 106

2. గంధపు చెక్క సాన పెళ్ళిలో మంగళసూత్ర ధారణానంతరము పెళ్ళికొడుకునకు కట్నంగా ఇవ్వడమనేది కళింగ ఆంధ్రములో కనిపిస్తున్న ఆచారము. సాన పవిత్రమైనది అవడంవల్ల అది

కాంతారాముల సంవాదం :- రాముడు కళ్యాణానంతరం సీతాదేవితో స్వగృహానికి వస్తాడు. తలుపువేసిన కాంతమ్మ ఆడపడుచు కట్నం ఇమ్మంటుంది

రాముడు

"తూరుపు దేశం వెల్లున్నాను - తమ్మి పువ్వులే తెచ్చున్నాను
పడమట దేశం వెల్లున్నాను - వెండి పావలే తొక్కున్నాను
వెంటను సీతను తెచ్చున్నాను - తలుపు తీయవే చెల్లెలా
తగువులొద్దు మనకు"

అని అంటాడు. అంతమాత్రాన తలుపు తీయనంటుంది కాంతమ్మ. కుర్చీలు మొదలయినవి ఇస్తానంటాడు రాముడు. అప్పుడు

కాంత

"కూకోడానికి కుర్చీలొద్దు - పడుకోడానికి పానుపులొద్దు
యేలడానికి రాజ్యాలొద్దు - యెక్కడానికి యేనుగులొద్దు
పక్కపక్క గుర్రాలొద్దు - పాలేటి గోవులొద్దు
కాల్లాకు కడియాలొద్దు - కలవెండి మట్టెలొద్దు
పేటికి సెల్లాలొద్దు - హేమంతిపూల రైకలొద్దు
అన్నా ఏకన్నా బిడ్డను - అరణం పంపించు" అనికోరుకుంటుంది

నూతన దంపతుల కల్యాణానికి సాక్ష్యం కాగలదు. శుభ కార్యాలలో మంచి గంధం వాడడం అనేది అనుస్యూతంగా అదినుంచి వస్తున్న ఆచారం. సానపైనే పసుపు వినాయకునికి పూజ చేయడం, గౌరీదేవి నుంచి కుంకుమ పూజచేయడం పెళ్ళిళ్లలో చూస్తుంటాం. మరో సంగతి చెప్పాలంటే శోభనం నాటినుంచి నూతన దంపతులు కలసి మెలసి ఆనందంగా ఉన్నప్పుడు మంచి గంధం శరీరానికి పూసుకోవడం కనిపిస్తుంది. అందుకోసం మంచి గంధపు చెక్కను, సానను పెళ్ళిలో అరణంగా అల్లునకు ఇవ్వడం ఆచారమైంది. ఒకవేళ ఆడ పెళ్ళివారు ఇవ్వడం మరచినా మగ పెళ్ళివారు ముక్కుపిండి మరీ పుచ్చుకోవడం జరుగుతుంది. అందుకు "అల్లుని అలుక" అన్న గేయం చక్కటి ఉదాహరణం కాగలదు.

అంతేవి అడబిడ్డకదా శాంతమ్మ. శ్రీకృష్ణదేవరెల్ల అనుబంధం, అనురాగం ఎప్పుడూ ఒకేలా వుండాలంటే అన్నగారితో చుట్టరికం కట్టాలి. ఇది ఆడపడుచుల ఆరాటం. అజ్ఞాత కవుల రసపిపాస కల్పనకిది రసగుళిక.

కేళీగృహ వినోదాలు :- ఇది కూడా జానపదుల చేతిలో తీర్చిదిద్దబడిన రూపం. అతి సున్నితమయిన శృంగార రస పోషణానికి చక్కటి ఉదాహరణం. శోభనం నాటి రాత్రి పడకగదిని అలంకరించడం, పిండి వంటలు చేయడం, సీతారాములకు "శుభమస్తు"అని దీవించడం గోచరిస్తుంది

"రాముని కేళీ గృహము - పేర్మితో సింగారించెను1
పేర్మితో పేరంటాలను - పిలిపించెను
కడు వేడుక లలరగ - పాన్పులే పరిపించెను
పట్టె మంచపు తరికోలూ - బంగారు దుప్పట్లు పరిపించె
బొండు మల్లెలా విరులు - దండిగ పరిపించెను
పాన్పుపై పరిమలము2 - పన్నీరే సిల్కించెను" చివరికి
"కలుకొప్పులా విరులు - తన నేర్పు సేత జడలల్లెను
సిగ్గుపడి జానకి - సిరిసెమటలెక్కెను
అరటి పెత్రాలుకొన్ని - పిండివంటలు కొన్ని
నీలవర్ణుడు నీ స్వామి - వనిత విద్రించు"

అని పేరంటాలంటారు. ఇక పోతే రాముని సంగతి చూడండి.

"శ్రీరామ నీకు సిగ్గేలనయ్యా - యీవేల సీతను యేలుకోవయ్యా
నారిని చూసి నవ్వుకోవయ్యా- నాలుగు జాములకు
మేలుకోవయా"
అబ్బో మువ్వే సోబనం - ఆ లచ్చిదేవికి సోబనం3

అని శోభనపు పాట. ప్రౌఢకావ్యకర్తలు రాముని శోభనాన్ని మరచినా జానపదులుమాత్రం మరువలేదు అందుకే సీతారాములకు శోభనంచేసారు

సీత అలుక - అటాకోటములోను - అయోధ్యపట్నములోను4
అలిగొచ్చె శ్రీరాము - పెనుటూర్పు మరెను" సీత వివదు.

---

1. శృంగారించెను 2. పరిమళము 3. శోభనం 4. [illegible]

రాముడు....

"పువ్వుల్ల బంతితో – పూనిసిరి కొడితె
యెగిరెల్లి సీతమ్మ – యెమ్మాపై వాలె

అంత సీతమ్మ మూర్ఛపోయింది. చెలికత్తెలు శీటసీళ్ళు వేస్తె తేరుకున్న సీతమ్మ మామ కట్టించిన గాలి మేడలకు వెళుతుంది. లక్ష్మణుడు వచ్చి
"నట్టింట మన సీత నడకల్లు లేవు - అయినింట సీతమ్మ పోలికలు లేవు
యేదమ్మ సీతమ్మ - యెచ్చోటునున్నాది" అని అడిగిన
లక్ష్మణునితో సీతారాములమధ్య జరిగిన రగడను చిలకమ్మ చెప్పింది. లక్ష్మణుని మాటవలికారం చిలుక వెళ్ళి

''భూదేవి కూతురా - బుద్ధిగల సీత
లెగవమ్మ సీతమ్మ - యెల్లిపోదాము'' అని అంటుంది
"యీడిన దవికురులు1 – యిదలించి ముడిసి
జారిన దనికురులు – గయినా మిర్రించి2
అముందు సీతమ్మ – యెవకాల సిలకమ్మ"

కలసి వస్తారు. ఎంతైనా దంపతుల కలహం క్షణకాలం కదా! ఈఘట్టం జానపదుల అద్భుత సృష్టికి మచ్చుతునక.

<u>రాముని అలుక</u> :- నిత్యమూ పంసారములో వచ్చే చిటపటలకు ఈ గేయం అద్దం పడుతుంది. సీతారాములను తమలో ఇముడ్చుకున్న జానపదులు తమ గృహాంతర పంఘటనలను తమకు తెలియకుండా సీతారాములకూ సరిపెడతారు. ఇందు సీతమ్మ

"అత్త కంపరియకు3 - అరిపాదమొత్తి
మామ దశరదకు - మరి సేవసేసి'' పడక గదికి వస్తుంది

అలస్యానికి అగ్రహించిన రాముడు గదితలుపులు వేశాడు. తల్లివచ్చి చెప్పినా ససేమిరా వినడు. విసిగివేసారి అత్తాకోడళ్లు ఎవరిమేడకు వారు వెళతారు. సీత తన మంచం మీద మల్లెలు, ఒల్లెలు పరచి, పన్నీరుచిలికి తలుపువేసి.

"నా పెనిమిటి శ్రీరామ రాగానే - నా నాధ శ్రీరామ రాగానే
గాజుల్ల నా తలుపు - గల్లుసీడాలి" అని ఒట్టుపెట్టుకుంటుంది.

---

1. పీడిన దావికురులు 2. మొలకట్టు బిగించి 3. కౌసల్యకు

ప. సీతమ్మ [illegible] తగినట్టుగా
[illegible] ...లక్ష్మణుగారు
[illegible] [illegible]
కోపమొచ్చి వచ్చాడు కొట్టేను దెబ్బ
[illegible] [illegible]

అని మాటలు, [illegible] సీతల్లో సీతజాడ [illegible] [illegible] అని పాడుతుంది.
ఇది ఇందలి కథ.

పట్టాభిషేక భంగం: రాముని చూసి కన్నెర్ర మందర కైక దుర్బోధ చేయటం, తక్కువ కాలం వల్ల భరతునకు పట్టం కట్టే వాదం, రామునకు పధ్నాలుగేళ్ళ అరణ్యవాసం ఇప్పించమని దశరథుని కోరుతుంది కైక. దశరథుడు మాటవల్ల కాదని, రాముని అరణ్యమునకు పంపడం ఇష్టం లేక ఓపలేడు. అంత రాముడు వారిద్దరి మధ్య [illegible] తండ్రి మాట కొరకు అరణ్యానికి వెళతాడు. భరతుడు ఆసమయంలో అక్కడ లేడు. కాని ఈ గేయములో భరతుడు అప్పుడు అక్కడ ఉన్నట్లు, [illegible] రాజ్యాన్ని ఏలమని చెప్పినట్లు; భరతుడు పెద్దవాడే ముందు రాజ్యానికి అర్హుడని చెప్పినట్లు చెప్పబడింది.

"అమ్మో కౌసల్యమ్మ - అమ్మ [illegible]
తమ్ముడు భరతునికి - [illegible]
శ్రీరాము [illegible] - [illegible]
రావయ్యా తమ్ముడ - తమ్ముడి భరతుడా
ఆమాటలిన్నాడు - [illegible]
అన్నో [illegible] - అన్న శ్రీరాముడా
నువు పెద్దవాడవు - ముందేలవయ్యా"

అడవి ప్రయాణం: [illegible] [illegible]
[illegible] [illegible]

---

1. అయిగు [illegible]

పట్టాబట్టలు చుట్టి - నారాబట్టలు కట్టి
అరణ్యం1 లోనికి యెళ్ళబోతున్నారు

ఇందు సీతమ్మ వెనుక భాగంలో ఉన్నట్లుంది. ఇది జానపదుల సొంతం. వాల్మీకంలో

"అగ్రతః ప్రయయౌ రామస్సీతా మధ్యే సుమధ్యమా
పృష్ఠతస్తు ధనుష్పాణిర్లక్ష్మణో ఒనుజగామహ"2

అని ఉంది. రంగనాథ రామాయణములో "ముందట కూర్మి తమ్ముడు వెన్క నాను సుందరి నడుమనక్క మాపట్టు కదలి"3 అని చెప్పబడింది.

రావణుడు చెల్లెలు - రణముప్పనాతి
బలమాయ మారీచుతో - మరులుకున్నాది
మరులుకున్న ముప్పనాతి - మునిని గన్నాది
అయెదురు పొదలోని - పొంచిగానుంది
లోపలో ఆ పొదా - జరిగి ఉన్నాది
జరిగినా పొదను - కత్తితో నరికె....
యేటుతో వాలూను - యిక సెల్లిపోనాదు
వాలన్న రాముడు - వద్దకెళ్లేదు
అన్నోరె మాయన్న - అన్నా రాగవులు
యెదురు పొదలాలుడ్ని - వేసు చంపినాను"

అని జరిగిన సంగతి వినిపిస్తాడు. శూర్పణఖ భర్త విద్యుజ్జిహ్వుడు అని ప్రసిద్ధి. ప్రాకృత వాఙ్మయంలో ఖరదూషణుడనే ఒక విద్యాధర రాజకుమారుడు రావణుని చెల్లెలు చంద్రనఖను పెళ్ళాడాడట4 కాని జానపదులు మారీచుని శూర్పణఖ మగనిగా మార్చేరు. కారణం ఆచార ప్రకారం మేనమామను పెళ్ళాడడం సబబు కనక. ఇక వాలుడి సంగతి రంగనాథ రామాయణంలో

"బిలసిల్లు నొక గొప్ప వెదురు జొంపంబు - వలసి ఖండింప తన్మధ్య భాగమున

---

1. అరణ్యం 2. వాల్మీకి రామాయణము అరణ్య. 12.1
3. రంగనాథ రామాయణము అయో. పు [illegible]
4. "ప్రాకృత వాఙ్మయంలో రామకథ" [illegible] 1978

[illegible]

[illegible]

.... తన అన్న కెర గద్గద కంఠముతో¹ అని పాడి దారికడ్డగ కాద ఉండదని పేర జానపదుల కల్పన. "కందమూల ఫలాలు తెమ్మని దెప్పు తను పంపెంద కనకుల తరలెనుతో"² వచ్చినట్లు చెట్లెక్కి చెప్పుకుండా "వాలన్న రాముడు వద్ద కెళ్లేను" అన్నట్లు ఇళ్లమున్నావు ఇట్టి చూడగా లక్ష్మణుడు కందమూలాదుల కోసం వచ్చి, భగ్నాశ్రమమగావి, వనమును పరీక్షించగా కొనినట్లు తెలుస్తుంది. ఇందుదేనికి ఏది మూలమో నిర్ణయించలేము.

శూర్పణఖ భంగపాటు : కోరుకు మరచావి దుఃఖించి ప్రతీకారం కోపం వచ్చి రామ లక్ష్మణులను చూసి, మరులుకొంటుంది శూర్పణఖ. రాముడు తమ్ముని వద్దకు వెళ్ళమంటాడు. అంతవరకూ జరిగిన కథ వర్ణన మపరిచితమే. లక్ష్మణుని వద్దకు వెళ్ళడానికి రాముడే పంపించ నట్లు అవమానాలు అడుగుతాది శూర్పణఖ ఇందు ఇలా —

పెళ్ళివాడామని - యేమి అవపులు
యెనకెట్టి మప్పవాని - నిలబడ్డావి
యెన్ను మీద అవమానాలు - మరి రాస్తాడు.

ఇది జానపదుల పింత సృష్టి. బహుశ సీతాపహరణం సందర్భములో వర్ణకాలవద్ద రంగనాథ రామాయణంలో లక్ష్మణునిచే గీయబడిన గీతలను జానపదులు ఇక్కడ రామునిచే శూర్పణఖ వెన్నుమీద గీయించారను కుంటాము. జానపదుల గడుసు లోకదృష్టికి ఉదాహరణ కాగలదు.

సీతాపహరణం : శూర్పణఖ మొరాలించి, సీత అందచందాలువిని సీతాపహరణం కోసం రావణుడు చేసిన పన్నాగం అందరకు తెలిసిన విషయమే. "వామేన సీతాం పద్మాక్షీం మూర్ధజేషు కరేణ సః, ఊర్వోస్తు దక్షిణేనైవ పరిజగ్రాహ పాణినా"³ అని వాల్మీకం. కాని జానపదులు "నన్ను ముట్టకు పో పో ఏ సిరుమ పెలిపోరా" అని సీతాదేవి నోట పలికించారు. కాబట్టి రావణుడు భూమిని పెకలించి సీతామాతను పట్టుకు

1. రంగనాథ రామాయణము పు. 184
2. పైది పు. 124
3 వాల్మీకి రామాయణము. అరణ్య. 49 - 17, 18

పోయి [illegible] తేక

[illegible] తస్మాదుత్సృజ్య రామోఽపి తేలయిత్వా రథే క్షిప్త్వా

యయౌ [illegible] 1 . అ. రా. అ. ౭ [illegible]

[illegible]

[illegible] తెలుస్తుంది.

"[illegible]" "[illegible]

[illegible]

[illegible] గూడ [illegible]

[illegible] 2౦ [illegible] సీతాదేవి

యొక్క [illegible] నారదుని ద్వారా విన్నట్లుందంటే [illegible]

[illegible] రాముడే దండకారణ్యంలో [illegible] పుష్పక విమానంలో

వస్తూ సీతాదేవిని చూచి ఆమె అందానికి వ్యామోహితుడయినట్లు

తెలుస్తుంది4 సీతాపహరణ విషయంలో [illegible]

[illegible] లాలున్నప్పటికీ [illegible] రథంలో పెట్టి ఎత్తుకుపోవడం

అన్న అధ్యాత్మ రామాయణాంతర్గతం మూలం కావచ్చు.

సీతా విలాపం : భర్తృవియోగంతో అశోకవనంలో విలపిస్తున్న సీత

కథను ఒక మునివద్ద.

"యెవ్వరమ్మా మీరు శ్రీరామ స్మరణ

పేరోలి వనమ్ములో యెందుకున్నారు

ఏ [illegible]

[illegible]

[illegible]

"[illegible]" అని [illegible]

[illegible]

[illegible]

---

1. అధ్యాత్మ రామాయణము. అరణ్య [illegible]
2. తెలుగు సాహిత్యము : రా[illegible]
3. రామాయణ సమీక్ష పు. 51
4. రామాయణ సమీక్ష పు. 52

"పతివిడిచి గతియుండుట బ్రెమ్మ రావె
అయోధ్య పట్నంలో అరయ రాత్రింబు రోక
అశోక వనములో హాన్యాయేమి"

అని విలపిస్తుంది.

ఇందలి ఊరూ, పేరూ లేని ముని యెవరో తెలియదు. ఇంత చిట్టుటు సంఘట్టం ఏ రామాయణంలోను ఉన్నట్లు కనబడదం లేదు సరికదా, వినబడదం కూడా లేదు. ఇది కేవలం జానపదుల సృష్టి.

<u>మండోదరి కల</u> : వాల్మీకి యాది సంస్కృత రామాయణాలలోను, రంగనాథ రామాయణాది తెలుగు కావ్యాలలోను త్రిజట స్వప్నం, మండోదరి హితోపదేశం కనబడుతున్నవి. కాని మండోదరి కల కనిపించదు. బహుశా త్రిజటా స్వప్నాన్ని సుపరిచిత పాత్ర అయిన మండోదరికి అంటుగట్టేరనుకుంటాను.

ఇందు మండోదరి తాను కలగన్నానని రావణునితో చెప్పుతుంది. అప్పుడు రావణుడు

"ఏమి కలగంటివి - యెలది[1] రో మండోదరి
ఏమి సుఖమని గంటివి - పెత్రివంశపు వాని[2]
చెల్లెనని[3] గంటివా - చేడి దక్కెనని గంటివా
మద్రివంశపువారు - మల్లెనని గంటివా
మగువ దక్కెనని గంటివా - రాముల బలమంత
రాలేనని గంటివా - రమణి దక్కెనని గంటివా"

అని అడుగుతాడు. అంత మండోదరి

పెత్రివంశపువారు - చెల్లెనని కాదయా
చేడి దక్కను కాదయా - చేతిలో ముందేటి
నాంపైన కదియాలు - చెల్లెనని కలగంటిని
మెళ్లో ముందేటి - మంగళసూత్రము
పెరిగెనని - కలగంటిని
యింటిరెనుగుల ఉన్న - వాంటి పంటం మేర
వారిగెనని కలగంటిని - యీరకుణ్ణనవ్వుడు[4]

---

1. చెలి
2. రఘువంశపువారు
3. చెల్లిపోయెను
4. ఈ మధ్యాహ్నపువు

ఆ యుద్ధ భూమిలో - యుద్ధమని కలగంటివి
[illegible] - వస్త్రాభిషేకంబు
కట్టిరని కలగంటివా అని స్వప్న విషయాలన్ని వివరిస్తుంది.

త్రిజటా స్వప్నంలోలా ఇందులో కూడా రావణుని నాశనమే ద్యోతక మవడం గమనార్హం.

ఆంజనేయుని సీతాన్వేషణం : లంకలో ప్రవేశించిన ఆంజనేయుడు ఆ ప్రియూరి వద్ద సీత జాడ కనుగొంటాడు. ఇది ప్రసిద్ధ రామాయణాలలోని కథ. కాని ప్రస్తుత గేయంలో ఆంజనేయుడు సీత ఉనికి కానక తెల్లబోయినట్లు కనిపిస్తుంది ఆడవాళ్ళు చెప్పే పాటల్లో. వెళ్ళి పిల్లలను కరడ తెస్తాడు. అక్కడ ఉన్న చెట్టుపై పొంచి ఉంటాడు. తర్వాత

యేమూరాముని - ఏక యింటి కోడల్లు
యేధూ దొంతులు పట్టి - పిలకొచ్చారు
ఇరదాని పీలూను - యేకమయ్యన్నాయి
అందులో శోకదోయి1 - యేమూరి సెప్పేను
కద్దూకొంపము తని2 - మాయా రావణ బెన్కు
యిరపై సేకులున్నాయని - యిరగబడుతున్నారు
పది సిరములున్నాయని3 - పగలబడుతున్నారు
అయిదోళ్ళ పూరణం4 - యేలిన వారేమి
దశరాథా కొడుకు - శ్రీరాము వార్త
పల్లి వనములోన - పెరలు ఉంచున్నారు
దాని పొను తగిని - సీలూపోయాయన్న
ఆరాగ గాయాలు - పూసాలారారు

ఇందు స్త్రీలు సీత ఉనికి తెలుసుకోవడం కోసం ఎక్కువగా పాటను పాడుతూ, గొంతులు తిప్పడానికి ఇష్టపడి ఇలా చేశారు. గుట్టు [illegible] కేవల రంగులు [illegible] ఇక్కడి ఆడవాళ్ళ కోరిక తెలుస్తాయన్నదానికి ఉదాహరణంగా ఉంది ఈ గేయం.

1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]

ప్రసిద్ధ రామాయణాల్లో సీత కామకుంటువు, ముందు కలిగిన మూర్ఛ నొందిన తర్వాత నమ్మకముంది. అంతే! అగ్నిలో రాముడే అమెను ఎక్కించి నమ్మడు. కాని ప్రస్తుత గేయంలో ఉంగరాన్ని ఇచ్చి నప్పటికీ నమ్మకపోయిన సీతాదేవి నమ్మక తన పెళ్ళినాటి వేదాలు, రాముని శంఖు చక్రాలు బ్రహ్మ వద్దనున్నాయి. అప్పుంగా రాముని బంటునైతే తెచ్చిస్తుంది వాటిని తెమ్మంటుంది. సీతకు నమ్మకం కలిగిం చటం కోసం హనుమంతుడు వాటిని తెస్తాడు.

"నమ్మ నమ్మను పోర - నే అంటా రావ్వనుడ
మా అంటా మారుతుల - నేను కానగలేను
నా పెళ్ళినాటి వేదములు - బ్రహ్మ కాడున్నాయి
నా పెళ్ళినాడుండు - శ్రీరామచంద్రులిందు
శంఖచక్రాలు ... - బ్రహ్మకాడున్నాయి
అప్పుంగ రాముల ... - బంటునైతే నీవు
ఏ రెండు పాదాలు - నా వద్దనుండాలి
ఆ బ్రహ్మ పురంబు - పెరిగి పోవాలి
అతడే రాముని - యింక తలచుకున్నాడు
పెరిగినాడా - బ్రహ్మ పురమునకు"

బ్రహ్మ పట్టణం వెళ్ళి శంఖ, చక్రాలు సీతాదేవికి నమ్మకం కలిగించడం కోసం తెచ్చి ఇస్తాడు. వాయు కుమారుని బలపరాక్రమాలకు ఇది చక్కని ఉదాహరణంతో కూడిన అవాల్మీకం.

ఊర్మిళాదేవి నిద్ర :- వాల్మీకి రామాయణ కావ్యకర్తలు ఉత్తమమైన ఊర్మిళ సంగతి చెప్పటం మరచినారు. ఆ లోపాన్ని మన జానపదులు తీర్చడం కోసం "ఊర్మిళాదేవి నిద్ర" అన్న గేయాన్ని సృష్టించారు. చెప్పాలంటే ఈ ఇల్లాలు గురించి జానపదులకు తెలిసినంతగా శిష్టసాహిత్య సృష్టికర్తలకు కూడా తెలియదేమో. అరణ్యవాసానంతరం సీతారాముడు అయోధ్యలో కొలువు తీర్చి యున్నాడు. అప్పుడు అన్నగారి ఆజ్ఞ ప్రకారం తన సతి ఊర్మిళాదేవి వద్దకు లక్ష్మణుడు వెళతాడు.

"యెవ్వరవు సరసమాడుటకు - అంతఃపురానికి వచ్చెదవు" అని నిద్రలేచిన ఊర్మిళాదేవి అంటుంది.

[illegible]

అని లక్ష్మణుడు పొరపడుతాడు. అంతలో తుమ్మెదలుగల మేల్కొని ఊర్మిళాదేవి

"వెండి పెంపులలోని నిద్రావతి ఉదకంబు పోయునప్పుడు
నడుగు నడుగున నిద్రావతి పాదాలు కడుగునప్పుడు
యీ దిన తన కురులు నిద్రావతి పెదలు పట్టునప్పుడు
నువ్వు లేని యేటలో నా స్వామి కురులు యెవ్వరి కోసం
దూది నరుపూలిపుడు నిద్రవతి పెదలు పట్టూ నిపుడు
నువ్వు లేని యేటలో నా స్వామి నరుపు లెవ్వరికోసం
మన మల్లె తోటలో నిద్రావతి పూల పూయునిప్పుడు
నువ్వు లేని యేటలో నా స్వామి పువ్వు లెవ్వరికోసమో"

అని అంటుంది. ఈ విధంగా ఊర్మిళ అంధ్రావనిలో ఆదర్శ వనితగా, వనితాలోకానికే తలలో నాల్కగా నిలిచింది. 'సాకేత్' అన్న హిందీ రామాయణంలో శ్రీ మైథిలీ శరణ్ గుప్తగారు ఊర్మిళ తపస్సు త్యాగాలను ఎంతో చక్కగా వర్ణించిరని వారి కావ్యములో "ఊర్మిళాదేవే నాయిక అని తెలుస్తుంది.1

సీతనడవిలోకి పంపడం :- లోకాపవాదానికి జడిసిన రాముడు సీతాదేవిని అడవిలో విడిచి రమ్మనడం, లక్ష్మణుడు అన్నగారి ఆజ్ఞ ప్రకారం సీతమ్మ గారితో, ఆమె వనాలను చూడాలని కోరిన కోరికను తన అన్న అనుమతించాడని నమ్మ పెట్టి అడవికి తీసుకొని వెళ్ళి, అక్కడ అన్నగారి అభిమతాన్ని లక్ష్మణుడు చెప్పి, దుఃఖించి, సీతను విడవడం ప్రసిద్ధ రామాయణాంతర్గత కథనం. అయితే ఇందుమాత్రం రాముడలా విడిచి పెట్టుకోలేడు. సీత బ్రతికి ఉంటే తనకు తలవంపులని కాలోలు అమెను చంపి ఆనవాలు తెమ్మంటాడు. చంపడానికిష్టపడని లక్ష్మణుడు నిద్రపోతున్న సీత కడ

ఆ రాం సరాత్రము — రాని అధ్వాన
ఆ రాం సరాత్రము — కొమ్మకే కట్టి
యెల్లి పోతున్నాడు — రాజ అన్యాయ

1. Maithilisharan Gupta has tactfully woven almost the whole story of Ramayana around Urmila in the Saketa Ramayana Samiksha. P-29

"అంత మార్పుతో ఈ వింత అధిభట్లవారి రచనలో ఇలా ... అన్న లక్ష్మ ణుని నెడు ముఖతః తెల్పకాలికస్పదక లక్ష్మణుడు ఒక ... చూడకుండ అమెకెంగున జారవిడిచి అయోధ్యకు తిరిగి వెళ్ళడం మరొక మార్పు" కనిపిస్తుందని తెలుస్తుంది.1

అంతటు నిద్రనుండి మేల్కొన్న సీత కోకిస్తుండడం వల్ల లక్ష్మ ణుడు తిరిగి వచ్చి -

"వదినో లె మా వదిన - వల్లమలదేవి2
నిన్ను ఐంపానములు - నన్ను తెమ్మ న్నాడు" అని

చెప్పుతాడు. సీత చంపమంటుంది. చంపకపోతే ఒట్టు పెడతానంటుంది.

"అప్పుడే లచ్చాన - తమనంబుట్టి
అసీనరికినాడు - రాజా లచ్చాన
అసీనరికిన కత్తి - అకానమడ్డె
నూసి నరికిన కత్తి - బూదేవి అడ్డె
సీతమ్మ మెడలోన - తీగాయి మెరిసె
అప్పుడేమీ పనులు - రాజా లచ్చాన
వదిన పాదాలుమీద - వొదిగిపోనాడు
పాదాల మర్దిని3 - పట్టి యెత్తింది"

తర్వాత లక్ష్మణుడు సీతమ్మ మాట ప్రకారం వేగిన వృక్షము రక్తాన్ని దొన్నెలో పట్టి అన్నకు ఆనవాలుగా చూపిస్తాడు.

వాల్మీకాశ్రమములో సీత ప్రసవించడం :- అడవిలో విడువబడ్డ సీతను చూసి తన ఆశ్రమానికి తీసుకొని వస్తాడు మహర్షి వాల్మీకి. ఆ మహ్మా రుదయావ ల వ కు మా రు లు ఉదయించుతాడు. ఇక్కడిలా వుండగా సీతమ్మ వారు అడవిలో కాను విడువబడే సమయంలో లక్ష్మణునితో అన్న మాదిరిగానే అక్కడయోధ్యానగరంలో వెత్తురు వాన కురుస్తుంది. అంత రాముడు లక్ష్మణుని పిలిచి -

"తమ్ముడా తమ్ముడ - తన యొనక నువ్వు
పుట్టిక్క సినోడ - బుద్ధులకు పెద్ద
మాకు బుద్ధులు పెప్పు - మా అప్పు మన్న

---

1. తెలుగు హరికథా సర్వస్వం - పు. 238 2. వల్లభుల 3. మరది

యెన్నడు రక్తాల - వానలెరుగాము
నీకు తెలియని - మూడు లోకాల లేవు
యేమిటో కార్నాలు - సెప్పమంటాడు"

ఇలా అడుగగానే సమాధానంగా లక్ష్మణుడు -

"మన పొరి బాగార్లు - యేమి జరిగేను
మగ పుత్రుడు మన - యింట జలిమించినాడు
అందుచే రక్తాల - వానల్లు కురిసే"

అని మాట పలుకుతాను. జానపదుల తెలివికి వెలితిలేని ప్రసిద్ధి.

ఒరియా భాషలో గల కొన్ని రామాయణాలలో సీతాదేవి కుమార్తెలు కూడా వున్నట్లు స్థల పురాణాలబట్టి తెలుస్తుంది2.

<u>కప్పుకు మొక్కడం</u> :- ప్రసవానంతరం, సీతమ్మ ఆచారం ప్రకారం కప్పుకు మొక్కడానికి బయలుదేరుతుంది. దారిలో కోతులకు బుద్ధి చెప్పబోయి తానే తెలుసుకుంటుంది. ఇది కథ.

"అడవిలో అమ్మయ్య - సుతులు మరి గన్నాది
కల్లాలేని మునినాదు - కాపు ఉంచేను
కప్పాకి మొక్కంగ3 - యెల్లింది అమ్మయ్య"

---

1. జన్మించినాడు

2. రామ లక్ష్మణులు నాగపాశ బద్ధులు కావడం విన్న సీతాదేవి దుఃఖించింది. ఆమెకు దుఃఖకారణమున రెండు కళ్లనుండి రెండు కన్నీటి చుక్కలు జారి ఇద్దరు బాళలుగా మారి తల్లి మనోగత మెరిగి యుద్ధరంగానికి వెళ్ళిరి. అప్పటికే నాగ పాశము నుండి విముక్తి పొందిన రామ లక్ష్మణులను గాంచి తల్లి అయిన సీతామాతతో ఆ వార్త తెలిపి సంతోషం కలిగించిరి. తల్లి ఆశీస్సులు పొంది ఒక కొండపై వెలసిరి. వారి పేర్లే తరా తారిణులు. వారి కారణంగా ఆ పర్వతానికి తరాతారిణి అని ప్రసిద్ధి ఏర్పడింది. ఈ పర్వతం బరంపురానికి సమీపంలో గల ఛత్రపురం వద్ద కలదు.

3. కప్పవలె తమతమ బిడ్డలు గంతులు వేయాలని కప్పకు బాలింతలచే మొక్కిస్తారట. విజానికిదులోని గుట్టు మట్టుల్ని విపులీకరించి చెప్పాలంటే తల్లిదనం కలిగించడం కోసం కప్పకు మొక్కుతారు.

రిలో కోతులు తమతమ పిల్లలను పట్టుకొని కొమ్మ కొమ్మకు
గాటడం చూసి పిల్లలు జారిపడితే ఏం చేస్తారని సీతాదేవి మందలిస్తుంది
ంతకు ఆ కోతులు

"కల్లాలేని మునివాడు - కాపు ఉంచేవు
యామురగ మొచ్చిన - ఎత్తి కెరిపోతేను
యెవ్వరని చూసేవె - ఎర్రి సీతమ్మ"

అని తిరిగి బుద్ధి చెప్తాయి. అంత సీతమ్మ

కోతికున్న బుద్ధి - నాకు మరి లేదు" అని వెంటనే వెళ్ళి
"తండ్రికి చెప్పాక - తాలూవెత్తింది
తాయివద్దకు మారి - యా తల్లి యేల్లెనా
డాకింది యా తల్లి - కోక నాటింది
రాయి కిందరి కప్ప - రాస మండోదరి
చెంగు చెంగున దాటి - ఒడ్డూ కొచ్చేను

---

3. జలచరమైన కప్ప వర్షానికి, వంశాభివృద్ధికి ప్రతీకగా ప్రాచీనులు భావించారు. కప్పలు దయతలిస్తే వర్షాలుపడడం,పంటలు విస్తారంగా పండడం, సంతానం కలగడం సంభవిస్తుందని నమ్మకం. కప్ప కడుపువంటి కడుపు తమ తమ శిశువులు కలిగి ఉండాలని కూడా కప్పకు మొక్కుతారు. ఎందుకంటే కప్పవలె పొట్ట కలవారు ధన వంతులౌతారని సాముద్రిక శాస్త్రం చెపుతుంది.
ఇంకా చెప్పాలంటే మండోదరి కప్ప అని చెపుతారు మన పెద్దలు. కాబట్టి ఆమెవలె చిరకాలం సుమంగళిగా ఉండాలనికాబోలు 'కప్పకు మొక్కడం' అనే కార్యక్రమంలో పసుపు కుంకాలిస్తారు. కప్పకు మొక్కడమనేది ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతోపిలువబడుతుంది ప్రకాశం, గుంటూరు మండలాలలో బావికి వెళ్ళడం అంటారు. అనంతపురం పరిసరాలలో 'గంగమ్మను చేయడం' అంటారు. ఎక్క డెలా పిలువబడ్డా ప్రసవించిన తర్వాత నిర్ణీత దినానంతరం ఈ కార్యకలాపం జరుగుతుందనడంలో వాగ్వివాదాలు లేవు. వాస్తవంగా చెప్పాలంటే జలానికి, జలచరమైన కప్పకు జరిగే ఈ పూజావిధానం వల్ల అయా తల్లీ బిడ్డలకు ఏటి దోషం, ఏటి గండం, కలగకూడదని కాబోలు బహుశా ఈ విధంగా చేస్తారు.

దూసి, దోసెడు పసుపు - కానే పూసింది
కల్లాకండామైన - కాటుక పెట్టింది
బొమల కండామైన - బొట్టు పెట్టింది
దరిమీద యీ కుండ - మురికాని నాది
ముడుకుమీద యీ కుండ - సిరుపాని నాది"

ఇటువంటి అనల్ప కల్పనా వైవిధ్యాలు జనపదాలలో కోకొల్లలు

కుశుడు పుట్టడం :- కప్పకు మొక్కడానికి వెళ్ళిన సీత కొడుకు చెప్పగా తెలిపోంది తిరిగి వచ్చి కొందరిలో మహర్షితో చెప్పక, చెయ్యక బిడ్డను ఎత్తుకొని వాని వద్దకు కప్పకు మొక్కడానికి వెళుతుంది. అటు సీత కొడుకుని తీసుకొని వెళ్ళగానే ఇటు వాల్మీకి మహర్షి

"తడిపి తడిపి జోల - మరి మాసినాడు
యెక్కడ బాలుండు - జాడలే లేవు
తుల్లిపడి వాల్మీకి - గొల్లు మన్నాడు
గుండె జల్లుమని - గుడుగొడికినాయి (కాలు)
[1]జలిపించి యీబూది - ధరణిపై జల్లి
అప్పుడే కుశదర్భ - రేకు పుట్టింది
కండించి తుండించి - జోల లేసాడు
[2]యెప్పనా బాలుడే - యేరు పడ్డాడు
అప్పుడే జోల - వూపుతున్నాడు" సీతమ్మ తిరిగివచ్చి
"అవుతంది వాల్మీకి - అవునంతటోలు
నా బాల నా వద్ద - మరే వున్నాడు
యెవరి బాలను తెచ్చి - జోల లేసావు
వోసింత శోకించి - వాల్మీకి గురువు
యిన్నావు సీతమ్మ - యీ వర్తనాలు
వరమల్ల పుట్టేడు - వరపుత్రయీాడు
కుడిసెంకనూ పాలు - కుశరాజుకెట్టు
ఎడమసెంకనూ పాలు - లవరాజుకెట్టు

1. జపియించి 2. యెప్పటివలె

వాక్కు చెల్లిన కార్యం - నెగ్గదన్నారు
ఒంటి కఱ్ఱ అగ్గి - ఎలగదన్నారు
పేరుకో యిద్దర్ని - పెంచమంటారు"

ఖంచమింది ఇలాంటి కథ లంకలో కూడా ప్రచారంలో ఉందట. అది కూడా జానపదగాథేనట. ఆశ్రమంలో విడువబడ్డ సీత వలమిగ (వాల్మీకి) ఋషిచేత ఆశ్రయమివ్వబడి బిడ్డను కన్నది సీత ఆశ్రమంలో లేనప్పుడు ఒక నాడు బిడ్డ కింద పడ్డాడు. ముని ఆ బిడ్డను కానక మంత్రం పై పద్మాన్ని వేస్తే అది బిడ్డగా మారింది. సీత వచ్చి మంచం మీద బిడ్డకు పాలిచ్చింది మంచం క్రింద బిడ్డ గుర్కవట్టాడు. ఆ బిడ్డ సంగతి ఋషి అడిగింది. జరిగింది అతడు చెప్పినా సీత నమ్మ లేదు. తన మహత్తు చూపుటకోసం దర్భపుల్లను బిడ్డగా పుట్టించాడు.1 వాళ్ళ పేర్లు కందవిందు, మల, క్రిస్త్రలట. ఈ ఘట్టానికి, ప్రాకృత ఘట్టానికి అంతగా తేడా లేదు. అక్కడ మంత్రం, ఇక్కడ జోల అక్కడ ముగ్గురు బిడ్డలు, ఇక్కడ ఇద్దరు బిడ్డలు. దీనికి కారణం బహుశ మన గాథలోని సీత అంత అమాయకురాలు కాబట్టి పెద్దవాడు, పూజ్యుడు అయిన వాల్మీకి మాట నమ్మింది. సింహళ దేశపు రామాయణ గాథలలోని సీత గడుసు ఖరశి కాబట్టి వలమిగమాట నమ్మ లేదు. అందువల్ల మూడవవాడు పుట్టగ తప్పలేదు.

<u>లవ, కుశలు అయోధ్యకు రావటం</u> :- లవకుశలు విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత రామాయణాన్ని పారాయణ చేయటానికి అయోధ్యకు వచ్చినట్లు ప్రతీతి కాని ప్రాకృత గేయంలో లవకుశలు అశ్వాల మీద వచ్చి అయోధ్యకు సమీపానగల పూల వనంలో ఉండగా అయోధ్యా ధిపునకు అవశకునాలు యెదురవ్వడం వల్ల తత్కారణములను తెలుసు కొని రమ్మనగా లక్ష్మణుడు...

---

1 రాముడికి సీత యేమవుతుంది. పుట 57

"అప్పుడల వనములకు - వెల్లుతున్నారు
ఆ చిన్న బాలల్నే - కన్నులే చూసి
సీతమ్మ పుత్రులు - చిన్న రాజులు
అలనాడు వదినావి - అడివిలో విడిసేము.
పుత్రుల్ని గని - ఆ పుత్రుల్ని పెంచి
వరదచ్చి, వయిన్నోళ్ళ - పూంపించినాది"

అని గుర్తించి. చూడ్డానికి చిన్న బాల్యంలోనే రూపం పున్న వాళ్ళు వచ్చారని రామునితో చెప్తున్నాడు. రాముడు ఆయాస - అశ్వం యొక్క ముడుటు కట్టి విడిచిపెడతాడు. అశ్వం వెళ్ళినాది. లక్ష్మణుడు అశ్వానికి ఎదురేగి,

యెవ్వరమకున్నారు - నే తెలిసి లేద
సీతమ్మ పుత్రులు - చిన్న రాజులు
మాయత్ని తొడుకాలు ! చాల రోజులు
అలనాడు వదినను - అడవిలో విడిసేము
పుచ్చి స్తాలికి గాక - పుత్రుల్ని గని
ఈ చిన్న బాలలకే - యింత మప్పంకు
ఎర్మ మొలిపించి - డోలు మోయించి
నీ సిరును తీయించి - కోటపై గట్టిస్తా"

అంటాడు. ఇది జానపదుల కల్పన.

ఈ విధంగా రామాయణ కథలో అనేక అవాల్మీకాలు తలెత్తాయి. అవన్నీ ముందు చెప్పుకున్నట్లు హరికథా దాసులు వివిధ స్థళ్లను పురాణ ప్రవచనాలకు పోవడం కావడం వల్లను, వీధి నాటకాలను చూడడం వల్లను జానపదులలో ఇలాంటి అవాల్మీకాలయిన గాథలు వ్యాపించి వుండాలి. లేక జానపదులలో పరిమిత వ్యాప్తిలో వుండి దేశి కథావక్తృ చిత్తులు; వ్యక్తిగత వేష భాషా ప్రియులు అయిన కవులైనా కావడం వల్ల

శిష్ట సాహిత్యంలో చోటు చేసుకొని వుండాలి. ఈ అంశాన్ని గూర్చి ఇదమిత్థమని నిర్ధారించడం శక్యంగాదు. ఈ సందర్భంలో శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అభిప్రాయాన్ని ఉద్దరించడం సముచితం. ఈ రామాయణమునకు విశిష్టత నాపాదించిన అంశములు మూలభిన్న కథాకల్పనలు ఆ గాథలు రామకథా ప్రస్తావము గల పద్మ పురాణాదులలో గాని, నవవిధ రామాయణములలో గాని యుండిన నుండవచ్చును. అందుగాక కొని ఆ పురాణములన్నిటిని వెదకి, గాలించి, ఏర్చి ఇందు పూర్చుకొనెనని చెప్పుట కష్టము ఆ కథలన్నియు ఏ మార్గముననో, ఏనాడో ఆంధ్ర ప్రజల చెవులబడి వారినోట పదములుగా, పాటలుగా, కీర్తనలుగా నలిగి సంఘమున వేరు నాటుకొని పోయి యుండును.[1] కాబట్టి ప్రసిద్ధ రామాయణాలలో ఉన్నట్టి వాల్మీకం కన్నా భేదించిన ఘట్టాలు ఆయా కవుల స్వాంతం కాదని చెప్పడానికి తావుంది. గ్రామ్యులాటల వల్లను, హరిదాసుల వల్లను, మత ప్రచారకుల వల్లను, పౌరాణికుల వల్లను లేక నిత్యము నూతనత్వాన్ని అభిలషించే పాఠకుల కోసం కవులు చేసిన కల్పనల వల్లనూ- జానపద గాథలలోని పై అవాల్మీక ఘట్టాలు సృజితమై వ్యాప్తిపొంది జానపదులలో చిలవలు, పలవలుగా చిగిర్చి యుండవచ్చు. లేక జానపదులలో మిక్కలి ప్రచారములో వున్న అవాల్మీకీయాలయిన ఘట్టాలను తమ కావ్య రామణీయకం కోసంగాని కొత్త విషయాన్ని చెప్పాలని కోరికతోగాని లేక తమకావ్య ప్రతిష్ట కోసంగాని ఆయా కవులు స్వీకరించి వుండవచ్చు. ఏది యేమైనప్పటికి ఇప్పట్టున ఫలానా అని నిర్ణయించడం వడిపడని సంగతి.

---

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర పు 173

గేయాల విశిష్టత

(సాంఘిక జీవనం)

'దేశమైనా చూడు అథవా కోశమైనా చూడు' అన్నారు విజ్ఞులు దేశాన్ని, కోశాన్ని చూడటానికి బదులు ఒక్కసారి జానపద గేయ సాహిత్యాన్ని చూడడం మంచిదంటాను నేను. దేశాన్ని చూడడం వల్ల అవగతమయ్యే జాతి జీవనం, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాల సంపత్తి, కోశాన్ని చూడడంవల్ల కలిగే భాషాజ్ఞానం ఈ జానపద గేయ సాహిత్యం వల్లను లభిస్తుందనడంలో సుంతయినా వింతలేదు సరి కదా ఎంతైనా సమంజసం కూడా. కారణం జానపద గేయసాహిత్యం సాధారణ జీవుల కరుణామయ గాథా సమన్వితమై, జనుల స్థితి గతులకూ కట్టుబొట్టూ మున్నగు ఆహార వ్యవహారాలకూ తరగని గని కావడం. అంతే కాదు ఆటపాటలకూ, విజ్ఞాన వినోదాలకూ విపణి వీధికావడమూ మత విశ్వాసాలకూ, వ్యక్తిగత చిత్తవృత్తులకూ, ప్రకృతి శోభకూ పరవళ్ళకూ పట్టుకొమ్మ కావడమూను. ఈ గేయాలకు ప్రజల నిత్య సత్యమైన జీవన విధానాన్ని అలముకొనే శక్తి మిక్కిలి ఎక్కువ. అందుకు నిదర్శనం తదంతర్గత వస్తువు సామాన్య జన సుపరిచితం కావడం. అందుచేత సామాజిక జీవన చరిత్ర ప్రతిబింబిస్తుంది. డా॥ ఎస్ గంగప్ప గారన్నట్లు "నిసర్గ మనోజ్ఞమై, సహజ సుందరమైన కవితా పాటవం గల తెలుగు జానపద సాహిత్యం మన జాతికి ప్రతిబింబం. ఎన్నటికీ తరిగిపోని కాణాచి. అనంత విజ్ఞాన వినోదాలకు ఆటపట్టు. పల్లెపట్టుల అమాయక జీవితాల్లోని వివిధ విషయాల వ్యక్తీకరణకు మూలం. గ్రామీణ జీవితంలోని శోభను, సౌందర్యాన్ని, సౌకుమార్యాన్ని మన కన్నులకు కట్టేటట్టు దృశ్య సాక్షాత్కారం గావించి, చెరగని ముద్ర వేయగల చక్కటి సాధనం.[1] ఇంటా బయటా ఉత్సవ సమయాలలో ఆయాసాన్ని పోగొట్టి, ఆనందోత్సాహాల్ని కలిగించే ఈ గేయాలు గ్రామీణ జనానికి అతి దగ్గరి బంధువులు. నిజానికి చెప్పాలంటే ప్రజల పనిపాటులూ, ఆచార వ్యవహారాలూ, నమ్మకాలూ, ఆహార విహారాలూ అలంకరణలూ ఈ గేయాలలో ప్రస్ఫుటమౌతాయి. అంటే జనుల

---

1. 'జానపద గీతాల్లోని సాంఘిక జీవనం' ఆం.ప్ర. నవంబరు '76 పు.8

తిగతులూ, మనః ప్రవృత్తులూ, కట్టూ, బొట్టూ ఇత్యాదులు తొంగి చూస్తుంటాయి. ఎందుకంటే జానపద సాహిత్యం మకిలి లేని మామూలు జనముల ఎదలోని నాద కావడం. ఇన్ని అంగ వైశిష్ట్యంగాది విశిష్ట ప్రక్రియాలతో భాసిస్తున్న జానపద గేయ సాహిత్యం లయాన్వితం, రస స్ఫోరకం కావడం మరో విశిష్టత.

శ్రీకాకుళ మండలంలోని రామాయణ గేయాల విశిష్టతను వివరీకరించడం పరిస్తుతాంశం.

పనిపాటలు :- జానపద గేయాలలో జానపదులు చేసే పనిపాటలు అడుగడుగునా మనకు కనిపిస్తుంటాయి. జానపదులు వారు చేసే పనులను గేయాలలోని ఆయా పాత్రలకు అంటుగట్టడం పరిస్ఫుటంగా కనబడుతుంది. "సీత సమర్త" అన్న గేయం పనులకు పెట్టింది పేరు. ఇందు సీతమ్మ సాధారణ స్త్రీవలె ఇంటి పని, వంటపని నేరుస్తుంది.

"పాలరో కల్లతోసి - దంపూ నేర్పింది
యెండి సేటలతోసి - సెరగ నేర్పింది
లక్కాసిద్దలతోసి - కొలత నేర్పింది
నిలువాడా వన్నీలు - కైనాడా యేసి
వల్లాని వన్నెల్లా - నలుగూలే నూరి
పచ్చానా వన్నెల్లా - పసపూలే నూరి
కస్తూరి కల్లాపు - విస్తూరా వేసి
ముచ్చేలు ముగ్గూలు - సీతా నేర్పింది
వంటింట సీతమ్మ - వంట నేర్పింది"

అత్తగారింటికి వెళ్ళేముందు ఇంటి పని, వంట పని నేర్పకపోతే అత్తగారి ఆరాటానికి తట్టుకోవడం కష్టమే కాదు, అత్తగారి నేలుబడికి అంతూ పంతూ ఉండదు. కాబట్టి చిన్నతనం నుంచే ఆడబిడ్డలకు పనిపాటలు నేర్పటం, వాళ్ళు నేర్చుకోవటం సమంజసం కదా!

ఆచారాలు : గేయాలు ఆచార వ్యవహారాలకు అద్దం వంటివి. అందు జనసామాన్యంలో పుట్టుకనుంచి గిట్టేవరకు గల వివిధ ఘట్టాలలో ఇంట్లా, బయటా జరిగే తతంగం అంతా గేయాలలో అప్రయత్నంగా అల్లుకొంటుంది. పరిస్తుత వ్యాసాంగోద్దేశం శ్రీకాకుళ మండలానికి చెందిన రామాయణ గేయాలలోని ఆచారాలను వెలికి తీయడం.

పుష్పవతి అయిన సమయంలో బ్రాహ్మణుని పిలవడం, మంచి చెడ్డా అడగడం, మంచిది చూసి కన్యను కూర్చోబెట్టడం అనే ఆచారం 'సీత సమర్త' అన్న గేయంలో -

"పిలగాని బావనయ్య - త్వరగ వచ్చెను[1]
కస్తూరి కల్లాపు - కాంతాలేసేరు
ముత్యాలు ముగ్గూలు - ముగతాలేసేరు
తూరుపుకి ఎదురెట్టి - దీపామెలిగించి"

అని ద్యోతకమవుతుంది. ఇక పెళ్ళిళ్ళలో అప్పగింతడం, కానుకలివ్వడం వంటివి ఆదినుంచి వస్తున్న ఆచారాలు.

"అథ రాజా విదేహానాం దదౌ కన్యా ధనం "....దత్వా బహుధనం రాజా సమనుజ్ఞాప్య పార్థివమ్"[2] అని వాల్మీకిన్నీ,

"కరమొప్ప బుద్ధులు గలపి కూతులకు,
వర రత్న భూషణావళులు విచిత్ర,
చిత్రాంబరములు, దాన దాసీ జనంబులు,
నేత్రోత్సవంబుగా నెమ్మితో నొసగి"[3]

అని రంగనాథ రామాయణ కర్తా,

"జనకుడు కూతులం బిలిచి సమ్మతి బుద్ధులు సెప్పి వారికిం
గనక విభూషణాంబర సుగంధ రథ తురగాది గోవులన్
మొనసిన పట్టు కంబళము ముత్యములున్ బగడంబులున్ మదిం
దనియగ నిచ్చి దాసి జన తండము మెండుగ నిచ్చె వేడుకన్"[4]

అని భాస్కర రామాయణ కర్తన్నూ చెప్పారు.

'పెండ్లివర్ణన' అన్న గేయంలో -

దశరథుని పిలిపించి - కుర్చీలను వేయించి
సీతను పిలిపించి - ముజ్జివి విలిపించి
పాలును తెప్పించి - పళ్లెంలో పోయించి
చేతిలో చెయ్యోయ్యించి- జానకి వప్పాగించి"

---

1. త్వరగా 2. వాల్మీకి రామాయణమ్. బాల. 74 - 5, 6, 7
3 రంగనాథ రామాయణము. బాల. పు. 67
4. భాస్కర రామాయణము. బాల. ప 743

అని సీతాదేవిని మామ దశరథ మహారాజుకు అప్పగించారు. అప్పగింత అను గేయంలో సీతను అత్తగారికి అప్పగించడం.

1"హొదివేరు నా పుత్రి - యిది యప్పగింత
పదిలాము గను పెంచ - గారాము నీది
పాలాల పుత్రికని - పాలాగ పెంచేము
యిలాగ పెంచితిని - యీ నారీ మణిని" ॥హొదివేరు॥
పనులొట్టి నెరుగాదు - లాలితారిది వరకు
బలువైన పనులాచే - బాధింపవద్దు ॥హొదివేరు॥

అని చెప్పబడింది. అంతేకాదు ముందు చెప్పబడిన 'కరమొప్ప బుద్ధులు గలపి కూతులకు' అన్నదానిని మన జానపదులు 'సీతను రామునకు అప్పగించడం' అన్న గేయంలో పెంచి వర్ణించారు నీతులను చెప్పడంలో జానపదులు శిష్ట సాహితీ స్రష్టలకన్న రెండాకులు ఎక్కువే చదివారని కింది దాన్ని బట్టి తెలుస్తుంది

"అప్పగించితిమి - చొప్పులా కుప్పను
తొమ్మిది నెలాలు - మోసి కంటినమ్మా
అమ్మారో నిను గన్న - భాగ్యమేదీ తల్లి ॥అప్పా॥
పన్నెండేండ్లు పెంచి - మీ కప్పగించితిని
మీ గారామే గాని - మా గారామిక లేదు ॥అప్పా॥
పట్టింట సిట్టడుగు - యిక నెవ్వరే సెదరో
అమ్మారో నిను మరసి - యెటులుందునే తల్లి ॥అప్పా॥

అంటూ "దశరేదా కొమారా - సీతానేలుకోమ్మా
అమ్మారో సీ పతికి - పూజా సేయూసమ్మా
పుట్టింటికీ కీర్తి - పొందుగా తెమ్మా ॥అప్పా॥
అత్తా మామలయందు - అతి భక్తి కలిగుండు
ఆడిన మాటలకు - యెదురాడబోకమ్మా ॥అప్పా॥
పోయిరా సీతమ్మ - పోయిరా గదమ్మా
పోయీ మీ యత్తింట - బుద్ధి గలిగుండమ్మా"-

అని నీత్యుపదేశం చేయడం గమనించదగింది. ఈ గేయంలో కన్నతల్లి కడుపు తీపి ఒక వంక, మరోవంక ఆవేదన కనులకు కట్టినట్లు

1. వదినో.

చెప్పబడింది. అల్లునికి 'కట్నకానుక' లిచ్చేటప్పుడు మంచి గంధపు చెక్క, సాన ఇవ్వడం కూడ ఒక ఆచారం. అల్లుని అలుక అన్న దానిలో

యెన్నెన్ని కట్నములు - యిచ్చినా గాని
మంచి గంధపు చెక్క - సుక్కల పీసాన
అవియు నా కట్నంబు - యివ్వంది రాను

అని రాముడంటాడు.

'ఊరందరికీ ఊరవస్త - ముసలమ్మకు మొగుడవస్త' అన్నట్లు అటు పెళ్ళి గొడవలో పెళ్ళివాళ్ళుంటే ఇటు కట్నాల కోసం అడపడుచులు దేవులాడటం చక్కటి ఆచారం. నూతన దంపతులు గృహప్రవేశం చేసేటప్పుడు హారతులివ్వడం, తలుపు వేయడం వంటి ఆచారాలు నేటికీ ఆంధ్రదేశంలో అడుగడుగునా కనిపిస్తున్నాయి. "శాంతారాముల" సంవాదం అన్న గేయం దీనికి ప్రతిబింబం -

"గౌరుపు దేశం వెల్లున్నాను - తుమ్మ పువ్వులే తెచ్చున్నాను
పడమట దేశం వెల్లున్నాను - వెండి పావలే తొక్కున్నాను
వెంటను నిగను తెచ్చున్నాను - తలుపు తీయావే చెల్లెల
తగవులొద్దు మనకు" అని రాముడు సోదరి శాంతమ్మను తలుపు తీయమంటాడు. పావలు తొక్కడమంటే కళ్యాణమయిందన్న మాట. ఈ ఆచారం నేటికీ మనదేశంలో కనిపిస్తుంది. నాటి పావకోళ్ళకు మారుగా నేడు చెప్పులు తొక్కడం కనిపిస్తుంది.

శ్రీకాకుళ మండలంలోగల ఆచారాలలో మరొకటి కప్పకు మొక్కడం. ప్రసవానంతరం బాలెంతలు నియమిత దినం తర్వాత స్నానం చేసి కప్పకు మొక్కుతారు. అందుకోసం చెరువుకు గాని, నూతికి గాని వెళతారు. ఆనాటి వరకు బాలెంతలు నీళ్ళకు వెళ్ళరు. కప్పకు మొక్కడం అన్న గేయం దీనికి పెట్టింది పేరు.

బిడ్డలను జోలవేసి -

'ఆ పప్పు బెల్లాలు - వొడి బోసినాది
ఆ పసుపు గుంకాలు - పట్టుకున్నాది'

తర్వాత కప్పకు మొక్కడం చేస్తుంది. మనం చూస్తుంటాం పిల్లల్ని బడిలో వేసేటప్పుడు అవనా అక్షరాభ్యాసం చేసేటప్పుడు గణపతి పూజ

కోసం గరిక పూసలు, గన్నేరు పూవులు ఇత్యాదుల్ని కొనిపోవడం. అదే లవకుశుల విద్యాభ్యాసం అన్న గేయంలో

'పప్పునన్ను బెల్లాము - పళ్లెముల వుంచి
గన్నేరు పూవూలు - గరిక పూసాలు
కొట్టేసి కురిడీలు - కొబ్బరావల్లు
మంచి మూర్తం నాడు - మరి రోజునాడు
ఆ సిన్న బాలలకి - ఒరిల నేసేరు[1]

అని చెప్పబడ్డది. కడసారిగా చెప్పాలంటే కొట్నాలు, డోల పాటలు వంటివి పెళ్ళిలోను, ప్రసవానంతరం నిర్ణీత దినంనాడు బిడ్డల్ని ఉయ్యాలలో వేసేటప్పుడూ పాడటం ఆచారాలుగా పాటింపబడుతున్నాయి గేయాలలో ఇలా అనేకాచారవ్యవహారాలు నిక్షిప్తమై సాహితీ లోకంలో చిరంజీవత్వాన్ని కలిగి ఉన్నాయి

నమ్మకాలు : జానపద గేయాలలో పామర ప్రజల నమ్మకాలు అక్కడక్కడ చోటు చేసుకుంటాయి. 'ముఖే ముఖే సరస్వతీ' అన్నట్లు ఏ పుట్టలో ఏ పామున్నదో కదా! విజ్ఞానమనేది ఒకరి సొత్తు కాదు. దానికి పండిత పామర భేదం లేదు. ఈ నమ్మకాలు తెలుగువారిలో మరీ బలంగా ఉంటాయి.

ఆడవాళ్ళకు రజస్వల జాతకం బలమయిందని మనవాళ్ళ నమ్మకం. కాబట్టి ఆడపిల్లలు ఇల్లుపట్టగానే బ్రాహ్మణులద్వారా మంచి, చెడ్డ తెలుసుకొని ఏమైనా లావాదేవీలుంటే శాంతులు చేయడం చేస్తారు. ఈ విషయమే 'సీత సమర్త' అన్న గేయంలో బ్రాహ్మణుడు వచ్చి సీత సమర్త విషయంలో—

'అన్నెల్లు మీా సీత - అరండ[2] వానమమ్మా
పద్నాల్గు మీా సీత - వనవాసామమ్మా
మన్నల్లా[3] యేలేటి - శ్రీరామా భార్య
దశరాదా కోడాలా - దర్మాత్మురాలు' అంటూ
'ముగ్గురత్తలతమ్మ - ముద్దుకోడాలు' చెప్పబడింది.

జాతకాన్ని బట్టి జరిగేది తెలుస్తుందన్నది ఇక్కడ సువ్యక్తమైన నమ్మకం.

---

1. ఆరతి 2. అరణ్య 3. కృష్ణల్లా

వివాహాది విషయాలలో తుమ్మితే అపశకునమని మన శాస్త్ర నమ్మకం. అందుకే మనవాళ్ళంటారు 'తుమ్ము తుమ్ముకై చెప్పు' అని. ఈ విషయంలో శ్రీనాథుని రచనలో తుమ్ము అపశకునమని -

"తుమ్మిన యప్పుడుం బురము తోచిన జరించిన యప్పుడారి కా
నమ్మొనరించినప్పు డశకునంబు ఘటించిన వచ్చె విశ్వ శాస్త్రమ్ము
ధరించి వచ్చు దుశ్శకునంబులు చూచిన యప్డు పుణ్య కా
ర్యమ్ములయప్డు [illegible] కండిన యప్పుడు కార్యగా దగున్1

ఈ పద్యాన్ని బట్టి తెలుస్తుంది.

ప్రస్తుతం 'అరటి వివాహం' అన్న గేయంలో -

"యిల్లూ వియశెల్లగాని - యిల్లాలు తుమ్మింది
దొడ్డి వియశెల్లగాని - దొరసాని తుమ్మింది" అనేది

చక్కటి నమ్మకానికి ఉదాహరణ.

<u>ఆహార విహారాలు</u> : శుభకార్యాలలో ఇంపైన ఆహార పదార్థాలు తయారుచేస్తారు. ఆయా పదార్థాల వివరణ జానపద గేయాలలో ఆయా సందర్భాలలో కనబడుతుంది. రామాయణ గేయాలలో 'కేళీ గృహ వినోదాలు' అనే గేయంలో సీతారాములకు -

"అరటి పెసరలు కొన్ని - పిండివంటలు కొన్ని" పెడతారు.

'శోభనపు పాట'లో

"కోడి కోడి పులగాలమ్మ - వెన్నముద్దల అప్పాలు
జొన్న బూరెల అప్పాలు - పాల బూరెల అప్పాలు
పంచదార పోళీలు కొన్ని" విప్పుదగ్గ ఆహార పదార్థాలు.

<u>అలంకరణలు</u> : నాటినుంచి నేటివరకూ ఇంటిపే, ఒంటిపే అనేక ఆభరణాలు, పుష్పాలు, సుగంధ ద్రవ్యాదులతో అలంకరించడం గమనించదగింది.

"తలగడు గంగమర్దనము ధౌత పటాంబరము [illegible]
జ్వల కంఠహార [illegible]
[illegible] కపురంపు [illegible]
[illegible]

1. కాశీఖండము 5 - [illegible]   2. పాండురంగ మహాత్మ్యము [illegible]

అని అన్న తెనాలి రామకృష్ణుని మాటల్ని బట్టి చూస్తే నాడు పురుషులు కూడా అలంకరించుకొనేవారని తెలుస్తుంది.

చీరలు : పూర్వం మగవారు కట్టిన వస్త్రాలను కూడ చీరలు అనే వారు. కాని నేడు స్త్రీలు ధరించేవే చీరలు. అలంకరణలో ముందు లెక్కించదగ్గవి వస్త్రాలు. అందుకే పెద్దలు "వస్త్రముఖ్యస్త్వలంకారః" అన్నారు. రామాయణ గేయాలలోని ఈ వస్త్ర విశేషాలను పరిశీలించడం ప్రస్తుత విధి.

కాయపంచలు [ఉ.పా] రైకర [అ.కృ.విద్యా] చెంగల్వ చీర [కొట్నాలు] చెంగల్వ రైక [రా.అ] చెంగల్వ రైక చేమంతి పూల రయిక [శా.రా.సం] చామంతి పూల రైక తొగర చీర [కొట్నాలు] నల్లపట్టు చీర [రా.అ] నార బట్టలు [అ.వ్రి] నీలంపు చీర కట్టి [కొట్నాలు] నీలమైన అంచుగల చీర నేదంపు రయిక [కొట్నాలు] నేత అంచు రయిక, పట్టు దాపులు [అ.అ], పట్టు చీర [ఊ.ని], పట్టు పీతాంబరము [కా.ధా] పట్టూ బట్టలు [అ.వ్రి] పట్టు వస్త్రం [కా.దా] విరిగి కుచ్చుల రైక [వా.సీ వ్రి] పెలగపల్ల రయిక [కొట్నాలు]

నగలు : అలంకరణలో వస్త్రాల తర్వాత చెప్పుకోదగ్గవి నగలు. ఏయే నగల పేర్లు రామాయణ గేయాలలో ఉన్నవో పరిశీలిద్దాం.

1. అందెలు - కాళ్ళకు పెట్టేవి [సీ.అల]
2. కడియాలు - కాళ్ళకు పెట్టేవి [శా.రా సం]
3. కంకణాలు - చేతికి పెట్టేవి [పె.వ]
4. గంటలు - కొప్పు సంబంధి [సీ.అల]
5. చంద్రొంక - చంద్రవంక తలలో పెట్టేవి [సీ అల]
6. చామంతి పువ్వులు - తలలో పెట్టేవి [సీ.అల]
7. పిల్లాలు - కాలివేళ్ళకు పెట్టేవి [శా.రా.సం]
8. [illegible] - నడుకు పెట్టుకునేవి [సీ.అల]
9. కమ్మెట్లు, జూకాలు - చెవులకు పెట్టుకునేవి [సీ.అల]
10. దండ [illegible] - దండలకు పెట్టేవి

11. నాగబంధంబు - నడుమునకు ధరించేది [సి.అం]
12. నామలు - మెడకు ధరించేవి "
13. పట్టీల్లు (పెద్దెడ) - మెడకు ఉండేవి "
14. పట్టీల్లు - కాళ్లవి "
15. పాంజేబీలు - [ఎత్తుగొలుసులు]చెవులవి "
16. బాహుబందూలు - చేతికి పెట్టేవి "
17. బొందులు - కాలివేళ్ళకు పెట్టేవి "
18. మురిడీలు - [మురుగులు] చేతివి "
19. మట్టెలు - కాలివేళ్ళకు పెట్టేవి [శా.రా.వం]
20. మువ్వ వడ్డాణంబు - నడుముకి [సి.అల]
21. వుంగ్రాలు - చేతి వ్రేళ్ళకి "

<u>బొట్టూ, కాటుకలు</u> : శరీరంలోని ఆయా భాగాలకు బొట్టూ, కాటుకలు ఎనలేని అందాన్నిస్తాయి. కంటినుంచి కాలివరకు మనవాళ్ళు అనేక వస్తువులతో అలంకరిస్తారు. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్" అన్నారు పెద్దలు. కనుక కంటికి పెట్టేదానితో ప్రారంభించటం సముచితం కదా!

కళ్ళకు కాటుకలు [పె.వ.]
కస్తూరి గంధమును తిలకంబు దిద్ది [అ.అ]
నుదుటిని తిలకము [శో.పా]
నొదటికే కస్తూరి తిలకంబు పెట్టి [కా.అ]
నొష్టాన కస్తూరి బొట్టు [సి.న]
గోళ్ళకి గోరింట [శో.పా]
కాలికి పారాణి [శో.పా]
బుక్కాగుండ జల్లుకొని [కొట్నాలు]

<u>వాద్య విశేషాలు</u> : శుభాశుభాది కార్యక్రమాలలో వాద్యాలను వాడడం అనుస్యూతంగా వస్తున్న సంప్రదాయం. 'పెండ్లి వర్ణన' అన్నట్టి గేయంలో తూతూలు, కాహళ్లు,1 సొన్నాయిలు,2 నగారాలు, మద్దెల్లు, తాళాలు మొదలైనవి చెప్పబడ్డాయి.

---

1. కాహాలు 2. సన్నాయి

పై విశేషాలతో భాసిస్తున్న గేయాలు జాతి జీవనానికి ప్రతిబింబాలు. గేయాలు, లయబద్ధాలు తద్వారా రసరంజకాలు కావడం వల్ల అనంత కాల ప్రవాహంలో కొట్టుకుపోకుండా నేటికి నిలబడ్డాయి. అంతూ, పంతూ లేని ఇంత కంతు తను వెనకాల ఇముడ్చుకున్న గేయాల విశిష్టతను వేరే చెప్పనక్కరలేదనుకుంటాము. చివరిసారిగా డా॥ ఎస్. గంగప్పగారి మాటలలో మనవి చేయాలంటే "ప్రజల అనుభూతులకు పరమ నిదర్శనాలు అనుభవించే ఆనందం, పొందే కష్టం, జీవితంలోని వలపు, ఇబ్బందులు, సుఖము, దుఃఖమూ, జీవనవిధానం మొదలైనవన్నీ"1 నిజానికి జానపద గేయాలలో ప్రతిస్ఫుటమౌతుంటాయి జాతి జీవన విధానాన్ని తనలో కలదాచుకొనివున్న గేయాల విశిష్టతను గుర్తించే సాహితీవేత్తలు "జాతికి జీవన నాడిక జానపదగీతిక" అని వేనోళ్ళ గొంతెత్తి గానం చేశారు.



1 ప్రజాంగ సాహి. పు: 1

భాషా విశేషాలు

మానవులు సమాజీవనం సాగించడం కోసం పరస్పరం భావాలను వ్యక్తీకరించడం కోసం పరిభాష సాధనంగా వాడుకుంటున్న వాగ్రూపిత వ్యవహారం భాష. "భాష్యతే ఇతిభాషా" అని వ్యుత్పత్త్యర్థము. ఈ భాష మానవుడు మేధా వికాసాన్ని పొందినప్పటినుంచి ఉందనీ, ఇంకా ముందుగా నాటినుంచే ఏదో ఒకపాటి వాఙ్మయం కూడా ఉందనీ మానవీయ శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఎందుకంటే మానవుడు శ్రమాపనోదనార్థం తీసిన కూనిరాగంతో జతపడిన పలుకుబడి సాహిత్యరంగంలో ఒకానొక శాఖ అయిన జానపద గేయ వాఙ్మయానికి బీజమయింది కాబట్టి వాఙ్మయమనేది దేశకాల స్థితిగతులను బట్టి, ప్రజల ఆర్థికాదిక స్థాయీ భేదాలను బట్టికూడా రూపొంది పెంపొందుతూ ఉంటుంది. అసలు ప్రజలుంటేనే భాష, భాష అనేది ఉంటేనే సాహిత్య సృష్టి జరుగుతుంది.

శ్రీకాకుళ మండలంలో ఈ వ్యాసకర్త స్వయంగా పర్యటించి సేకరించిన రామాయణ గేయాలలోని భాషలో ముఖ్యంగా చెప్పదగింది మాండలిక వైశిష్ట్యం. ఇది తక్కిన తెలుగు మాండలికాలకు భిన్నం. గాయనులు చాలమంది విద్యాగంధం లేనివారూ, నాగరికతా వాసన లేనివారూ, ప్రామాణిక భాషా పరిజ్ఞానం నోచనివారూ అవడం దీనికి ముఖ్య కారణాలు. ఇరుగు పొరుగు ప్రజల వాగ్వ్యవహార ప్రభావం కూడా భాషలోని మాండలిక భేదానికి కారణం కావచ్చు. ప్రకృత రామాయణ గేయ సంగ్రహంలోని గేయ [illegible]లలో అడుగడుగునా మాండలికమే తొంగి చూస్తుంది. వివి అవగాహన చేసుకొని ఆనందించవలసిందే కాని అందరి రచనల్ని, [illegible]గా/చెప్పతరం గాదు రామాయణ గేయాలలోని భాషా విశేషాలను విశ్లేషించడం ప్రస్తుత పరిశీలనాంశం. ఇందు జానపద సాహిత్యం గేయ[illegible]ధానం కదా! గేయ ధర్మావలంబనం చేత [illegible] పొందిన లక్షణానుగుణంగా ఉండక పోవడంవల్ల వ్యాకరణపు మూసకు సరిపోదనడం సత్యవిదూరం. "అని చూసి కొందరు గ్రామ్యమనియు, దూష్యమనియు తెగడుదురు. దీనికి కారణము తమకు భాషా సాహిత్యముల గ్రంథ[illegible]

[illegible] పోతుంటయి"[1]. అవి విమర్శకాగ్రేసరులు శ్రీ [illegible] పరిశీ సాహిత్యంలో వ్యవహారంలో ఉన్న పదాలే సంస్కార విశేషం వల్ల ప్రాధాన్యాన్ని పొందుతాయి. జానపద గేయాలే ఛందస్సుకు సైతం మూల బీజాలని పెద్దలకు తెలుసు కదా! కాబట్టి తెలుగు సాహిత్య సౌధానికి జానపద గేయ సాహిత్యం పునాదన్నమాట సత్య దూరం కాదు. ఈ చూపుతో పరిశ్రుత రామాయణ గేయాలలోని భాషా విశేషాలను స్థాలీపులాకంగా అవలోకిద్దాం.

రామాయణ గేయ భాషలోని వర్ణాలు

స్థానకరణాలు/ ప్రయత్నం	ఓష్ఠ్యాలు	దంత్యాలు	దంతమూలీయాలు	మూర్ధన్యాలు	తాలవ్యాలు	కంఠ్యాలు
స్పర్శం	ప,బ	త,ద		ట,డ		క,గ
స్పృష్టోష్మం					చ,జ	
అనునాసికం	మ	న		ణ		
ఊష్మం			స	ష	శ	హ
పార్శ్వికం			ల			
తాడితం			ర			
అంతస్థం	వ				య	

మహాప్రాణాలు జానపదుల భాషలో సాధారణంగా అల్పప్రాణాలుగానే వ్యవహరించబడతాయి.

అచ్చులు	అగ్రస్వరం	పశ్చాత్ స్వరం
సంవృతం	ఇ	ఉ
అర్ధ సంవృతం	ఎ	ఒ
వివృతం		[illegible]

1. తెలుగు జానపద గేయ సాహిత్యము పు. 862

హ్రస్వ దీర్ఘాలకు మధ్య భేదం ఉండడంవల్ల దీర్ఘాలు ప్రత్యేక వర్ణాలుగా పరిగణించబడ్డాయి. ఐ [అయ్], ఔ [అవ్] లు అ-య్, అ-వ్ ల సంయోగంవల్ల ఏర్పడ్డ సంధ్యక్షరాలు కాబట్టి ప్రత్యేక వర్ణాలుగా పేర్కొబడలేదు.

వర్ణ పరిణామం : భాషాజ్ఞానం లేనివారి ఉచ్చారణంలో వర్ణ పరిణామం అధికంగా కనిపిస్తుంది. అందునా శ్రీకాకుళ మండల భాషలో వర్ణాలు మరింత పరిణతి చెందినట్లు గమనించవచ్చు.

అచ్చులలో కొన్నిట మార్పు కనబడుతుంది. ప్రామాణిక భాషా రూపాలతో పోల్చి ప్రదర్శించబడతాయి.

పదాద్యచ్చులు :

అకారానికి 'ఎ'కారం

ఉదా : గేయభాష			ప్రామాణిక భాష
జెనుకు	సీ.జ	<	జనక
జెనుకు	దా.కా	<	జనక
జెనుకు	సీ న	<	జనక
జేనకిల్లాలు	దా.దా	<	జానకిల్లాలు
జేవాకిదేవి	సీ.స	<	జానకిదేవి

ఇందు తాలవ్య వర్ణమైన జకారంలోని 'అ'కు బదులుగా తాలవ్యాచ్చైన 'ఎ'కారం రావడం గమనించదగింది.

"ప" వర్ణంతో కూడిన "ఉ" స్థానంలో "ఒ" రావడం మరో మార్పు.

ఉదా : పొన్నకాలే సీ స < పున్నకాలే.

అపదాద్యచ్చులు :

అకార స్థానంలో "ఉ" కనిపిస్తుంది.

ఉదా : జెనుకు ముని	సీ.జ	<	జనకముని
జెనుకు	దా.దా	<	జనక
జెనుకూజెనుకూనింట	సీ.స	<	జనకూజనకూనింట

గేయాలను రాగయుక్తంగా ఆలాపన చేయడంవల్ల అక్కడక్కడ పదాంలోని అచ్చులు హ్రస్వం దీర్ఘం అయిన రూపాలకు ఉదాహరణలు

ఉదా : కామాలు	సీ.అం	◄	కాములు
కూతూరు	సీ.వ	◄	కూతురు
కోడాలు	రా.అ	◄	కోడలు
జెనుకూముని	సీ.వ	◄	జనకముని
జేనాకిదేవి	సీ.వ	◄	జానకిదేవి
తేగా	రా.స	◄	తేగ
జారా సీరలు	రా.వ	◄	జార చీరలు
పొన్నా పూవులు	రా.వ.	◄	పొన్నపూవులు

పూర్వ పదాంత్యాచ్చు లోపించిన రూపాలు

ఉదా : అంటాౖని	కో.పా	◄	అంటురాని
అలంకిౖంతు	పె వ	◄	అలంకరింతు
అర్నెల్లు	సీ వ	◄	అరునెల్లు
ముటాౖని	కో.పా	◄	ముట్టరాని
సాన్మేలాలు	పె వ	◄	సానిమేళాలు

హల్లులు : పదాదియందు మార్పు చెందినవి.

జానపద గేయాలలో చకార స్థానంలో 'స'కారం పదాదియందు సాధారణంగా కనిపిస్తుంది.

ఉదా : సక్కగ	ల కు వి	◄	చక్కగ
సిక్కు	,,	◄	చిక్కు
సిన్న నాటి	సీ స	◄	చిన్న నాటి
సిన్ని రాజులు	ల కు.వి	◄	చిన్న రాజులు
సిలక	రా.అ	◄	చిలక
సెంగుసెంగున	క మొ	◄	చెంగుచెంగున
సెమట	సీ.అ	◄	చెమట

సంస్కారవరుల భాషలో 'చ' కారం ఎక్కువగా మార్పు చెంద దనడానికి చదువు సంధ్య కానన గల వ్యవహర్తల నుంచి సేకరించిన పెద్ది వర్ణన, శాంతారాముల సంవాదము అన్న గేయాలలోని రూపా లను ఉదాహరణాలుగా చెప్పుకోవచ్చు.

అపదాదిగా మార్పు చెందినవి.

1. కకారానికి పూర్వం కల నాదవత్ స్పర్శం—డ—
   శ్వాసవత్ స్పర్శం—త—గా మారడం

   ఉదా : ఉతకం   సీ.వ   < ఉడకం

2. తకారానికి పూర్వం కల శ్వాసవత్ స్పర్శం—క—
   నాదవత్ స్పర్శం—గ—గా మారడం

   ఉదా : ఏడుగతో   కా   < వేడుకతో

3. లకారానికి పూర్వం కల శ్వాసవత్ స్పర్శం—క—
   నాదవత్ స్పర్శం—గ—గా మారడం

   ఉదా : పిగిలి   వా.సీ.ప్రి   < పికిలి

కొన్ని చోట్ల శ, స లకు అభేదం కనిపిస్తుంది.

పదాదిని :

ఉదా :	సిరసు	దా.దా	<	శిరసు
	సివరాత్రి	రా.అ	<	శివరాత్రి
	సెంతమొచ్చినాదు	రా.అ	<	శాంతంవచ్చినపుడు
	సోభన	శో.పా	<	శోభనము

అపదాదిని :

ఉదా :	అకాసం	కా.భ.రా	<	అకాశం
	అకాస	దా.దా	<	అకాశ

జానపదుల శైలిలో మహాప్రాణాలు సర్వసామాన్యంగా అల్ప ప్రాణాలుగా కనిపిస్తాయి.

పదాదిని :

ఉదా :	కండించి	కు.పు	<	ఖండించి
	కిన్నుడై నాడు	శా.సీ.వ్ర	<	ఖిన్నుడై నాడు
	దరియించు	సీ.అల	<	ధరియించు
	బూమిలో	సీ.జ	<	భూమిలో
	బూదేవి	సీ.వ	<	భూదేవి

అపవాదాని :

ఉదా :	ముకము	ప.వ	<	ముఖము
	మేగవర్ణు	పె.ఫ	<	మేఘవర్ణు
	మేగాల	సి.జ	<	మేఘాల
	దశరిదా	సి.రా.అ	<	దశరథ
	ఏదుల్లోక	సి.న	<	వీధులలోకి
	సొబనం	సి.అ	<	శోభనం

ళ కారం "ల" కారంగా కనిపిస్తుందనడానికి కొన్ని ఉదాహరణలు

ఉదా ;	కల్లు	క.ము	<	కళ్ళు
	కల్లుకి	సి.న	<	కళ్ళకు
	పరిమిలము	కే.వి	<	పరిమళము
	రోకల్లు	కో	<	రోకళ్ళు

దీర్ఘ స్వరానికి పరంగా వచ్చే ద్విరుక్త "ళ" కారం అద్విరుక్త "ల" కారంగా కనిపిస్తున్నందుకు ఉదాహరణలు :

1.	ఊలు	ల కు.అ	<	ఊళ్ళు
2.	కోలు	సి.అత్త	<	కోళ్ళు
3	ఏలకు	కో	<	ఏళ్ళకు
4.	పావకోలు	అ అ	<	పావకోళ్ళు
5.	వేల	రా.అ	<	వేళ్ల

పదాదిలో వకారం లోపించడం ఈ భాషలోని మరొక ముఖ్య లక్షణం. మచ్చుకు ఒకటి రెండు చూద్దాం.

ఉదా :	ఇన్నపంబు	ఖా.ఖ.రా	<	విన్నపంబు
	ఎంటవే	అ.వశి	<	వెంటవే
	ఎల్లినా	,,	<	వెళ్ళిన
	ఎల్లిరమ్మ	కో	<	వెళ్ళిరమ్మ
	ఏదుగలో	కో	<	వేడుకలో

పదాదియందు యకారోచ్చారణమూ, ఓష్ఠ్య స్వరాలతోటి వకారోచ్చారణమూ ఈ భాషలో పలుకుదురు.

ఉదా :	యిస్తారు	అ.అ	<	ఇస్తారు
	యెన్నెన్ని	అ అ	<	ఎన్నెన్ని

వుంగరమప్పుడు	కే.వి	<	ఉంగరం అప్పుడు
వుంగరమిటు	,,	<	ఉంగరం ఇటు
వుత్రిసంజములను	అ.అ	<	ఉత్రిజంధ్యములను
వూసూలాడరు	అ.సీ	<	ఊసూలాడారు
వూపగొట్టి	అ కు.అ	<	ఊపకొట్టి
వొకరి	సీ.అత్త	<	ఒకరి
వొకరి వొకరి	కొ	<	ఒకరి ఒకరి
వోరోరి	సీ జ	<	ఓరోరి
వోలోయి	,,	<	ఓలోయి

వర్ణ సమీకరణం :

సంయుక్తతలోని వర్ణాలు అందలి ఏదో ఒకవర్ణంగా మారడాన్ని వర్ణ సమీకరణమంటారు. ప్రస్తుత రామాయణ గేయాలలోని వర్ణసమీకరణ రూపాలను కొన్నిటిని పరికిద్దాం.

ఉదా :	బత్తి	సీ.రా అ	<	భక్తి
	మద్ది	ఊ.ని	<	మధ్య
	రత్తము	అ.ప్ర	<	రక్తము
	రాజ్జంబు	శ్రీ జ	<	రాజ్యంబు
	రాజ్జాల	సీ.అల	<	రాజ్యాల

కొన్నిట తాలవ్యాంతస్థమైన యకార సంయోగ ప్రభావం వల్ల సంయుక్తతలోని పూర్వ వర్ణాలయిన తవర్గీయాలు చవర్గీయాలుగా మారి ఆ పిమ్మట వర్ణ సమీకరణం చెందాయి.

ఉదా :	అయోజ్జ	సీ వి	<	అయోధ్య
	మజ్జానప్పుడు	మ.క	<	మధ్యానప్పుడు
	ముచ్చేలు	సీ.వ	<	ముత్యాలు
	ముచ్చెము	పె వ	<	ముత్యము
	విజ్జలు	శ్రీ జ	<	విద్యలు

సంధి : రామాయణ గేయాలలోని సంధులను అచ్చు+అచ్చు, హల్లు+అచ్చు, హల్లు+హల్లుగా వర్గీకరించవచ్చు.

ముందు దానిలో అచ్చుకు అచ్చు పరమై, పరమైన అచ్చు రావడం. దీనినే స్వర సంధి అంటారు.

అమరాలు + అందరు = అమరాలందరు శ్రీ.జ

కాటికి + ఉంచింది = కాటికుంచింది దా.భా

పల్లెక + ఉన్నారు = పల్లెకున్నారు రా.జ

నేను + ఇచ్చుతాను = నేనిచ్చుతాను వ.భ

క్త్వార్థకేకారానికి ఉదాహరణము:

కనికారించి + అతంతు = కనికారించాతంతు శ్రీ.జ

హల్లు + అచ్చు :

హల్లయిన ద్రుతానికి అచ్చు పరమై సంధి జరగడం.

ఇచ్చోటన్ + ఉంది = ఇచ్చోటనుంది సి.జ

ఎచ్చోటన్ + ఉన్నాది = ఎచ్చోటనున్నాది రా.జ

కూర్చుండన్ + ఏవి = కూర్చుండనేవి దా.భా

హల్లు + హల్లు :

హల్లయిన ద్రుతానికి హల్లు పరమై ద్రుత పరిభావం వల్ల పరమైన హల్లు నాదత్వాన్ని పొందడం.

నేలపైన్ + కొట్టె = నేలపైగొట్టె దా.భా

మూడన్ + పోదుము = మూడబోదుము పె.వ

ఇంకా సంధులలో అక్కడక్కడ మరికొన్ని రకాలు కూడా కనబడుతున్నాయి. ఉత్తర పదాదిలో గల "వ"కారం లోపించి దాని స్థానంలో వచ్చిన "ఒ" వల్ల సంధి జరిగినందుకు ఉదాహరణాలు.

అలసి + వచ్చి = అలసొచ్చి సి.జ

యిద్దరు + వచ్చేరు = యిద్దరొచ్చేరు కూ.భ

యెవ్వరు + వచ్చినా = యెవ్వరొచ్చినా రా.జ

సీత + వంక = సీతొంక దా.భా

సీతకు + వదిలి = సీతకొదిలి సి.అల

కలిసి + వెళ్లారు = కలిసెళ్లారు వ.భ

ఉత్తర పదాదిలోని 'వ'కారం లోపించగా ఏర్పడ్డ రూపం.

ముద్దు + పెట్టి = ముద్దెట్టి రా.జ

కర్మధారయ సమాసంలో పర పదాది హల్లు ద్విరుక్తమవటం.

ఉదా :- ఒక్క + గోవు = ఒగ్గోవు   కా.దా

పెద్ద + దెరువు = పెద్దెరువు   సీ.వ

విశేష్యాలు : పరిష్కృత రామాయణ గేయాలలోని విశేష్యాలను లింగవచన ప్రత్యయ రహిత, సహితాలని రెండుగా విభజించవచ్చు.

ప్రత్యయాలు లేనివి :

మహదేక వచనాలు		మహత్యేక వచనాలు	
అన్న	సీ.అవ్వ	అత్త	సీ.వి
కొడుకు	సీ.వ	అమ్మ	సీ.రా.అ
మరిది	సీ.వి	తల్లి	శ్రీ.జ
మామ	దా.దా	పడతి	అ.అ
		బాల	సీ.జ
		రమణి	అ.అ
		వనిత	అర్వ

మహతీతరామహదేక వచనాలు

ఉంగరం	కే.వి	చెక్క	అ.అ
ఉప్పు	ల.ము	పురుగు	సీ.జ
కన్ను	అ.అ	ముక్కు	శూ.థ
		అంక	అ.సీ

ప్రత్యయాలున్నవి : 1) మహదేక వచనానికి ఉదాహరణలు

అల్లుడు   కా.కా

తమ్ముడు   సీ.అర

2) మహత్యేక వచనానికి ఉదాహరణలు

లోలు   అ.వ

కోడాలు   సీ.వ

రాగాలాపన చేయడంవల్ల 'డ'కు దీర్ఘం వచ్చింది.

మహతీతర మహద్బహు వచనాలు :

ఉంగరం   ఉంగారాలు   సీ.అ

కడియం	కడియాలు	సీ అల
కాసు	కాసూలు	,,
జూమక	జూమకాలు	,,
పట్టి	పట్టీలు	,,

రాగయుక్తంగా పాడడం వల్ల 'కాసు'కు దీర్ఘం వచ్చి 'కాసూ' అయింది

"డు" ప్రత్యయం : నాటు విభక్తి ప్రత్యయాలలో ఒకటైన 'డు' ప్రస్తుత గేయాలలోని మహాదేశ వచనాలతో కొన్నిట లోపించడం కని పిస్తుంది.

ఉదా :	దశరథ	వ పే.భ	<	దశరథుడు
	శ్రీరామ	వా.సీ వ్రి	<	శ్రీరాముడు
	వరపుత్ర	కు.పు	<	వరపుత్రుడు

విభక్తి ప్రత్యయాలు : ప్రకృత రామాయణ గేయ సంగ్రహ ఖండాలలో ప్రాచీన లాక్షణికులు నిరూపించిన విభక్తులు కాక, వాటి కలో ఉన్నట్టివి కొన్ని కనిపిస్తాయి.

ఉదా :-

తృతీయావిభక్తి	తోట	<	అంటిసోకుంతోటి	అ కు.అ
చతుర్థీ ,,	కోసం	<	పసుపు కోసం	అ కూ
పంచమీ ,,	నుంచి	<	అటునుంచి	లో.పా
షష్ఠీ ,,	అ<లో	<	కులమూల[కులములో]	వా.దా
,, ,,	అ<లో	<	చేతిల[చేతిలో]	పె వ
,, ,,	అ<లో	<	తోవాల[తోవలో]	క.మొ

ఇంతే కాక

కింద	—	గట్టుకింద	<	లో.పా
వరకు	—	లాలితాది వరకు	<	అప్ప

వంటివి కూడా కనబడుతున్నాయి.

సంబోధనా ప్రథమా విభక్తి :

ఏరు	<	ఏరో	<	పదివేరు	అప్ప
ఓణి			<	అక్కోయి	వా.దా

ఓయి	<	ఓరోయి	సీ.జ
ఓరె	<	అన్నోరె	శూ.భ.రా
ఓరె	<	అన్నోరె	అ.కు.అ
ఓరి	<	ఓరోరి	సీ.జ
ఓలె	<	అమ్మోలె	అ.కు.వి.
ఓలె	<	వదినోలె	దా.దా.
రో	<	వెలదిరో	మ.క

క్రియలు : రామాయణ గేయాలలోని క్రియలను సంపూర్ణార్థ బోధకాలు, అసంపూర్ణార్థ బోధకాలు అని రెండు రకాలుగా విభజించవచ్చు. సంపూర్ణార్థ బోధకాలను భూత, భవిష్యద్వర్తమానాలుగా మరల వర్గీకరించవచ్చు.

భూతకాలం :

అమరించుకున్నాడు	సీ.అప
కుమ్మింది	అ.పరి
పండుకున్నాది	రా.అ
పయనమయ్యేరు	అ.పరి
మూసినాడు	కు.పు

భవిష్యత్కాలం :

గేయభాషా రూపాలు			ప్రామాణిక రూపాలు
కలత పడతాది	శూ.భ	<	కలత పడుతుంది
సేవిచ్చుతాను	వ.భ	<	సేవిస్తాను
మరి రాస్తాడు	శూ.భ	<	మరి రాస్తాడు
వద్దాకెలతాది	,,	<	వద్దకు వెళ్తుంది

వర్తమాన కాలం :

పారుతున్నాది	అప్ప	<	పారుతుంది
బయలువెలుతున్నారు	శ్రీ.అప	<	బయల్దేరుతున్నారు
యెలతావె వున్నారు	అ.వ	<	వెళ్తున్నారు
రానుతున్నారు	బ.సీ	<	రాస్తున్నారు

అనంపూర్ణార్థ బోధకాలు : వీటినే అనుకూపక క్రియలంటారు

తానాలకించి	వ.భ	<	తానాలకించి
నాతిరో తోడిగి	రా.అ	<	నాతిరో తోడిగి
నారాబట్టలు కట్టి	ఆ.వ]	<	నారబట్టలు కట్టి
పట్టుబట్టలు యిప్పి	ఆ.ప్ర	<	పట్టు బట్టలు విప్పి
బాలుడు దిక్కు చూసి	కూ.భ	<	బాలుని దిక్కు చూసి

సమాసాలు : రామాయణ గేయాలలో సమాసాలు దేశ్యం + దేశ్యం, దేశ్యం+సంస్కృతం, దేశ్యం+అన్యదేశ్యం, దేశ్యం+తద్భవం, తద్భవం+తద్భవం, తద్భవం+దేశ్యం, సంస్కృతం+సంస్కృతం అని విభజించవచ్చు.

దేశ్యం+దేశ్యం : కడుగొమ్మ [అ.భీ] కొనగాలి [సీ.అ]
గరిక పూసలు [అ.కు.వి]

దేశ్యం+సంస్కృతం : తూరుపుదేశం [శా.రా పం]
పడకరావణదేవి [మ క]

దేశ్యం+అన్యదేశ్యం : తొమ్మిది రోజులు [శా.సీ పర]
మూడు రోజులు [సీ.జ]

దేశ్యం+తద్భవం : పువ్వులబంతి [సీ.అ]

తద్భవం+తద్భవం : ముత్యాల ముత్యాల భాసికము [సీ అత్త]

తద్భవం+దేశ్యం : ముత్యాల ముత్యాల వాడ [శా.రా.సం]

సంస్కృతం+సంస్కృతం : కంసల్యాగర్భముఖ [శ్రీ.జ]
కౌసల్యాగర్భముఖ
కేలి గృహము [కే.వి] కేళిగృహము
దివ్యమాణిక్యమ్ము [కే.వి]
సూర్యకాంతి [కూ.భ.రా]

మాండలిక పదాలు : సజీవంత వ్యరూపమైన సాహిత్యంలో మండల సంబంధమైన లేక ప్రాంతీయమైన పదాలు తప్పక చోటు చేసుకుంటాయి. అలాంటి ప్రత్యేకమైన పదాలను మాండలిక పదాలంటారు. ప్రస్తుతం రామాయణ గేయాల్లో శ్రీకాకుళ మండలానికి చెందిన పదాలను పరిశీద్దాం.

[illegible]	[illegible]	◄	[illegible] పెట్టు విశేషం
అత్తలం	అ.సీ	◄	అవతలం
అయివింట	సీ.అ	◄	పట్టింటు
ఇల్లాడ	సీ.అప	◄	అప్పగింపడం
ఉల్లగింపేరు	అ.ము.అ	◄	[illegible]
ఒక్కదాయి	రా.అ	◄	ఒక పదవి [ఒకావిడ]
ఒగ్గివాడు	చా.చా	◄	విరిచిపెట్టినాడు
కళక్కసప్పు	సీ.వి	◄	కలివప్పు
కిల్ల	ల.కు.అ	◄	గుద్దు (Hand Kick)
గడపల్లు	వా.సీ.ప్ర	◄	ఇంటిముంగరి అరుగు
గదిమేస్తాడు	శూ.భ	◄	తిరస్కరిస్తాడు, పొమ్మంటాడు
గయినామిగ్రింది	సీ.అ	◄	చీర ముంలకట్టు బిగించి
తబుకు	సీ అ	◄	కొలపాత్రి
తలబిడి[తలబడి]	వా.సీ పత్రి	◄	తలకు స్నానం చేసి, కొప్పు అరడం కోసం, ఆడవాళ్ళు బట్ట చుట్టడం.
తెమ్మతెర్పు	సీ.అ	◄	తెరుకున్నట్టు చేయి
తేగలు	రా.న	◄	దుంపలు
దాగర	కో	◄	చదరంగా వెదురుబద్దలతోఅల్లిక
దొడ్డి	ఌ.పత్రి	◄	ఇంటి వెనుక భాగం, పెరడు (Back Yard)
పందుం	రా.అ	◄	పదిమందిచాలు
పలకర్ర	కో.పా	◄	పళ్లు తోముకునే పుడక, ముఖం పుల్ల
పల్లకున్నాడు	భా.అ	◄	ఊరుకున్నాడు without talking
పేములు	భా.రా.వం	◄	పెళ్ళిళ్ళలో పందిరిలో పెళ్ళికొడుకు, పెండ్లి కూతురు కూర్చొనే [illegible] తలు పలకలుగా చేసిన [illegible]

పెడు	అ.మా	◀	పగులది, కర్రముక్క
పెరక్క లేదు	రా.దా	◀	ముక్క ఎక్క లేదు
పైవ	రా.దా	◀	దువ్వెన
పైవి	ఆ.కు.వి	◀	దువ్వెన
పొతుగట్టు	శా.అ	◀	గడప, అరుగు
బటువులు	అ.అ	◀	ఉంగరాలు
బాగార్లు	శా.సి.వ్రి	◀	ఒకే వంశానికి చెందినవారు లేక ఒకే ఇంటిపేరు గలవారు
బుంగ	అ.కుల	◀	నూనె వేయటానికి, నీరు మోసి తేవడానికి ఉపకరించే మట్టికుండ
మెట్టుంది[మెట్టు+ఉంది]	దా.దా	◀	కొప్పుపెట్టి
మోర	కో.పా	◀	పశువులయొక్క, పక్షులయొక్క ముఖ భాగం
రాటలు	శా.రా.నం	◀	పెళ్ళిపందిరి వేయటానికి ఉపయోగించే బలమైన, పొడుగయిన కర్రలు లేక గుంజలు
లక్కసిద్ధ	సి.వ	◀	లక్క పిడత, కొయ్యతో చేసిన చిన్నపిల్లల ఆటవస్తువులు లక్క చిట్టి అని కృష్ణా, గుంటూరు మండలాలలో అంటారు.
లెగవమ్మ	సి.అ	◀	[నిద్రమంచి] మేల్కొనమ్మ, లేవమ్మ
సన్ని	సి.వ	◀	పసుపు మున్నగు వాటిని నూరడానికి ఉపకరించే రాతి పలక
సీకాయపుల్ల	సి.వ	◀	సీకాయ రసం
సీదగమ్మింది	దా.అ	◀	దట్టంగా కమ్మింది

అన్యభాషా పదాలు : భాష, వ్యవహారం లాంటిది. అందువల్ల ఈ భాషా వికాస క్రమంలో, ఇతర భాషలతో సంపర్కం కలిగినప్పుడు పద వినిమయం, భాషా సంపర్కము తప్పనిసరి. ఇది సహజమైనది

సంపర్కంగల తెలుగు భాషా విషయంలో మరింత సత్యం. అందునా జానపద గేయాలైన శ్రీకృష్ణ రామాయణ గేయాలలో మరింత సత్యం. అకారాద్యక్షర క్రమంలో వాటి వివరణం ఈ దిగువ నిరూపితం.

అరబ్బీ పదాలు :

జాబు	ల.కు.అ	◁	జవాబు అనేదాని వికృతి
జబరైన	సి.అత్త	◁	జబర్

ఒరియా పదాలు :

పైన	దా,దా	◁	పణ్య
పైని	ల.కు.వి	◁	పణ్య

తమిళ పదాలు :

తిరుమల	ల.కు.అ	◁	తిరుమలై
[illegible]	ల మూ	◁	తిరుచూర్ణం

పారసీ పదాలు :

అత్తరు	ఖా.అ	◁	అత్తర్
కలము	ల.కు.అ	◁	కలమ్
కాగితము	ల కు అ	◁	కాగజ్
కుందనము	కో.పా	◁	కుందన్
కుర్చీ	కా.రా.స	◁	కుర్సీ
పరవా	ల.కు.అ	◁	ఫర్వా
బాజాబందులు	సి అల	◁	బాజూబంద్
మహలు	కా.సి.పరి	◁	మహల్
మొహరీలు	అ.అ	◁	మొహర్
రోజు	సి జ	◁	రోజ్
సబ్బాక	ల.కు.అ	◁	[illegible]
సన్నాయిలు	పె.వ	◁	షహనాయ్

హిందూస్థానీ పదాలు :

ఖిడికీ	పె వ	◁	ఖిడ్కీ
బాకాలు	,,	◁	బాకా
ముక్తాయిలు	ల.ము.వి	◁	ముక్తాయ్

శ్రీనాథుని కుంతల భాషపై మక్కువున్న [illegible] అయినా, పారసీ భాషల [illegible] ఎక్కువగా కనిపిస్తుంది. [illegible] [illegible] ముస్లిములు [illegible] ఈ ప్రాంతానికి [illegible]

ఒడిస్సాలోని గంజాం ప్రాంతంవరకు కూడ ఆక్రమించి పాలించడమో, వాణిజ్యాది సంబంధాలు కలిగి వుండడమో దీనికి కారణం.

నుడికారాలు : తరోత్పత్తి ఒక్కొక జాతి తన భాషకు విన్నూత్న శబ్దజాలంవల్ల పరిపుష్టిని కలిగించి భాషా వికాసానికి తోడ్పడుతుంది. కాల పరిణామాన వాటికి సాధుత్వం కలగడంవల్లనూ, ఆనోటా ఈనోటా నాటుకు పోవడం వల్లనూ ఒకానొక అర్థంలో రూఢమైన వ్యవహారాన్ని పొందడం వల్లనూ జాతీయసంపదగా తీర్చిదిద్దబడతాయి. అలాంటివాటిని నుడికారాలంటారు. రామాయణగేయాల్లోని నుడికారాలు మచ్చుకు కొన్ని :—

అకాసమల్లాది	కూ.భ.రా
ఉసూరు తగిలి	అ.సీ
ఊసులాడేరు	అ.సీ
కడపెవ్వునిబడెను	బా.రా
కండ్లూ యెర్రగ జేసి	కూ.భ.రా
కైలాసమే కదిలినాది	,,
చర్మ మొలిపించి	అ.కు.అ
దోలు మూయించి	,,
తోవబడ్డాది	కు.పు
పగలబడుతున్నాడు	అ.సీ
పండ్లూపటపటకొరికి	కూ.భ.రా
పొద్దూదూరి	శా.రా.సం.
భూమి గణగణ కదిలి	కూ.భ.రా
మంగళసూత్రము పెరిగెనని	మ.క
యిరగబడుతున్నారు	అ.సీ

కృతక ప్రామాణిక రూపాలు : భాషలో కొన్ని పదాలు అచ్చంగా ప్రామాణిక పదాల ఆకృతిని పోలి ఉంటాయి. అయా పదాల్లో ఏది ప్రామాణికమో, ఏది కృతకమో, నిక్కచ్చిగా నిర్ధారించడం అంత సులభం కాదు. కారణం వాడుకలో కృతక, ప్రామాణికాలభేదం అస్సే కనిపించకపోవడమే. దీనికి ఒక్కొక్కప్పుడు ప్రామాణిక రూపం

[illegible] వరి, కృతకపదం వాడుకలో [illegible] [illegible] [illegible] నిలవగింది. ఉదా :- అరటి > ఆరటి. పై ఉదాహరణలు చెందిన [illegible] లోని కృతక రూపాలు గోచరిస్తుంటే జానపదులలో; [illegible] [illegible] [illegible] కాదు. విస్తృత జానపద రామాయణ గేయాలలోని వాటిని వెలికి వెలికి తీయడం ప్రకృత విధి.

అచ్చుకు ముందు "వ" కారం చేరడం :

వాటలు	సీ.జ	<	అటలు
వారుద్ర	,,	<	అరుద్ర
విల్లకు	,,	<	ఇల్లకు

అచ్చుకు ముందు 'హ' కారం చేరడం :

హనుమానం	సీ.వి	<	అనుమానం
హన్నమైన	అప్ప	<	అన్నమైన
హన్నెకారి	బా.రా	<	అన్నెకారి
హన్యాయమడిలంక	కో.పా	<	అన్యాయం వాడిలంక
హలంకరింతు	పె.వ	<	అలంకరింతు
హని	కొ	<	అని
హరటులు	పె.వ	<	అరటులు

కొన్నిట కరారాముడు చేరుతుంది

పెద్ర	సీ.జ	<	పేద

ధ్వన్యనుకరణాలు : గల్లు (గొల్లు) మన్నారు — కు.పు

గుండె జల్లుమని - గుదిలోడికినాయి	,,
గోలు గోలు మన్నారు	రా.వ
కలాల్ కలాల్ మన్న	పె.వ
[illegible]	కు.పు.
దబ్బు దబ్బున గుండె ధరణిపై గొట్టె	బా.రా
[illegible]	[illegible]
[illegible]	పె.వ
[illegible]	బా.రా
[illegible]	సీ.వ

సామెతలు : భాషలోని రసమూ, తీపినీ చూపే సామెతలు సామెతలు లేని భాష ఉప్పు లేని పప్పులాంటిది. రామాయణ గేయాలలోని సామెతలను పరిశీలిద్దాం.

ఉప్పు కోసం పోయి	కప్పురకళికలిచ్చి	౧ మూ
పసుపు కోసం పోయి	బంగారమిడిచెల్లు	౧.మూ

విశేషాంశాలు :

రామాయణ గేయాలలోని భాషా విశేషాలను ఎంత చదివి, చదివి వెతికి వెతికి వెలికితీసినా తెలియని గ్రామ్యాలెన్నో మరుగునపడి ఉంటాయి. "అన్న కదులు తమ్ముడు - అదుకున్నాడు" (సీ. ౮౪) అనుకోవడంలోని సామాన్యార్థం గ్రహించడం లేక అందగా నిలవడం, కాని ఇక్కడ చేదుకున్నాడు, అనే అర్థంలో వాడబడింది. ఇది అర్థ విపరిణామం. ఇటు వంటివే కాక గాలి వాయువు, తప్పా వేరం (౮ సీ.) వంటి పునరుక్త ప్రయోగాలు అరుదుగా కనిపిస్తాయి. ఇంతింతనరాని, అంతూ వంతూ లేని జానపద సాహిత్యానికి చెందిన రామాయణ గేయాలలోని భాషా విశేషాల సంగ్రహ పరిశీలనమిది.



ముగింపు

దేశ పటానికి పై భాగంలో ఉన్నప్పటికీ అనాగరికంగా, అనాది నుంచి అట్టడుగున అణిగి మణిగి ఉన్న శ్రీకాకుళ మండలం చెరిగిపోని జానపద కళా సంపదకు తరగని గని. ఈ మండలంలోని జానపదులు తరతరాలుగా నిరక్షరాస్యులవటంవల్లనూ, ఆర్థికంగా వెనుకబడి వేయడం వల్లనూ ఇరుగు పొరుగు ప్రాంతీయులవలె ప్రగతిపథంలో అట్టే ముందుకు సాగక పోయిరి. అట్టి జానపదులలో చాలమంది చిన్ననాటి నుంచి అనోట ఆనోటా విని, మననం చేసి శ్రుతిస్మృతులుగా జానపద గీతాలను తరంతరంగా అందుకుంటున్నారు. భాషాజ్ఞానం లేనప్పటికీ శ్రీకాకుళ మండలాంతర్గత మారుమూల గ్రామాలలోని జనులు తమ పెద్దలనుంచి విన్నట్టి గేయాలకు చిన్న చిన్న మార్పులతో సహా అక్కడక్కడ కూర్పులు చేసినా భావం చెక్కు చెదరకుండా అనుస్యూతంగానూ, అనుశ్రుతంగానూ పదిలపరుస్తూ వస్తున్నారు. అనాయాసంగా పనిపాటలతో గేయాలను పాడుకునే పల్లె పట్టులకు పోయి గీతాలను అందునా, రామాయణ కథామాత్రానికి సంబద్ధమైన గేయాలను సేకరించడం, వ్యాకరించడం గురువులు చూపిన మార్గంలో చేయడమయింది. ఇతః పూర్వం ఆయా గేయాల వర్గీకరణంలోని ముఖ్యాంశాలను సంక్షేపంగానూ, సంక్షిప్తంగానూ సమీక్షించడం ప్రకృత వ్యాసోద్దేశం.

"శ్రీకాకుళ మండలంలోని రామాయణ జానపద గేయ సమాలోచన" అన్నదానిని ఒక ప్రణాళికానుసారం విశ్లేషించడం జరిగింది. ప్రణాళికా రచనానుగుణంగా ప్రవేశిక, జానపద రామాయణ కథా విశిష్టత, రామాయణ గాథలలోని అవాల్మీకాలు జాతి మూలాలు, గేయాల విశిష్టత, అందే సాంఘిక జీవనం, భాషావిశేషాలు అను భాగాలుగా వర్గీకరించడం అయింది. అలా విభజింపబడ్డ ఆయా విభాగాలను గురించి కొద్ది కొద్దిగా వివరించడం ఇక్కడ [illegible] విషయం.

శ్రీకాకుళ మండలంలోని రామాయణ గేయ విభజనంలోని మొట్టమొదటి అంశం ప్రవేశిక. ఈ ప్రవేశికను మరల శ్రీకాకుళ మండలపు నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, జనజీవన విధానం, గాయకుల నేపథ్యం అను ఖండాలు చేయబడింది. నైసర్గిక స్వరూపంలో శ్రీకాకుళ

మండలపు అక్షాంశ రేఖలు, సరిహద్దు భూభాగాలు, దైనిక, సాంవత్స రిక, కనిష్ఠ, గరిష్ఠ సరాసరి ఉష్ణోగ్రతలు, ఆ మండలంలో ప్రవహిస్తున్న నదులు, వాటి పుట్టుక, సాగర సంగమములనూ, రోడ్డు రవాణాల వివరాలూ రైల్వే మార్గాలూ మొదలైన వాటి గురించి వర్ణించబడింది. శ్రీకాకుళ మండల జనాభా, విస్తీర్ణం మున్నగువాటితో పాటు తాలూకాల సంఖ్య, అందలి నేలల [Soil] రకాల వివరాలు వివరించబడ్డాయి.

శ్రీకాకుళ మండలపు ప్రాచీన చరిత్రలో క్రీస్తు పూర్వం నుంచి నేటివరకు ఎవరెవరు, ఎప్పుడెప్పుడు పాలించారు? ఎవరి కాలంలో ఎలా వుండేది? చరిత్రలో దీనికి గల పేరు ప్రఖ్యాతులేమిటి? ఏయే మతాలకు ఆలవాలమైనది? ఏయే పర ప్రభువుల పాలనాన్ని తలదాల్చింది? ఎప్పుడు ఎలా తీర్చిదిద్దబడింది? అన్నవి విపులీకరించబడ్డాయి

"జన జీవన విధానం"లో శాస్త్రీ జనాభాలో శ్రీకాకుళ మండలానికి గల స్థానం, గ్రామాలు ఎన్ని, పట్టణాలెన్ని, ఆయా పట్టణ, పల్లెలలో వసించే వారెందరో, వ్యవసాయ రంగంలో పనిచేసేవారి సంఖ్య, ఇదితర రంగాలలో, జీవించే వారెంత మంది, నికరమైన పంట భూమి, అడవులున్నట్టి భూభాగం, పండే ఆహారపు పంటలు, వాణిజ్యపు పంటలు ప్రజలు చేసే వృత్తులు, వాటిపై ఆధారపడి జీవించే కులాలు, ఉన్నట్టి పరిశ్రమలను ఉట్టంకించడం ప్రధానంగా గుర్తించవచ్చు.

"గాయనుల నేపథ్యం"లో గాయనుల ఆర్థిక, విద్యారంగాలలోని స్థితిగతులు, గేయాలను ఎప్పుడు పాడతారు, ఎందుకు పాడతారు, ఆయా గేయ సంపద, అనాగరికులైన జానపదులకు ఎలా అలవడింది, ఏ కులం వారు, ఎంతమంది, ఎన్నెన్ని గేయాలను పాడారు, మొదలయిన సమాచారం పరిశీలించబడింది.

రెండో విభాగం 'జానపద రామాయణ కథావిశిష్టత' ఇందు జానపద రామాయణ గేయాలకు లోకంలో వ్యాప్తి, కీర్తి రావడానికి గల పూర్వ కవుల రచనా సంవిధానం, [illegible] కల్పనాచాతుర్యం, పాత్ర పోషణా దక్షతలే కాక రామాయణంలోని ఆయా పాత్రల ఆదర్శ నడవడి, కథలోని [illegible], రసపోషణ, [illegible], రీతి, గీతిలో చక్కగ కళ్ళకు కట్టినట్టు చిత్రించడం కూడా జానపదులను ఆర్ద్రహృదయు


లను చేయడానికి రామాయణంలో కాదు, వారిలో రామాయణం రీతి మవడానికి ప్రాధాన్యం.

'జానపద రామాయణ గాథలలోని అవాల్మీకాలు—వాటిమూలాలు' మూడో విభాగం. ఇందు వాల్మీకి రామాయణం కంటే భేదించిన ఘట్టాలు, వాటి స్వరూప స్వభావ నిరూపణం, అవి యేయే రామాయణ కావ్యాలలో ఎలా చెప్పబడ్డాయి. జైన, ప్రాకృత గాథలలో ఎలా వుంది అన్న వివరాలు లభించిన మట్టుకు ప్రదర్శించడం జరిగింది.

'గేయాల విశిష్టత'లో కేవలం సాంఘిక జీవితం ప్రతిఫలిస్తుంది. గేయాలలో కనిపిస్తున్న పనిపాటులు, ఆచారవ్యవహారాలు, నమ్మకాలు, ఆహార విహారాలు, అలంకరణలలో నగలు, కట్టు బొట్టు మున్నగునవే కాక వాద్య విశేషాలు కూడా యిందు ఉదాహరించబడ్డాయి.

భాషా విశేషాలలో ముందుగా వర్ణాలు గురించి, వాటి పరిణామం, సమీకరణ గురించి వివరించబడ్డవి. సంధి రూపాలు, నామ వాచకాలు, అందలి భేదాలు, విభక్తి ప్రత్యయాలు, సంబుద్ధి రూపాలు, క్రియలు వాటి రకాలు, సమాసాలు, అందున్న విశేషాలు, మాండలిక పదాలు, అన్య భాషా పదాలు, నుడికారాలు, కృతక ప్రామాణిక రూపాలు, సామెతలు, ధ్వన్యనుకరణాలు మొదలయినవన్నీ యిందు సునిశితంగా పరిశీలించబడ్డవి.

పై విధంగా శ్రీకాకుళ మండలంలోని రామాయణ గేయాల సమాలోచనలో చేయబడ్డ పరిశీలనకు వర్తించినంత మట్టుకు ఆయా విభాగాలను గురించి, అందు ఒక్కొక్క విభాగాన్ని కుదించి, వివరించడం జరిగింది.



అనుబంధం

రామాయణ జానపద
గేయ సంకలనం

శ్రీరామ జననం

సీతా భాగ్యము చేత1 - సిద్ధ్యలానుండు
పాదోద్ధి అంతకాదు - పవలించి యుండి
అమరా అందరితో - దాముములంతా కూడి
ఆ రావణుని బాధాలకు - ఓరియింప లేక
సీతా సంద్రము2 లోని - పడి పాతా బోయి
అమరా లందరితో - దాముములంతా కూడి
ఆది విష్ణు పాదాల - అమరంగ పట్టి
ఆది విష్ణు కావేల - కనికరించేరు
కనికారించాతడు - కడు పుణ్యవతియైన
కౌసల్యా గర్భమున - కౌసల్య గర్భమున
రాముడై జన్మించె - రాజ్యంబులోను
చక్కని కులుగురు - వసుధాలో జన్మించె
తల్లి తండ్రులకెల్ల - తనివి బుట్టించి
నానంత అద్భుతుడు - నానంత బలవుండు
నానంత పెరిగుడుడై - తగముద్భవించి
కడు బాల్యమందున - జన విశ్వామిత్రుండుతో
తన వెంట జేర - విల్లువిద్యనిచ్చి7
మంత్రంబులను నేర్పి - మర్మంబులను నేర్పి
సకల విద్యల నెల్ల - తగనప్పగించె
మునులు యానందించ - సురలు యానందించ
తలను యెత్తించి గెలిసి - తాటకిని మర్దించి
తాటకాసురునను - త్రుంచివేసెనుగా
పాతా మూలి రాయిని - పడతిగా జేసి
మునిమంత శివ విల్లు - విరిచె శ్రీరాముడు
మునులు యానందించ - సురలు యానందించ
జనులు యానందించ - సీతా పూవుల దండ
శ్రీరాముల కేసె - శ్రీరాముల కేసె
[illegible] తమ్ములకు పెళ్ళి - [illegible] వంబుగ జేసె10

పాడినవారు : బాలికొండ రామురమ్మ : వయస్సు : 65 సంవత్సరాలు
విశ్వబ్రాహ్మణులు : తారాపురం : పాలూరు తాలూకా

1] క్షీరసాగరం పైని 2] క్షీరమందథ్యం 3] కౌసల్య
4] జన్మించి 5] శత్రుఘ్నుడు 6] విశ్వామిత్రుడు
7] విలువిద్యవిద్య 8] తగవత్యసేంచి 9] తపసి యజ్ఞం
10] తర్కణలు

సీత జననం

గుమస్తారి గుమ్మ నాన్న - నోమినోమన్న నాళో.నోమన్న ళాలో
గుమస్తారిగుమ్మ నాన్న
వోరోరి ఉపారి రారా - పోదూము నేటంలికూరి ,
బూమూలే పుట్టింది - నాగుదర్రి పురుగు ,
మేగాన పుట్టింది - అది మెరుపు గన్నె ,
తమ్ముడా యన్నె మో - యేటంలో 2 యెల్లేరో ,
లంకా సుట్టు తిరిగి - లంకల సొచ్చేరా ,
లంకాల నిద్దారు - నేటలు అదేరో ,
లంకాలోనూ మరి - కంథా దొరికేనా ,
యాలాగ యా కంద - విల్లుకుని తెచ్చేరా ,
వండవే మండోదిరి - యా కంద వండమ్మ ,
వండలోయ్ మండోదిరి - కుంటాలే బెట్టి ,
కుండాలో మండోద్రి - కందే పెట్టినా ,
మూడూ రోజాల్నాడు - రావణులే అడిగే ,
వోలోయి మండోదిరి - వోలోరి మండోద్రి ,
మొన్నా తెచ్చిన కంద - కూరలు పెయ్యాలె ,
కుంటా విూదను మూత - మూతే జూసేనా ,
యేలాగ మండోదిరి - యెత్తి జూసేవా ,
మూడు రోజాల్నాడు - బాలా సిసువాయె ,
బాలాలాగ మూరి - మెరుసుతున్నాదె ,
దీన్ని జూసి రావణుడు - వన్నె జూడమగా ,

కంపాలోడు వద్ద	-	పెట్టి సంబ్బెవే గుమ్మాడిరుమ్మన్నా	
యేలాగ కంపాలో	-	ధేమావి కీసి	,
జాలాకి తగ్గట్టు	-	పెట్టోకటి కీసి	,
సిలకాలేటి లాటి	-	సిలాలేసినా	,
పెట్టి కేవరకట్లు	-	మారి గట్టినా	,
యేలాగ మండోద్రి	-	ఉరాది కేత్తినా	,
వట్టేటు సంద్రంలో	-	పెట్టి యివరేవ	,
జమికూమునిపాలాముని	-	యేటలకొచ్చేరా	,
వట్టేటు సాద్రింలో	-	వాటూకి లాకేరా	,
అంతరికి పిల్లాటు	-	మరే వున్నారా	,
జనుకూమునికేమారి	-	పిల్లాలే లేరా	,
తబ్బయితే దనమైతే	-	మీరే పంచుదురూ	,
జాలా సివదార్లైతే	-	నేనే పెంచుదునూ	,
యేలాగా జోవకూముని	-	జెట్లాకే తగిలెర్	,
యేలాగా జెనుకూముని	-	పెంచూతున్నార	,

పాడినవారు : గుంటూరు నాగేశ్వరరావు ; వయస్సు : 22 సం॥లు
యానాది వెలమల, భైరిసింగిపురం వరపన్నపేట తా॥

1] అరుద్రి 2] వేటల 3] ఇల్లకు 4] అటా 5] జడలకే

సీత సమర్త

జనుకూ1 జెనుకూవింటి	-	జెనకూని యింటు
మూర్క జెనుకూవింటు	-	సీత పుట్టెనుగా
పెద్దిదబోమ్మలింటు2	-	పెరిగింది సీత
యెండితె గిన్నెలలోన	-	పాలగనేర్చింది
గుండు గిన్నెలలోన	-	కుడుత నేర్చింది
వట్టింటు సీతమ్మ	-	వడక నేర్చింది
రాజవీదుల్లోన	-	పరుగు నేర్చింది
పాలారోకల్లతోని	-	దంపూ నేర్చింది
యెండి పేటలతోని	-	పెరగా నేర్చింది

అక్కాసిద్ధంతోని - కొంత నేర్పింది
విలుకాడా వన్నెలు : రైకాడా యని
తెల్లాని వమ్ముల్లి - తెలుగూ తే నూరి
పచ్చాని వమ్ముల్లి - పసుపూరే నూరి
సీకాయ పుల్లల్లు - సిరమూ మర్దనలు
పెద్ద్యరువు తాన్నాలు - సేయ నేర్పింది
పెట్లోను పట్టుచీర - కట్టా నేర్పింది
సిన్ననాటి నగలు - సిమ్మంచిక తొడిగి
పెద్దలనాటి నగలు - పేర్చి తొడిగింది
నొష్టాన కస్తూరి - బొట్టు పెట్టింది
తెల్లాటి కల్లాకి - నల్లాని కాటుకలు
కస్తూరి కల్లాపు - విస్తూర వేసి
ముచ్చులు ముగ్గూలు - ముగత నేర్పింది
వంటింటి సీతమ్మ - వంట నేర్పింది
వండుతుంది సీతమ్మ - వన్నె రైకొచ్చి
సిన్నపుడు సీతమ్మ - సిరివసుర్తలాడి
తండ్రి ముకము జూసి - కల్లనీళ్ళగార్చి
తల్లి ముకము జూసి - కల్లనీళ్లగార్చి
వాలావాలా కన్నీరు - [illegible]లా పోసె
సీతమ్మ కంటింట - [illegible]రేడు కన్నీరు
పండి మల్లెలాయి - పువ్వులై రాలు
యేమమ్మ సీతమ్మ - యేడుస్తున్నావు
యిరుగోలు పొరుగోలు - యెవరేమన్నారు
ఏ యాడు బోడోలు - యెవరేమన్నారు
యిరుగోలు పొరుగోలు - యెవరేమి యనలేదు
నా యాడు బోడోలు - యెవరేమనలేదు

సిన్నపుడు నా సీత - సిరి పసుర్తలాడె
కొడుకోరి వారి కొడుక - కొడుక దవ్వు[illegible]
పెద్ద [illegible]మనుకేమో - పిలపూని పెప్పె

పిలగాని బావనయ్య - తొరగా వొచ్చెమగా
కస్తూరి కల్లావు - కాంతాలే పేరు
మురిపాల మగ్గాలు - ముగతాలే పేరు
కూరుపుకి యెమురెట్ట - దీపాలెలిగింది
పాలా వుతకంలోన - పొత్తకాలే కదిగి
పసుపు వుతకంలోన - పొత్తకాలే కదిగి
కదరేకు వట్టేను - కొడిదాకా నదిని
అన్నెల్లు విడా సీత - అరందరి వానమమ్మ
వద్నాల్లు విడా సీత - వనవాసామమ్మా
సుద్దల్ల యెలేటి - శ్రీరాము బార్య
దశరేదా కోడాలు - దర్మాత్మురాలు
బూదేవి కూతూరు - బుద్ధి గల సీత
జెనకూముని కూతూరు - జెనాకిదేవి
ముగ్గురత్తలకమ్మ - ముద్దుకోడాలు

పాడినవారు : ఉట్ల అప్పలమ్మ ; వయస్సు : 58 సం॥
దేవాంగి, కామర, సీది పోస్టు, పాతపట్నం తాలూకా

1. జనకు 2. పెదబొబ్బిమ్మా మలింట 3. వెంది
4. సింగారించి 5. అనక్క

సీ తా క ళ్యా ణ ం - సీతా అలంకారం

అమ్మా! ముద్దులగుమ్మ - పక్కాని పసిడి బొమ్మా
అది విష్ణుకు నీవు - యిల్లాలువైతివి
పక్కాని పసిడి బొమ్మా - పక్కాని బంగారు బొమ్మ
అమ్మా! రావమ్మా - రాగిడి కందొబ్బింత1
రంగైన నగలు - గీర్వాణి జటపాలి
చామంతి పూవులు - దరియించుదూపు। అమ్మా లావమ్మ
తమ్మెట్ల బావులాలు - అపాంచలేను2
కామాలు పుట్టిలు - అందమైనట్టి

వజ్రాల కాసూలు - యాముల్ల పట్టి
పొందూగ వజ్రాలకు - కాసూలు దట్టి
దరియించు దూవు - రమ్మా! రావమ్మా!
యా దండ గడియాలు - బాజా బందూలు
మురిడీలు గొలుసూలు - ముద్దుటుంగార్లు
దరియించుదూవు - రమ్మా! అమ్మా రావమ్మా!
నడుము దొడ్డాణంబు - యా నాగ బంధంబు
మువ్వలొడ్డాణంబు - సొగసైన గంటాలు
దరియించుదూవు - అమ్మా రావమ్మా!
అందెలు కడియాలు - అమరంగ పట్టీలు
మట్టెలు బొందూలు - దరియించుదూవు రామ్మా!

పాడినవారు : నాగులకొండ కాముడమ్మ ; వయస్సు 68 సం॥
విశ్వబ్రాహ్మణులు, తారాపురం, పాలూరు తాలూకా

1] చంద్రవంక 2] ఎత్తుగొలుసులు 3] వజ్రాల

పెండ్లి వర్ణన

విగువిగు మనియెడి - సిగ్గు సున్నమట
తలాల్ తలాల్ మని - తళుక్క వన్కెరట1
కస్తూరి బర్లిన - కనక గోవ్రిమట2
మినమినలాడిన - రెక్క తల్పులట
పచ్చల కాపిన - దోరబందమట3
ముత్యముల కాపిన - ముంజూరులట
వజ్రము కాపిన - వాకల్లట
కాముడెక్కింది - కనక రథంబట
అయోధ్య నగరం - పాలించెంతురట4
మిథిలా నగరం - బయలుదేరిరట
రామలక్ష్మణులు - మేఘవర్ణులట
ఆణిముత్యములు - తలంబ్రాలుకట
వైభోగ్య మద్ద [illegible] - పందము మేలు చూడు

రావెంతో హాదూతు - రాజులు మెచ్చ [illegible]
యుద్ధరిదాక్కా [illegible] - రారె నూదగ [illegible]
రాముని పెండ్లి - యెంతో యింతై యున్నాది
రాముని పెండ్లి - యెంతో వాగై యున్నాది
పచ్చని పందిరీలు - ముత్యపు తోరణాలు
మెచ్చిన [illegible] - మూలను కిరీటాలు
వన్నెల రావాములు - వచ్చిరి పున్నెపు స్త్రీలు
అందెను హారాతూలు - రారె నూదగ బోడుము
రాముని పెండ్లి - యెంతో వాగై యున్నాది
రాముని పెండ్లి - యెంతో యింతై యున్నాది
కల్లకు కాటూకూలు - సేతివి కంకాణాలు
నొస్టను బాసికాలు - తూతూలు, వాకై యురి
నావైన్నెలు,7 వవిరైలు - శ్రీరాముని పెండ్లి యెంతో వాగై యన్నాది
[illegible] మెచ్చిన ప్రాహారీలు - [illegible]
యింతలు సవార్యారీలు - హారతులు పావ్మేలాలు
మద్దిల్లు, తాలాలు - రారె నూదగ బోదుము
రాముని పెండ్లి - యెంతో వాగై యున్నాది
హామంగళ [illegible] - మగువ కంటము నెయ్యి
మంగారతి మైవట్టి - శ్రీరాములకు
జయతు జయ మంగళం - నిత్య శుభ మంగళం.

[illegible] మంగళం

సిత్తముగ వరిహించితి - సీత కన్నెకు నిచ్చి
యిచ్చి యా జనకుండు - మెచ్చుగాను
దశరదుని పిలిపించి - కుర్చీలను వేయించి
సీతను పిలిపించి - మజ్జిని10 పిలిపించి
పాలున్ తెప్పించి - వళ్లెములు పోయించి.
చేతిల [illegible] - [illegible] తప్పగించి
రారె మూదగబోదుము, - రాముని పెండ్లి యెంతో వాగై

పాడినవారు : రొబ్బి పాలమ్మ : వయస్సు : [illegible]

ప్రదేశం : [illegible]పురం : పార్వతీపురం [illegible]

1] అలికిరట 2] గోపురమట 3] ద్వారబంధమట
4] ముత్యము 5] అలంకరించుకొనుట 6] తాళాలు
7] సొన్నాయి 8] శృంగార 9] హారతించి
10] మధ్యము

కొట్నాలు

సువ్వి సువ్వి సువ్విలాలి - సువ్వి పరమ పురుషలాలి
సువ్వి శ్రీ మొకలింగ1 - చంద్ర రాగనా
దంచి దంచి రోకల్లు - దరిణపై పేరవేసి
మంచినీళ్ళకెల్లరమ్మ - ముగువలిద్దరూ
కొండమీద పండేయి - గోవర్ధ2 దాన్యాలు
యెదుగుకో3 దంచరమ్మ - వేదు కొట్నాలు
పల్లాన పండినాయి - హావి4 ఇత్తిమ్మ వాసికేలు
పాదుకోని దంచరమ్మ - వడి కొట్నాలు
సువ్వి సువ్వి సువ్వి లాలి - సువ్వి పరమ పురుష లాలి
సువ్వి శ్రీ మొకలింగ - చంద్ర రాగనా
పన్నెండు రాట్లకింద - పచ్చి పసుపు నాగరేని
పేరు పేరు పిలవరమ్మ - పెల్లి వారిని
నాగర చీర కట్టుకొని - నాగరక గం[illegible]దు పిల్ల
అరుంధతి యెగరావె - యెదుగకో కొట్నాలు వేదు దస్తుమారి
చెంగల్వ చీర గట్టి - పెలగ పువ్వు రయిక తొడిగి
కాంతమ్మ పిల్ల రావె - యెదుగకో కొట్నాలు వేదు దస్తుమా
పిలంచు చీర కట్టి - పెద్దంచు రయిక [illegible]
యెదుగకో కొట్నాలు [illegible] - వేదు దస్తుమా
వాకిలి వాకిలి [illegible] - గుప్పదేసి ముత్యాలు

సదాశివుని కొవ్వులోన - సన్నజాజులూ
అక్కబిందరు కూతుకోని - బక్కాగుండ [illegible]
యెల్లరమ్మ - యిత్రి [illegible]

పాడినవారు : రొబ్బి పారమ్మ : వయస్సు : 55 సంలు
దేవాంగ : విక్రమపురం : పార్వతీపురం తాలూకా

1] ముఖలింగ 2] గోవు మట్టవి 3] వేదుకలో
4] అని 5] అగర 6] రణమురుము

అల్లుని అలుక

దశరథా తనయుండు - రామచంద్రుండు
కట్నాలు పాలవుగా - అలిగి పోయిరిగా
రామచంద్రుడంతటు - అర్ధాంగి వెదలి
అలిగి పోయిన వార్త - జనకూనకు తెలిసి
అతని అర్ధాంగి - అయిన భూదేవి
భూదేవి కీవార్త - విశదముగా జెప్పె
జనకుండూ భూదేవి - కడు సంతోషముగా
అలిగేటి అల్లునకు - యేమి కట్నములు
వరసా వరసా వారు - వచ్చిరంతటులో
వరసా వల్లావములు - పలిపిరంతటులో
కూర్చున్న జానకిని - శివపెత్తెరు
సిక్కులను తీసిరి - సిరిగందముంచి
అలిగేటి అల్లునకు - యేమి కట్నములు
పసిడి పావకోలు - యెండి గొడుగులూను
పదివేలు మోరీలు - పట్టు శాలువలునూ
నావుగ్రని పుంగవము - పుత్రికి సంభములునూ
పదివేలు ఆటువులను - పసుద భూదేవి
పచ్చాని పల్లకి - పడుతో వెడలి
రత్నాల పల్లకి - రథముతో వెడలి
నానా మృదంగములు - [illegible]

సరసా పల్లాపములతో - జనకుండు వెరలి
రామచంద్రుని జాడ - రమణులందరు వెరలి
పట్నాలు జనులంతా - పయనామాయెధరణి
అలిగేటి అల్లుడివి - కన్నులను మూసి
పట్నాని పల్లాకి - వనితతో దిగిరి
వజ్రాల పల్లాకి - వనితతో దిగిరి
కస్తూరి గందమును - తిలకంబూ దిద్ది
పసిడి పావకోలు - కాలకుమా తొడిగి
యెండి గొడుగుల నీడ - వెలదిరి పట్టింది
పదివేలు మోరీలు - పట్టు దాపుతూ
తన మామ జనకుండు - హొసగి కట్నములు
నావుగర్రి వుంగరము - పుత్రి సంజనలకు
పదివేలు బటువులకు - హొసగ మాదేవి
పల్లాకి లేదాని - యేలలిగినారు
~~అలక దననాలూడే~~ - మామ జనకుండు
యిస్తారు రావయ్య - రామచంద్రుడా!
యెన్నెన్ని కట్నములు - ధూర్తు వా గారి
మంచి గందపు చెక్క - సుక్కలందిసాన
అవియు నా కట్నాలు - యివ్వంది రాను
అలక దననంతూడే - మామ జనకుండు
యిస్తారు రావయ్య - రామచంద్రుండా!

పాడినవారు : కొల్పి పారమ్మ ; వయస్సు : 55 సంవత్సరాలు
దేవాంగ, విక్రముపురం, పార్వతీపురం తాలూకా

1] వెదలి 2] నవరత్నాల పుంగారం
3] పుత్రత్ర-జనకునికుటు 4] పయనమై వెదలి
5] వెండి

అప్పగింత

వొదినేరు! నా పుత్రి - యిది యప్పాగింత
పదిలాముగను - పెంచ బారాము నీది
పొలాల పుత్రికవి - పొలాగా పెంచేము
యీలాగ పెంచితిని - యీ నారీ మణిని
వొదినేరు నా పుత్రి - యిది యప్పాగింత
పదిలాముగను - పెంచ బారాము నీది
ఆకాశేసిన పూట - పాన్నమైని కదుగాదు
గురుతెరిగి అన్నంబు - మీరే పెట్టాలి
వొదినేరు నా పుత్రి - యిది యప్పాగింత
పదిలాముగను పెంచ - బారాము నీది
పనులెట్టి వెరుగాదు - సుకుమారిది వరకు
బలువైన పనులాచే - బాదింపవద్దు ॥వొదినేరు॥

పాడినవారు : గుత్తి చిన్నమ్మడు ; వయస్సు : 48 వం॥
దేవాంగ, పుత్పల వీధి, రాజాం, రాజాం తాలూకా

1] వదినరో! 2] అన్నమై

సీతను రామున కప్పగించడం

అప్పాగించితిమి - వొప్పాలకుప్పాను
తొమ్మిది నెలాలు - మోసి కంటిమమ్మా
అమ్మారో వినుగన్న - బాగ్యమేదే తల్లి ॥అప్పా
పన్నెండేండ్లు పెంచి - మీకాప్పాగించితిమి
మీ బారామే గాని - మాబారామిక లేదు ॥అప్పా
నట్టింట సిట్టదుగు - యికనెవ్వరే సెదరో
అమ్మాతో వీను పంపి - యెటులుందునో తల్లి ॥అప్పా
మీ బొట్టి! సుమా నేడు - మా బొట్టి కాదిక
దశరిదా కౌసల్యా - సీతానేలుకొమ్మా ॥అప్పా
అమ్మారో ఏ పతికి - ప్రాణాపేయుమమ్మా
పుట్టింటికి కీర్తి - పొందుగా తెమ్మా ॥అప్పా

అత్తామామల యందు - అతి బత్తి గలిగుండు
ఆడినా మాటలకు - యెదురాడా బోకమ్మ ॥అప్పా
పోయిరా సీతమ్మ - పోయీరా గదమ్మా
పోయి నీ యత్తింట - బుద్ధి గలిగుండమ్మ ॥అప్పా

పాడినవారు : బోర అప్పలవరనమ్మ : వయస్సు : 80 సం॥
దేవాంగి, కామర, కొర్సవాడ (వయా)
పాతపట్నం తాలూకా

---

1 బొట్ట = ఆడబిడ్డ

సీత నత్తగారింటి కంపదం

సోబనము1 సంపదలు - తూర్పు తెల్వారి
పద్మానుజాచ్చిరో2 - పట్టి లేపమ్మా
లేవ పద్మపు రాణి - లేవ పూబోణి
లేవమ్మ లేవమ్మ - పదరైన బొమ్మ
జేజే మొగ్గలేవె - జేజేంద్ర లేవె
జనకు ముని కూతురా - బిడ్డా లేవమ్మా
మీయత్త మీ మామ - ఏమి బలపమంటె
మాకు బరిమిలు లేవు - మారు మాటాడా
గారాకుతే సేపట్టి - కవుగుటకు చేర్చి
తల్లి కవుగుట చేర్చి - కన్నీరు తెచ్చి
వొంటినీవాకరితి - వొంటి మందవకు
వొంటినీవాకరితో - యెదురాడబోకు
యేలమ్మ సీతమ్మ - యేడ్పెదవు నీవు
యీనాలేం యొల్లింది - తిరిగి తుల్లొస్తది
మాటగా సీతను - మూడంగ పిలిసి
మూమితత్రి పేతిలో - పేయప్పగించి
అన్నలవి పంపవే - హాతిక గారిదమ్మా
దితము లేబుగొమ్మ - దేవి తూ యమ్మ
పాలల్లో ముంచెత్తి - తేనెలో ముంచెత్తి

బంగారు బొమ్మవని - సేతికందించి
పొకరీ పాత్రి - వయ్యారి సీవు
అది గాక మా తోష - సకల దూరంబు
బొటుడును బాలోను - దండాదుమంటె
తీగ మెరుపులు కొన్ని - మెరిసి వట్టుంతు
బొమ్మ రిల్లున్నాయి - బొమ్మలున్నాయి
యిక నెవ్వరాదేరు - తల్లి సీతమ్మ
గుజ్జని గూలకిరి నన్ను - వియ్యమతీగెతవూ
యిక నెవ్వతరి కెరు - తల్లి సీతమ్మ
అత్త మామలు సిద్ధున్నారు అమ్మ - వారినేతల్లిదండ్రులిదిసమ్మ కొమ్మ
తల్లి తండ్రిల మీద - అని యిడువమ్మ
వారిసే నర్వామని - నమ్మా కొమ్మ
కొలుకుయ్యకు ముందు - చేరిలు మోగి
కన్నె పయినంబై - కదలి రావమ్మ
పచ్చని బాసికము - లల్లాడగాను
పదిమార్లు మాయమ్మ - తిరిగి సూడమ్మ
ముత్యాల బాసికము - అల్లాడగాను
ముమ్మారు మాయమ్మ - తిరిగి మూడమ్మ

పాడినవారు : శంఖుల హైమావతి : వయస్సు : 45 వంటలు
బంగాలు ; పొరావురం ; హిరమండలం తాలూకా

---

1. కోభనము 2. పద్మానుజాక్షి 3. గారాబు
4. మరల వస్తు 5. అతి 6. గుజ్జన గూళ్ళకు

కాంతా రాముల సంవాదం

రాముడు : తూతుపురేశం వెల్తున్నాను 1.తుమ్మపువ్వులే తెచ్చున్నాను 2
వడతుటదేశం వెల్తున్నాను - వెండిపావలే తొడుక్కున్నాను
వెంట్రుకు సీతను తెచ్చున్నాను - తలఃపూ తీయవే చెల్లెల
తగున్నలొద్దు మజకు

శాంత : [illegible]
[illegible]
వెంటను [illegible] తలుపు తీయాలు తన్న
తగువూలున్నాయి

రాముడు : ముత్యం [illegible] - ముగ్గు [illegible] వదినా తడిసె
చెంగులు తడిసె కొంగులు తడిసె - చామంతి పూలరయిక తడిసె
పద్యాని పందిరి తడిసె - [illegible] పీనులు తడిసె
పన్నెండు రాటలు తడిసె - తలుపూ తీయావె చెల్లెల
తగువులొద్దూ [illegible]

శాంత : ముత్యం [illegible] - [illegible] వదిన తడసె
చెంగులు తడసె కొంగులు తడసె - చేమంతి పూలరయిక తడసె
పద్యాని పందిరి తడసె - [illegible] పీనులు తడసె
పన్నెండు రాటలు తడసె - తలుపు తీయాలు తన్న
తగువూలున్నాయి.

రాముడు : ఎలిది ఎలిది కాలు నొచ్చె - పిలిది పిలిది [illegible] నొచ్చె
అంగాకం [illegible] దూరె - కారీ! ఎద్దరలొచ్చె
తలుపూ తీయావె చెల్లెల - తగువులొద్దూ [illegible]

శాంత : ఎలిది ఎలిది కాలు [illegible] - పిలిది పిలిది [illegible]
అంగాకం [illegible] దూరలె - కారీ! ఎద్దరలొచ్చె
తలుపూ తీయాలు తన్న - తగువూలున్నాయి

రాముడు : [illegible] - పదుకో [illegible]
యేలం [illegible] - యెక్క [illegible]
[illegible] - పాలేద గో [illegible]
[illegible] - కంచెంది [illegible]
[illegible] - చేమంతి పూల రయిక [illegible]
[illegible] - తగువులొద్దు [illegible]

శాంత : [illegible] - పదుకో [illegible]
యేలం [illegible] - యెక్క [illegible]
[illegible] - పాలేద గో [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] :
[illegible] [illegible] [illegible] పూల [illegible] లొద్దు
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] : [illegible] [illegible] : [illegible]
[illegible] [illegible] : [illegible]

---

1. చెప్పమన్నారు 2. తెప్పించమన్నారు
3. చెప్పతండ్రలేదు 4. రాలేదు

[illegible] గృహ వినోదాలు

రాముని కేలి గృహమూ - ప్రేమతో మంగారించెను
ప్రేమతో పేరంటాండ్రు - పిలిపించెను
కదూ వేడుక అలరగ - పాన్పుతో వేయించెను
పట్టె మంచపు తలగడలు - బంగారు కుప్పెల వరపించెను
రాండు మల్లెల విరులు - దండిగ వేయించెను
పాన్పుపై పరిమళముకై - పన్నీరు చిలికించెను
యిండి పెంపుల పంత - తలుపాని తెప్పించెను
దివ్య మాణిక్యము - దీపములై యమరించెను
కనకంపు గిన్నెలతో - కస్తూరి గంధములు
కువల్యు రామునికి - [illegible] పరిగెలు
పుంగవ మారుడు తీసి - అంగన ముంగిట వేసెను
పుంగవముల [illegible] - [illegible]
పెళ్లెలు గూడి [illegible] - [illegible]
సిగ్గుపడి [illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]

పాడినవారు : రాళ్ళపల్లి వెంకమ్మ, వయస్సు : 65 సం॥ గ్రామం:
పేరూరు, ఏలేశ్వరపురం, పార్వతీపురం

1) సింగారించెను 2) పట్టుకుని 3) తలకరించిరి

శోభనపు పాట

శ్రీ గణపతి నిన్నే తలతూ : సత్తముందుని రామశివ తలతూ
యేకపతిని పూజిస్తూ : వెండి నవుడు సింగారిస్తూ
గోలకి గోరింటు సిద్దగిస్తూ : రంగైన కస్తూరి పెగటాయస్తూ
వేడి వేడి పులగాలమ్మ : వెన్న ముద్దల అప్పుడాటు
జొన్న మాగడ అప్పుడాటు : పాలమాగడ అప్పుడాటు
పంచదార పొంగులు కాన్ని : మేన త్తలందరు పేరోపేయి
ఆవేల సీతను సింగారించి : కాలకి పారాణి రానూనుమరికి
నుదుటిని తిలకాము : దిద్దూనునుండి
కల్లకి కాటిక : పెట్టూనునుండి
శ్రీరాము నీకు సిగ్గెందయ్యా : యీవేళ సీతను యేటికోవయ్యా
నారిని మూసి నవ్వుకోవయ్యా : నాలుగుజాములకు మేటికోవయ్యా
అచ్చో నువ్వి శోభనం : అ అచ్చి దేవికి శోభన
శ్రీ రామ లచ్చింకి శోభనం : సీతాదేవికి శోభనం

పాడినవారు . నక్కోటి పత్తివలమ్మ : వయస్సు : ..
విశ్వబ్రాహ్మణులు ; తాడాపురం ; పాటూరు అటూ

1) శోభనం 2) అలుక

సీత అలుక

అటూ కోటములోన్ను : అయోధ్యలోను
అలపాచ్చి శ్రీరాములు : పెళ్ళుటూర్పు జరిగెను
సీతారాముల మాట : పెళ్ళింతరు
రాజ రాముడు మాట : రాజింతమ్ము దేవి
తన సీతముందేటి : పువ్వుల్ల జాజి

తమ్ముళ్ల ఇంటికి [illegible]
యెగిరెల్లి [illegible]

~~పొరెల్లి సీతమ్మ [illegible]~~ ~~[illegible]~~
~~[illegible]~~ ~~[illegible]~~

కన్నె అందరు తల్లి [illegible] తెల్లి
వారి [illegible] గట్టు వదులు [illegible]
ముంది ఏడ్చు [illegible] మాటలాడించి
ఆ తల్లి ఏరొచ్చి తెమ్మ దేర్పతి
తెమ్మ దేరి సీతమ్మ తేరుకున్నాది
అంతలో [illegible] గారిమేడకు సీత ఆంగిల్లి వాది
అంత [illegible] ఇల్లొద్దగొద్ది
అమ్మ [illegible] మాను గేర్న తల్లి
నట్టింట మున సీత వదకల్లె లేవ
అయిపింట మున సీత పొరకలె లేవ
యెవరమ్మ సీతమ్మ యెచ్చో అనుకున్నాది
[illegible] చెప్పుకుడు అన్న లక్ష్మణుడు
సీత రాముల [illegible] పెన్ని అతను దేశి
చాల రాముల [illegible] చాలింతకు దేశి
తన పేర కుండేది తమ్ముల్ల ఇంటి
తమ్ముళ్ల ఇంటికి పూనిలి [illegible]
యెగిరెల్లి సీతమ్మ యెమమ్మె [illegible]
పొరెల్లి సీతమ్మ మల్లెల [illegible]
~~[illegible]~~ ~~[illegible]~~
గాలి మేరం సీత ఒరగిల్లి ఆది
సింగారి [illegible] సెరూల్చ [illegible]
పెల్లిల పెల్లిలా పెల్లిల [illegible]
[illegible] [illegible]
సీతను పెళ్ళి [illegible]
[illegible] [illegible]

తినుకుముంది మాటలా -- కివిల్లాలా
యాదేవి మాటలా -- యుద్ధగల సీతా
తెగనమ్మ సీతమ్మ -- తెగ్గని మాటొవ్వమ్మ
తెగనమ్మ సీతమ్మ - యెల్లిపోదాము
యీదినకు దవి కురులు - యిదరించితే ముడిసి
జారెన్ని6 దవి కురులు - గయినాముడిచ్చింది7
ఆ ముందు సీతమ్మ - యెవరాల సింగమ్మ
ఆ యిద్దరిల్లాకు - కలిసే వస్తారు

పాడినవారు : అంధవరపు వెంకమ్మ ; వయస్సు : 30 సం॥
గోమట్లు : వర్ణికాంద్రి : (వయా) దంతుగోపాలపురం
తాలూకా : టెక్కలి

---

1) కమించబ 2) వెన్న 3) మూర్చబ 4) విడిన
5) విదలించి 6) జారిన 7) వదులు కట్టు బిగించి

రా ము ని అ లు క

సీతమ్మ శ్రీరాము వన్నెలలాడి . అలాడి సీతమ్మ అటు పోయింది
వెండి సిమ్మల పైన - వేల వందించి
కురులు మున్నగ దువ్వి - కుడి పెంవ ముడిసి
ముకువుపై ముత్యాలు - దిగ జారవోసి
తెల్లనా కల్లకు - నల్ల కాటుకలు
నొసటకి కస్తూరి - తిలకంబు పెట్టి
నల్ల పట్టు చీర - వారిరో కట్టి
వారిరో పమిటోటి - కద్దాలు వేసి
సెంగల్వ పూదండ - వారిరో తాలిగ
అత్త కౌసల్యకు - అడిపాదమొక్కి
మామ దశరథకు - మరి పెళ్ళ మొక్కి
మరిది లక్ష్మణకు - మురత అందించి
మాపినారు శ్రీరాము - పోగ కమ్మ అటు
వెంరి నా కమ్మలకే - యెత్తె కోపములు

వచ్చునా నమ్మలో -- వచ్చె [illegible]
శివరాత్రి సిద్దమ్మ -- సీతయిద్దగాను
సినుకుమ్మ[illegible] -- పిదగమ్మ [illegible]
అంగట్లా సితమ్మ -- వొక్కాదా[illegible]
తలుపు [illegible] త్రిరాసు - తలుపు [illegible]
పులకరె [illegible] - పూ[illegible]న్నారు
పలకరె త్రిరాసు - వల్లకున్నారు
అత్తున్న మేదలకు - కొదలెల్లంగ
అత్తున్న కోదాలు [illegible]
అడిపు అయ త్రిరాసు - [illegible] అయ రాద
సీతా సేసిన తప్పు - నేను సెప్పుతాను
పులకరే త్రిరాస్తు - పూరుకున్నారు
అత్తున్న మేదలకు - అత్తలెల్లంగ
[illegible] [illegible]
యెరేదు మేదల్లా [illegible]మేదరోవ
[illegible] - [illegible] వేసి
పరువు మీదను - పండుం [illegible] తోసి
మల్లెలోత్తమింద - వొల్లిలే తోసి
అత్తరవు వస్నెరు - అవి కొన్ని జల్లి
అవరవర గందాలు - అవి కొన్ని జల్లి
సిలకలేలూ [illegible] - సీలలేసింది
యెవ్వరొచ్చిన [illegible] - యీరదరదరాదు
నా పెనిమిటి [illegible] - నా వాదు [illegible] రాగానె
గాజుల్ల నా [illegible] - గల్లుపిదాల
ముత్యం [illegible] - ముసుముసి [illegible]
ముసుముంలో [illegible] - పండుకున్నాది
అప్పుదే త్రిరాసు -- తెలివిలొచ్చె[illegible]
యెక్కడా [illegible] -- యెరొచ్చె[illegible]
వాదుగట్ల [illegible] -- వొలికి[illegible]

వంటింట్లో ఉంది సీత - [illegible]
కోపమొచ్చినాన్నకు - కొట్టేను [illegible]
